ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, ఏప్రిల్ 9, 2007

1వ శా. ప. I స. వాల్యూం -- I నంబరు --4

శక సంవత్సరము - 1929, చైత్రం - 19

**MONDAY, THE 9th APRIL, 2007**

**1 L.C. I S. VOL-- I No. - 4**

**19 - Chaitra, 1929 - S.E.**

#


శాసన పరిషత్తు సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పాలడుగు వెంకటరావు<br>శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీమతి పుల్లా పద్మావతి<br>శ్రీ పి. యాదగిరి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి<br>శ్రీమతి వి. గిరిజా సుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. జగన్నాధరావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |

--------

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు చర్చలు
అధికార నివేదిక

(మొదటి శాసన పరిషత్తు )
(మొదటి సమావేశము : నాల్గవ రోజు )
సోమవారము, ఏప్రిల్ **9, 2007**
సభ ఉ. గం. **10.00** లకు ప్రారంభమైనది
( గౌ. ఛైర్మన్ అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

**2.** ప్రకటన

**3.** సభా కార్యక్రమము

**4.** గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై చర్చ (కొనసాగింపు)


-----------

# సభా కార్యక్రమము

MR.CHAIRMAN: To day I have received seven Adjournment Motions:

1. Adjournment Motion given notice of by Sri Y.Babu Rajendra Prasad and others regarding the injustice done to the poor and weaker section people due to alleged large scale irregularities in the utilisation of the DPEP funds is disallowed.

2. Adjournment Motion given notice of by Sri P. Nageshwara Rao and another regarding charges of corruption in DPEP and SSA Programme is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Ch. Sitaramulu and others regarding the need to solve the pending problems of gram sevakas is disallowed.

4. Adjournment Motion given notice of by Sri P. Subba Reddy and others regarding boycott of the spot valuation of SSC examinations by the Teachers is disallowed.

5. Adjournment Motion given notice of by Sri P. Sudhakar Reddy and others regarding boycott of the spot valuation of SSC examinations by the Teachers is disallowed.

6. Adjournment Motion given notice of by Sri B. Balasubramanyam and others regarding the large-scale irregularities in the implementation of DPEP and SSA Programme is disallowed.

7. Adjournment Motion given notice of by Sri B. Ram Reddy and others regarding boycott of SSC spot valuation by the Teachers to solve their long pending problems is also disallowed.

I would like to inform all the Members that during the course of the discussion on the Motion of Thanks to the address by His Excellency the Governor, all these issues can be discussed. Therefore, I request all of you to please cooperate with the Chair.

శ్రీ పల్లె రఘునాథరెడ్డి: సార్, డి.పి.ఇ.పి నిధులు చాలా దుర్వినియోగం అయ్యాయి. ఇది లక్షలాది మంది విద్యార్థుల యొక్క సమస్య. సి.యం పేషీ ఇన్‌వాల్వ్‌మెంట్ కూడా ఇందులో ఉంది. దీని మీద డిస్కషన్ జరగాలి.

శ్రీ దాచూరి రామిరెడ్డి:( ప్రకాశం, నెల్లూరు అండ్ చిత్తూరు) టీచర్లను పోలీస్ స్టేషన్‌లో వేశారు. చాలా దారుణమైన పరిస్థితి ఉంది. విద్యావాలంటీర్లతో పేపర్లు దిద్దిస్తున్నారు. దీని మీద చర్చ జరగాలని నేను భావిస్తున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు: అధ్యక్షా, ఇది గ్రామసేవకులకు సంబంధించిన సమస్య. 15 రోజుల నుండి వాళ్లు సమ్మె చేస్తున్నారు. దీనికి సంబంధించిన చర్చ జరగాలి. పన్నెండు వందల రూపాయలతో వాళ్లు పని చేస్తున్నారు. చాలా దారుణమైన బ్రతుకు వారిది. శాసనసభలో ముఖ్యమంత్రి గారు ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. వారు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారు.

శ్రీ చుక్కా రామయ్య:( వరంగల్, ఖమ్మం అండ్ నల్గొండ)అధ్యక్షా, మూడు లక్షల మంది ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్య. రెండు రోజుల నుండి అరెస్టులు, లాఠీఛార్జీలు జరుగుతున్నాయి.

చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారు. ఇది చాలా తీవ్రమైన సమస్య కావున దీని గురించి చర్చించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: సూధాకర్ రెడ్డి గారు ఈ విషయాలన్నీ డిస్ అలవ్ అయ్యాయి. More over we are discussing on Governor's Address. దాంట్లో మీకు అవకాశం ఉంటుంది. మీరిచ్చిన 7 అడ్జర్న్‌మెంట్ మోషన్స్, మిగతా విషయాలపై కూడా మాట్లాడవచ్చు.

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి: మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రి గారు స్వయంగా ఆహ్వానించి చర్చలు జరిపారు. సంబంధిత వారితో చర్చలు జరిపి సమస్యను ఒక కొలిక్కి తీసుకురమ్మని చెప్పారు. ఆర్థిక శాఖ మంత్రి గారు లేరని చర్చలను వాయిదా వేశారు. తిరిగి చర్చలు జరిపిస్తారని మేము అనుకుంటున్నాము. ఎస్.ఎస్.సి స్పాట్ వాల్యుయేషన్ సెంటర్‌లో ఉపాధ్యాయుల పై పోలీసులు అమానుషంగా ప్రవర్తిస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: ఒకరు మాట్లాడుతున్నారు కదా! అందరూ నిలబడితే ఎట్లా? Please take your seats. గవర్నమెంట్ వారి వర్షన్ చెబుతుంది.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి: విద్యాశాఖ ఉన్నతాధికారుల నుండి ఎలాంటి స్పందన లేదు. విద్యా మంత్రి గారు స్పందించి డిల్లీకి వెళ్లి ఏకీకృత రూల్స్ తీసుకురావలసిన అవసరం ఉంది.

(అంతరాయం)

శ్రీ దాచూరి రామిరెడ్డి: స్పాట్ వాల్యుయేషన్ బహిష్కరణకు సంబంధించినంతవరకూ ఈ విషయాలన్నీ చర్చించాము. మరుసటి సమావేశానికి ఇంకా రెండు రోజుల టైం ఉంది. ఆర్థిక శాఖ కార్యదర్శితో ఒక అరగంట సేపు చర్చించి ఉంటే సమస్య పరిష్కారం అయ్యేది. పన్నెండు లక్షల మంది పిల్లల తల్లిదండ్రులు బజారున పడే పరిస్థితి ఉంది. ఎవరు దీనికి బాధ్యత వహిస్తారు? గవర్నర్ ప్రసంగం పై ఎట్లాగో ఈరోజు, రేపు కూడా సమయం ఉంటుంది. దీనిపై కొంత సమయం కేటాయించి చర్చించాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డి:( మెదక్, నిజమాబాద్, అదిలాబాద్ అండ్ కరీంనగర్) ఉపాధ్యాయ సంఘాలను పిలిచి జాయింట్ మీటింగ్ పెట్టారు. ఎడ్యుకేషన్ మినిస్టర్ గారు, ఫైనాన్స్ సెక్రటరీని పిలిపించి, అందరితో మాట్లాడతామంటే సి.యం గారు మంచిదని చెప్పారు. అది పక్కకు పెట్టారు.

MR. CHAIRMAN: I am not allowing any adjournment motion. All adjournment motions are disallowed.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, అనేక సమస్యల మీద అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. స్పాట్ వాల్యుయేషన్‌కి సంబంధించిన దానిపై ఎక్కువ మంది అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. ఒకొక్కరూ ఒకొక్క దాని పై ఇచ్చారు. స్ట్రెయిట్ అవే గవర్నర్ ప్రసంగం పై ధన్యవాదాలు తెలిపే తీర్మానం పై వారందరికీ మాట్లాడే అవకాశం ఉంది. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ద్వారా సమస్యను లేవనెత్తి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని

అనుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారు అన్నిటికీ జవాబు చెబుతారు. ఏమైనా మిగిలి ఉంటే వాటికి కూడా జవాబు చెబుతారు. మిత్రులు అన్నారు కాబట్టి చెబుతున్నాను.

ఉ.10-10

ఆర్థికమంత్రిగారు, ఆర్థికశాఖ కార్యదర్శి లేనందువ ఏదో ఇబ్బంది వచ్చిందని సభ్యులు చెబుతున్నారు. కానీ ఆ సమావేశం గురించి నాకెలాంటి సమాచారమూ లేదు. ఒకవేళ మా శాఖ కార్యదర్శిని ఆ సమావేశానికి పిలిచారేమో నాకు తెలియదు. I can only find out. నాకు సమాచారం లేదు. I am not an invitee. ఎన్నో జరుగుతుంటాయి. దీనికి సంబంధించినంతవరకు ముఖ్యమంత్రిగారు సముఖత చూపించారని అన్నారు. ముఖ్యమంత్రిగారు ప్రసంగించే సమయంలో మీరు ఆ అంశాన్ని ప్రస్తావించండి. ముఖ్యమంత్రిగారు జవాబు చెబుతారు. నేను మిత్రులందరికీ మనవి చేసేదొకటే. వాయిదా తీర్మానాల గురించి రెండు రోజులు గడచిన తరువాత మీరంతా కూర్చొని ఆలోచించండి. సభా కార్యక్రమాలు ప్రారంభించడానికి ముందు వాయిదా తీర్మానాలను తీసుకోవాలా, ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన తరువాత చేపట్టాలా అని ఆలోచించండి. There is nothing wrong. సభ్యులు వాయిదా తీర్మానాల గురించి ప్రస్తావించారు. మనం భవిష్యత్తులో జరుపుకోబోయే కార్యక్రమాలు ప్రారంభం కావాలి. వాయిదా తీర్మానాలకు సంబంధించి మనం ప్రశ్నోత్తరాల సమయం పూర్తయిన తరువాత తీసుకొంటే దానికి ఒక శాంక్టిటీ ఉంటుంది. సభా కార్యక్రమాలకు కూడా ఒక శోభ వస్తుంది. ఇప్పుడు మాత్రం రెయిజ్ చేయకూడదని కాదు. మీరు రెయిజ్ చేశారు. ఈ విషయాలనే మీరు ప్రసంగించేటపుడు మాట్లాడండి. ముఖ్యమంత్రిగారు రేపు జవాబు చెబుతారు.

(గౌరవసభ్యులు శ్రీ పి.సీతారాములు, శ్రీ మోహనరెడ్డి టెన్త్ స్పాట్ వాల్యుయేషన్, డిపెప్ నిధుల దుర్వినియోగం గురించి చర్చించాలని కోరారు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: ఛైర్మన్ సర్, శాసనసభా వ్యవహారాల మంత్రిగారు చెప్పినట్లు రేపు మనం రెగ్యులర్ బిజినెస్‌లోకి వెళ్లేటప్పుడు క్లారిఫికేషన్ చూస్తే కాన్‌స్టిట్యూషన్ ఆబ్లిగేషన్ ఉంటే మీట్ అవుదాం . రూల్స్ ఐడింటిఫై చేసిన తరువాత తప్పకుండా మేం కూడా మీతో కోఆపరేట్ చేస్తాం . Question Hour is our right. దానిని పోగొట్టుకోవడానికి మేం కూడా సిద్ధంగా లేము. Since, there is no Question Hour, ఈవేళ అర్జెంట్ మ్యాటర్స్‌ను సభ దృష్టికి తెచ్చే సంప్రదాయం ఉంది. 304 నిబంధన ఉంది. రూల్స్ కమిటీ ఫ్రేం చేసి ఏ రూల్‌కింద మూవ్ చేయవచ్చో అలా చేద్దాం . మేం రెయిజ్ చేసిన అంశాలు అత్యంత ప్రాధాన్యత కలిగినవి మరియు ఈ మధ్యనే జరిగిన సంఘటనలు. ఏదో కొన్ని నెలల క్రితం జరిగినవి కాదు, సాధారణ ఉపన్యాసం ఇవ్వడానికి కాదు. గవర్నర్‌గారి ప్రసంగం మీద ఏదైనా మాట్లాడవచ్చు. ఆ విషయాలగురించి మాకు కూడా తెలుసు. Including any subject.

మిస్టర్ ఛైర్మన్: ఆ విషయం మంత్రిగారికి కూడా తెలుసు.

శ్రీ పువ్వాడ శేషగిరిరావు: ఇప్పుడు సభ్యులు ప్రస్తావించదలచుకున్న విషయం రీసెంట్‌గా జరిగింది కావున సభ్యులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. We want to discuss on many issues. నేను కావాలని అడగడంలేదు. However, as all of us have elected to the Council, some of them have elected first time, they are eager to participate during the course of the debate. దీనిమీద

కూడా మా అభిప్రాయం చెప్పాలి. ఎందుకంటే ప్రస్తుతం ఇది బర్నింగ్ ఇష్యూ. కావున ఈ విషయంమీద చర్చ ప్రభుత్వానికి కూడా ఉపయోగపడుతుంది. ప్రభుత్వం మీద అభియోగాలు వస్తుంటే సమాధానం చెప్పుకోలేని పరిస్థితి ఉంది. ఇప్పటికే రాంగ్ సిగ్నల్స్ పోయాయి. మనం సభా సంప్రదాయాల ప్రకారం నడచుకుంటూనే సమస్యలను లేవనెత్తడానికి సభ్యులకు హక్కుంది. ఆవిధంగా లేవనెత్తిన అంశాలకు సమాధానం చెప్పడానికి ప్రభుత్వానికి హక్కుంది. Ultimately we have to arrive at a conclusion. Everybody has to obey the rules of procedures of this august Institution. In this regard, I assure the Hon'ble Chairman that we will definitely cooperate with the Chair. కానీ అందరికీ, ప్రతి విషయం మీద ఎవరైనా ప్రస్తావించడానికి అది టీచర్స్‌పైన లాఠీ ఛార్జిగానీ, డిపెప్ నిధుల దుర్వినియోగం మీద కానీ అందరికీ అవకాశమివ్వాలి. ప్రతి ఒక్కరికి 5 నిమిషాలైనా, 3 నిమిషాలైనా సమయాన్నిబట్టి ఇవ్వండి. ఇవాళ సభా సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేద్దాం . చర్చకు పెట్టమని కోరుతున్నాను.

(గౌరవసభ్యులు శ్రీ చుక్కా రామయ్య, వై.బాబూ రాజేంద్ర ప్రసాద్ తమ సీట్లనుంచి లేచి నిలబడ్డారు)

శ్రీ బి .మోహనరెడ్డిః అధ్యక్షా, ఇక్కడ కూర్చుని చర్చింకుంటే ఏమి ఉపయోగం, స్పాట్ వాల్యుయేషన్ వాయిదా వేయమని ప్రభుత్వానికి చెప్పండి. రెండు రోజులు ఆగితే కొంపలు మునిగేది ఏమీ లేదు కదా. స్పాట్ వాల్యుయేషన్‌ను రెండు రోజులు వాయిదా వేయండి.

MR.CHAIRMAN: I am not allowing.

శ్రీ బి..మోహనరెడ్డిః అధ్యక్షా, టీచర్లమీద లాఠీ ఛార్జి జరుగుతున్నది కావున స్పాట్ వాల్యుయేషన్‌ను రెండు రోజులు వాయిదా వేస్తే బాగుంటుంది.

శ్రీ డి.రామిరెడ్డిః అధ్యక్షా, మా ఆఫీసు మీద పోలీసులు దాడిచేశారు.

(సభ్యులు శ్రీ సుధాకరరెడ్డినుంచి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ః సుధాకరరెడ్డిగారూ, వినండి. I am objecting for the discussion. But, when the Government has come forward with broad view and when చర్చ జరుగుతున్నప్పుడు వాయిదా వేయడం ఎందుకు?

శ్రీ బి..మోహనరెడ్డిః అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు వివరణ సరిగా వ్యక్తంచేయలేదు. ముఖ్యమంత్రిగారు చెబుతారని చెబుతున్నారు.

శ్రీ డి.రామిరెడ్డిః అధ్యక్షా, టీచర్లమీద దాడి చేస్తుంటే టీచర్లకు ప్రాతినిథ్యం వహిస్తున్న మాకు, ఈ సభకు శాంక్టిటీ ఏమి ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్ః ఆర్థికమంత్రిగారు చర్చ చేయవచ్చునని చెప్పారు.

శ్రీ డి.రామిరెడ్డిః అధ్యక్షా, 23 జిల్లాలో అరెస్టులు జరుగుతున్నాయి. శాంతిభద్రతల సమస్య ఉంది.

శ్రీ బి..మోహనరెడ్డిః అధ్యక్షా, స్పాట్ వాల్యుయేషన్ రెండు రోజులు వాయిదా వేయమనండి. ఆర్థిక శాఖామంత్రిగారి వివరణ ఇప్పించండి. ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పే సందర్భంలో చెప్తారని చెప్పారు. మాయొక్క శాంక్టిటీ ఏమి ఉంటుంది.

శ్రీ వై.వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ః అధ్యక్షా, మా వాయిదా తీర్మానాన్ని మీరు అనుమతించలేదు. టీచర్ల సమస్యను పరిష్కరించండి.

శ్రీ డి.రామిరెడ్డిః అధ్యక్షా, మా యూనియన్ లీడర్లను అరెస్టు చేస్తున్నారు. ఈరోజు తొమ్మిది గంటలకు అరెస్ట్ చేశారు.

ఛైర్మన్ః ఈ చర్చకు ప్రభుత్వం సమాధానం చెబుతుంది. చర్చ మొదలు కాలేదు కావున చర్చించిన తరువాత ప్రభుత్వం సమాధానం చెబుతుంది. చర్చించకుండా ప్రభుత్వం ఏమి సమాధానం చెబుతుంది.

శ్రీ పి.సుబ్బారెడ్డిః అధ్యక్షా, స్పాట్ వాల్యుయేషన్ రెండురోజులు ఆపించండి.

శ్రీ బి.మోహనరెడ్డిః అధ్యక్షా, టీచర్లు స్పాట్ వాల్యుయేషన్‌కు హాజరుకాకపోతే పేపర్లు దిద్దే యంత్రాంగం ప్రభుత్వం వద్ద ఉందా?

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డిః అధ్యక్షా, ప్రభుత్వం పంతాలు, పట్టింపులకు పోకూడదు.

శ్రీ వై. వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ః అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షమైన మాకు మాట్లాడేందుకు ఒక అవకాశం ఇవ్వండి.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, వారు చెప్పిన ప్రశ్నకు సమాధానం చెప్పాలిందే. సంబంధిత మంత్రిగారు చూసి, చర్చించారు కాబట్టి వారైనా చెప్పాలి. కానీ నేను ఈ సభలో మంత్రిగా ఉన్నంత మాత్రాన స్టేట్ అవే మరొక శాఖలో జరుగుతున్న వ్యవహారాల మీద నేను ఉత్తర్వులు జారీచేయడం సాధ్యం కాదు. ఈ విషయాన్ని సభలో ఉన్నవారు కూడా గమనించాలి. ప్రభుత్వ నిర్వహణలో నలుగురులు నాలుగు శాఖలు నిర్వహిస్తుంటారు. విద్యాశాఖామంత్రిగారితో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు చర్చించే సమయంలో ఆర్థికమంత్రిగారు లేరని గౌరవసభ్యులు అన్నారు. ప్రభుత్వ వ్యవహారాలు ఉమ్మడి బాధ్యత అయినా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగారు చర్చల సందర్భంలో ఉన్నారు. కానీ ఇప్పుడు యాజిటేషన్ జరుగుతున్నది. ఆ సందర్భంలో కొన్ని అరెస్టులు జరుగుతున్నాయి. అరెస్టులు ఆపమని, స్పాట్ వాల్యుయేషన్‌ను వాయిదా వేయమని కోరుతున్నారు.
ఉ.10.20

అది ఆవిడ చెప్పాలి, లేదూ ముఖ్యమంత్రిగారు చెప్పాలి. నేను ఎలా చెప్పాలి? ఫైనాన్స్ మినిస్టరే చెప్పాలి అంటే అది సాధ్యం కాదు. దయచేసి అర్థం చేసుకోండి. ప్రస్తుతానికి ఇక్కడి కార్యక్రమాల్లో మీరు పార్టిసిపేట్ చేస్తూ, మీరు ముఖ్యమంత్రిగారిని కలవండి. నేను కబురు పెడతాను. మీరు వెళ్లి ఆయన్ని కలిసి, రిప్రజెంట్ చేయండి. రేపటివరకు ఆగడం ఇబ్బందికరంగా ఉంటుందని భావిస్తే, ఒక నల్గురు వెళ్లి

ముఖ్యమంత్రిగారిని కలవండి, మీరు వస్తున్నారని నేను కూడా కబురు పెడతాను. అలా సమస్యను పరిష్కారం చేసుకుందాము. లేదూ, చర్చ అయిన తర్వాత ఏదైనా యాడ్ చేయవలసి ఉంటే, తప్పకుండా యాడ్ చేస్తారు. అంతేగాని ఇప్పుడే, ఈ వేదిక మీదే ముఖ్యమంత్రిగారు లేకుంటే, సంబంధిత మంత్రిగారు లేకుంటే మరొక మిత్రుడు గాని, నేను గాని నిర్ణయం తీసుకోవడం సాధ్యం కాదు. నా రిక్వెస్టు ఒకటే ముఖ్యమంత్రిగారిని కలవండి.

(శ్రీ పి.సుబ్బారెడ్డి, శ్రీ సిహెచ్ సీతారాముల నుండి అంతరాయం)

మీరు మీ అభిప్రాయాలు చెప్పారు. నేను ప్రభుత్వ పక్షం నుండి చెప్పగల్గినంత మేరకు చెపుతున్నాను. ఎవరి బాధ్యత వారు నిర్వహించాలి.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఫైనాన్స్ మినిస్టర్‌ను అరెంజ్ చేయమనండి మేము వెళ్లి ముఖ్యమంత్రిని కలుస్తాము.

శ్రీ కె. రోశయ్య : మోహన్ రెడ్డి, నువ్వు ఎన్నిసార్లు ముఖ్యమంత్రిని కలువలేదా? నువ్వు వెళ్లి కలిస్తే ఎప్పుడైనా కాదన్నారా? మీరు ఎంత మంది వెళ్లతారో వెళ్లండి, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలోనే ఉన్నారు.

శ్రీ వై.వి. బాబు రాజేంద్ర ప్రసాద్ : కౌన్సిల్‌లో చర్చించండి.

శ్రీ కె. రోశయ్య: కౌన్సిల్‌లో నిబంధనల ప్రకారం చర్చ చేసుకుందామని నేను చెపుతున్నాను. నిబంధనలకు అనుగుణంగా చర్చలు చేసుకుని , మన స్థాయిని, మన గౌరవాన్ని కాపాడుకుందామనే నేను చెపుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : రోశయ్యగారు చెప్పినట్లుగా, మేము ముఖ్యమంత్రిని ఇతర సందర్భాల్లో అనేకసార్లు కలిసిన మాట నిజమే. కాని ఆ సందర్భాలు వేరు, ఇపుడు ఈ ఇష్యూ వేరు. అక్కడ వేలాది మంది టీచర్లను అరెస్టులు చేస్తున్నారు. పోలీసులు వారిని ఇబ్బంది పెడుతున్నారు. ఇప్పటికీ అరెస్టులు చేస్తూనే ఉన్నారు. కాబట్టి ఈ ఇష్యూని ముఖ్యమంత్రితో చర్చించేందుకు రోశయ్యగారు మా డెలిగేషన్‌కు రిప్రజెంట్ చేస్తే, సభ సాఫీగా నడవడానికి మేము సహకరిస్తాము.

శ్రీ పి. సుబ్బారెడ్డి :(కడప, అనంతపురం అండ్ కర్నూలు )ముఖ్యమంత్రిగారిని మేము కలిసే వరకూ స్పాట్ వాల్యూయేషన్ ఆపండి.

శ్రీ కె. రోశయ్య : దయచేసి ఒకటి అర్థం చేసుకోండి. నేను డెలిగేషన్‌ను లీడ్ చేస్తాను అని కాదు చెప్పింది. నేను ఏమంటున్నాను అంటే మీరు దయచేసి ముఖ్యమంత్రిని కలవండి, సంబంధిత మంత్రిని కలవండి, నాకేమి అభ్యంతరం లేదు. ఆమె అవేలబుల్‌గా ఉన్నారు. ఆమెతో కలవండి, మాట్లాడండి. ఈలోపల సభా కార్యక్రమాలు జరుపుకుందాము. ముఖ్యమంత్రిగారికి, మంత్రిగారికి కూడా మీ సమస్యల మీద కొంత అవగాహన ఉంది. కాబట్టి మీరు క్లుప్తంగా మాట్లాడి , వారి దగ్గర నుండి ఒక పరిష్కారాన్ని గాని, ఒక

సమాధానాన్ని గాని వింటే, మీరు పడుతున్న ఆందోళనకు కొంత ఉపశమనం లభిస్తుందని నేను భావిస్తున్నాను. దాని కోసం ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసుకోవడం మంచి పద్ధతి కాదు.

శ్రీ పి. సుబ్బారెడ్డి : కార్యక్రమాలు అడ్డుకోవాలని కాదు. మంత్రిగారు, మమ్మల్ని వెళ్లి ముఖ్యమంత్రిగారిని కలవమని చెపుతున్నారు. చాలా సంతోషం. మేము కలుస్తాము. మాకేమి అభ్యంతరం లేదు. అయితే అప్పటివరకు అరెస్టుల్ని ఆపవలసిన అవసరం ఉంది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలి. రెండు రోజులపాటు స్పాట్ వాల్యూయేషన్ వాయిదా వేసినంతమాత్రాన నష్టం ఏమి జరగదు.

శ్రీ కె. రోశయ్య : దయచేసి గౌరవ సభ్యులు ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఇప్పటికిప్పుడు ఇక్కడే వాయిదా వేయండి అంటే వేయడంలో సబబు ఉంటే నేనేమి డిస్ప్యూట్ చేయడం లేదు. మీ వాదన బలహీనంగా ఉందని, కారణం లేకుండా అడుగుతున్నారని కాని అనుకోవడం లేదు. కాని ఇక్కడ అడిగిన వెంటనే అంటే నాగేశ్వర్‌రావుగారు అడిగిన డిమాండ్‌కు ఇక్కడే ఒప్పుకుని, ఇంకొక గౌ.సభ్యుడు అడిగిన దానికి ఇక్కడే ఒప్పుకొని చేయాలంటే, ప్రభుత్వానికి సాధ్యమయ్యేది కాదు. మీరు దయచేసి ముఖ్యమంత్రిని కలవండి, మీ చర్చల్లో వారికి చెప్పండి.

శ్రీ పి. రఘునాథరెడ్డి : మా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఎలాగూ డిస్అలౌ చేశారు. కనీసం వారి న్యాయబద్ధమైన కోరికను అయినా మన్నించండి. స్పాట్ వాల్యూయేషన్ పోస్ట్‌పోన్ చేయమంటున్నారు. రెండు రోజులు వాయిదా వేస్తే, కొంపలేమి మునిగిపోవు.

శ్రీ బి. మోహన్ రెడ్డి : ఫైనాన్స్ మినిస్టర్‌ను మీటింగ్ కొరకు అరెంజ్ చేయమని కోరుతున్నాము. మంత్రిగారే మమ్మల్ని పిలిపించాలి. ముఖ్యమంత్రిగారే మమ్మల్ని పిలిపించాలి. కాని ఆ రకమైన అరెంజ్‌మెంట్ చేయకుండా, మా అంతట మేము వెళ్లి మాట్లాడటం మంచిది కాదు.

శ్రీ కె. రోశయ్య : నేను చాలా వినయపూర్వకంగా చెప్పాను. మీరు సుబ్బారెడ్డి, సుధాకర్‌రెడ్డి ఎన్నిసార్లు వెళ్లి ముఖ్యమంత్రిని కలవడానికి వెళ్లలేదు. మేము అక్కడ కూర్చొని ఉండగా, మమ్మల్ని ఆపి, మిమ్మల్ని ఎన్నిసార్లు చూడలేదు? కాబట్టి ఇప్పుడు ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలోనే ఉన్నారు. నేను కూడా వారికి కబురు చేస్తాను ఇలా మీరు వస్తున్నారు, వారితో మాట్లాడండి అని కబురు పంపుతాను. ఇంతకు మించి నేను చేసేది ఏముంటుంది? లేకపోతే, అధ్యక్షా, ఎట్లా నిర్ణయిస్తే అలా నడుచుకుంటాము.

శ్రీ బి. మోహన్ రెడ్డి : మా అంతట మేము వెళ్లి కలిసిన దానికి , రోశయ్యగారు ఆర్థిక శాఖ మంత్రిగా డెలిగేషన్ లీడ్ చేసిన దానికి తేడా ఉంది. కాబట్టి దయచేసి .........

శ్రీ కె. రోశయ్య : నేను మరొకసారి చాలా స్పష్టంగా చెపుతున్నాను. మీరు ఇప్పటికే ముఖ్యమంత్రిగారితో కొంత మాట్లాడి ఉన్నారు. మీరే చెప్పారు ఆయన సుముఖంగా ఉన్నారని. మరల వారిని కలవండి. నేను కూడా రిక్వెస్టు చేస్తాను. అంతేగాని, నేను మిమ్మల్ని లీడ్ చేయడం అనేది కాదు...

శ్రీ బి. మోహన్ రెడ్డి : మిమ్మల్ని రమ్మనడం లేదు. మీరు అరెంజ్ చేయండి.

శ్రీ కె. రోశయ్య : అరెంజ్ చేయడం ఏమిటి?

మిస్టర్ ఛైర్మన్ ; (గౌ.సభ్యులనుద్దేశించి) మీరు వెళ్లితే కలుస్తారని అని చెపుతున్నారు మంత్రిగారు.

శ్రీ పి. సుధాకర్ రెడ్డి : మీరు శాసనసభా వ్యవహారాల మంత్రి కాబట్టి, అనేక వ్యవహారాలు చూసే బాధ్యత మీ మీద ఉంది కాబట్టి, గతంలో మాకు ఇచ్చిన హామీలు నెరవేరలేదు కాబట్టి , మొన్న జరిగిన చర్చల సారాంశంను బట్టి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు కాబట్టి, కేవలం చిత్తశుద్ధి లేకపోవడమే కాదు, హరాస్‌మెంట్ జరుగుతున్నది కాబట్టి, ప్రభుత్వం మాకు సానుకూలంగా లేదన్నట్లుగా తెలుస్తోంది కాబట్టి, అరెస్టులు, లాఠీఛార్జీలు జరుగుతున్నాయి కాబట్టి, మేము ఇక్కడ శాసనమండలిలో కూర్చొని చర్చ చేస్తే ఏమి లాభం?

మిస్టర్ ఛైర్మన్ : ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలోనే ఉన్నారు. కాబట్టి మీరు వెళ్లి కలవండని మినిస్టర్‌గారు క్లియర్‌గా చెప్పారు.

(అంతరాయం)

శ్రీ పి. సుబ్బారెడ్డి : మంత్రిగారినే సభకు పిలిపించండి.

శ్రీ పి. రఘునాథరెడ్డి : సార్, మా అడ్జర్న్‌మెంట్ మోషన్ డిస్అలౌ చేశారు. కనీసం వారి అడ్జర్న్‌మెంట్ మోషన్‌కు సంబంధించి అయినా చర్చను చేపట్టండి. అనేక లక్షలాది మంది విద్యార్థుల, తల్లిదండ్రుల సమస్య ఇది. రెండు రోజుల పాటు స్పాట్ వాల్యూయేషన్‌ను పోస్ట్‌పోన్ చేయించండి. పెద్ద ఇబ్బంది లేదు.

(శ్రీ బి. మోహన్ రెడ్డి నుండి అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మోహన్‌రెడ్డిగారూ, మీరు పోతే ముఖ్యమంత్రిగారు కలుస్తారని మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు. ముఖ్యమంత్రిగారిని కలిస్తే, స్పాట్ వాల్యూయేషన్ వాయిదా వేయాలా లేదా ఏదో ఒకటి జరుగుతుంది కదా ! కలవడానికి ఒక హింట్ ఇచ్చారు. దాన్ని మీరు అర్థం చేసుకోవాలి. అన్నీ ఇక్కడ వివరంగా చెప్పగల్గుతారా? అన్నీ చెప్పగల్గితే ఏముంది? మంత్రిగారు మీకు ఒక సూచన చేశారు.

శ్రీ పి. సుబ్బారెడ్డి : విద్యా మంత్రిని పిలిపించండి.

శ్రీ చుక్కా రామయ్య : ఇతరుల సభ్యులకు అవకాశం ఇవ్వండి అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ : ముందు మీకే అవకాశం ఇచ్చాను. మంత్రిగారు ఒక సజేషన్ ఇచ్చారు. ముఖ్యమంత్రిని కలవండి అని చెప్పారు.

శ్రీ చుక్కా రామయ్య : ముఖ్యమంత్రిగారిని కలవడానికి మాకేమి అభ్యంతరం లేదు. కాని అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను ఎవరయితే మూవ్ చేస్తారో, వాళ్లందర్నీ మంత్రిగారినో, ముఖ్యమంత్రిగారినో కలవమని చెప్పడం సరైన సాంప్రదాయం కాదు కదా అని అడగదలిచాను.

ఉ. 10 .30

శ్రీ కె . రోశయ్య ః  అధ్యక్షా, గౌరవ పెద్దలు రామయ్యగారికి నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను . ఎడ్జర్నమెంట్ మోషన్ నిబంధనల ప్రకారం డిసెలౌ చేసిన తరువాత దానిమీద డిస్కషన్ చేయడం సాంప్రదాయం విరుద్ధం . నేను మాట్లాడినపుడు ఎవరినీ అగౌరవపరచలేదు . దయచేసి నేను వినయపూర్వకంగా , చాలా మర్యాదగా చెప్పాను . ఇప్పుడు మీరు లేవనెత్తిన ఈ సమస్యలను మీతో చర్చించారు . వారు సానుకూలంగా వున్నారు . కనుక మీరు దయచేసి నాకు సంబంధం లేనివాటిని నేను కానీ మరొక మంత్రిగానీ స్పాట్ వాల్యుయేషన్ వాయిదా వేస్తామని చెప్పండి అని మీరు కోరడం మావల్ల కాదు . మీరు కోరవచ్చు గానీ , దానిని మేము అంగీకరించడం, కాదని చెప్పడం రెండూ కూడా మా వల్ల కాదు . ముఖ్యమంత్రిగారు నిర్ణయం చేయాలి . వారితో మాట్లాడడానికి దయచేసి వెళ్లండి . నేను కూడా కబురు పెడతాను . మనవాళ్లు వస్తున్నారు, మీరు లోపల వున్నాకూడా బయటకు వచ్చి మాట్లాడండి అని కబురు పెడతానన్నాను గానీ మరొకరకంగా మాట్లాడలేదు .

శ్రీపి . సుధాకర రెడ్డి ః  అధ్యక్షా, మంత్రిగారు చెప్పింది మాకు అభ్యంతరం లేదు . విద్యామంత్రిగారు మాట్లాడవచ్చు కదా . వారికి సంబంధం లేని అంశం అన్నారు .

ఛైర్మన్ ః వారు అసెంబ్లీలో వున్నారు .

శ్రీ చుక్కా రామయ్య ః చాలా ముఖ్యమైన అంశం కాబట్టి పిలిపించవచ్చు .

ఛైర్మన్ ః అక్కడ హౌస్ జరుగుతున్నది . దయచేసి మెంబర్స్ అర్థం చేసుకోవాలి .

శ్రీ పి . సుధాకర రెడ్డి ః ఉపాధ్యాయుల మధ్య ఉద్రిక్తత నెలకొని ఉంది .

SRI MOHD.JANI: Have you allowed the adjournment motion for discussion, Sir?

CHAIRMAN: All the seven adjournment motions are disallowed.

SRI MOHD. JANI: Please put a stop for this discussion.

CHAIRMAN: Please sit down. Please resume your seats.

శ్రీ బి . మోహన్ రెడ్డి ః లక్షలాది మంది పిల్లల భవిష్యత్తుకు సంబంధించింది . జానీగారు అనుకుని, మీరు అనడం ఏమిటి ? ఎడ్యుకేషన్ మినిస్టరును పిలిపించండి .

ఛైర్మన్ ః మోహన్ రెడ్డిగారూ, ఎవరు చెప్పారు అని కాదు . మీరు వినండి .

శ్రీ బి .మోహన్ రెడ్డిః సార్, అక్కడ టీచర్లను అరెస్ట్ చేస్తుంటే మేము ఇక్కడ శాసనమండలిలో ఎట్లా కూర్చుంటాము . మేము కూడా అరెస్ట్ కావడానికి పర్మిషన్ ఇవ్వండి . వెళతాము .

ఛైర్మన్ ః మినిస్టరుగారు గవర్నమెంట్ తరఫున వివరంగా చెప్పారు . అవకాశం ఇచ్చారు . I have given enough time to indicate your viewpoint on adjournment motions. You have said enough. కన్సరన్ మినిస్టరుగారు, ఫైనాన్స్ మినిస్టరుగారు, ఎడ్యుకేషన్ మినిస్టరుగారు వారు చెప్పేది చెప్పారు . చర్చకు వెళ్లాలి అనేది ఒకటి . లేకపోతే ముఖ్యమంత్రిగారిని కలవడానికి కబురు చేస్తాము . కలవమని చెప్పారు . These two things are before the House. అది ఏమిటంటే, I will adjourn the House. మీరు చెప్పండి . ఇంతలోపల కబురు వస్తుంది . సిఎం గారిని కలవవచ్చు . అప్పుడు కన్సరన్ మినిస్టరుగారు కూడా ఉంటారు . చర్చ సవ్యంగా జరుగుతుంది . మీరు అది కావాలి, ఇది కావాలి అంటే కాదు . చర్చ జరుగుతున్నపుడు సొల్యూషన్ దొరుకుతుంది . గవర్నమెంట్ వాళ్లు ఉన్నారు, మీరు ఉన్నారు ఏమీ పట్టింపు లేకుండా గవర్నర్స్ అడ్రస్‌లో కూడా అది ఉంది, ఇది లేదు అనకుండా ఏ విషయమైనా టచ్ చేసి మాట్లాడవచ్చు . అది ఇక్కడ చర్చ జరిగితే బాగుంటుందని నా అభిప్రాయం .

శ్రీ పి . సుధాకర రెడ్డి ః మీరు చెప్పిన దానితో మేము ఏకీభవిస్తున్నాను . ఎడ్జర్నమెంట్ మోషన్‌తో సంబంధం లేకుండా వాయిదా వేయండి . మేము మాట్లాడుకుని వస్తాము .

శ్రీ బి . మోహన్ రెడ్డి ః వాయిదా వేయకుండా కూడా టైం ఇవ్వండి . వెళ్ల మాట్లాడి వస్తాము .

ఛైర్మన్ ః మీరు వెళ్లండి అక్కడ కలుస్తారు .

శ్రీ పి. సుధాకర రెడ్డి ః మీరు అనేది పూర్తిగా ఒప్పుకుంటాము . మీ వాదనతో ఏకీభవిస్తున్నాము . మాకు ఒక్కటే అనుమానం ఉంది . మొన్న చర్చలు నాలుగు రోజులక్రితం జరిగాయి . సానుకూలంగా ఉంది . నాలుగురోజులలో ఎస్ఎస్‌సి స్పాట్ వాల్యుయేషన్ .............

ఛైర్మన్ ః సిఎంను కలవడానికి ఇబ్బంది ఉండదు . ఈ చర్చ జరగనివ్వండి .

శ్రీ కె . రోశయ్య ః అధ్యక్షా, మీరు డిసెలా చేసిన తరువాత సభా కార్యక్రమాలలో మేము అదే విషయం గురించి మాట్లాడతాము అంటే మేము ఏమీ అనడంలేదు . ఇది సభ నడిపించడానికి దోహద పడుతుంది . లేదు అంటే మీకున్న స్వేచ్ఛను మీరు ఉపయోగించుకోండి . ఛైర్మన్‌గారు ఏదిచేయాలో అది చేస్తారు . కార్యక్రమాలు నిర్వహించుకోవాలి . అదే కానీ మీరు అలా కోప్పడితే కాదు .

ఛైర్మన్ ః చర్చకు I am calling. మీరు కాల్ చేయండి . మోహన్‌రెడ్డిగారు ఉన్నారు, మాట్లాడుతారు . దిలీప్‌కుమార్ Now Dilip Kumar Garu will speak on the motion of thanks on the Governor's Address. సీతారాములుగారూ, రామయ్యగారూ, దయచేసి కూర్చోండి . డెలిగేషన్‌కు సంబంధించి ముఖ్యమంత్రిగారిని కలవడానికి ఏర్పాటుచేస్తున్నారు .

శ్రీ పి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, ఇప్పటికి 4 రోజులయింది . స్పాట్ వాల్యుయేషన్ రెండు రోజులు వాయిదా వేయాలంటే వేయకపోతే ఎట్లా ?

శ్రీ పి . రఘునాథ రెడ్డి ః అధ్యక్షా, వాయిదా తీర్మానం చేశారు . సంతోషం . ఉపాధ్యాయులు, విద్యార్థులకు సంబంధించిన చాలా ముఖ్యమైన సమస్య మన ముందుంది . లక్షలాదిమంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు . చర్చకు అవకాశం ఇవ్వండి . చర్చకు అవకాశం ఇవ్వండి .

CHAIRMAN: On the other day Dilip Kumar Garu was to speak. Are you willing Mr. Dilip Kumar Garu?

శ్రీ పి రఘునాథ రెడ్డి ః ఇది ప్రధానమైన సమస్య . దీనిపైన చర్చకు అవకాశం ఇవ్వండి .

CHAIRMAN: That is why I have given you. That is over. You are meeting Chief Minister Garu.

శ్రీ సిహెచ్ సీతారాములు ః ముఖ్యమైన విషయాలు చర్చకు పెట్టండి . గ్రామసేవకుల విషయం చాలా తీవ్రంగా ఉంది . 17 రోజుల నుండి సమ్మె చేస్తున్నారు . వారి న్యాయమైన సమస్యను కూడా చర్చించకపోతే ఎట్లా ?

శ్రీ చుక్కా రామయ్య ః టీచర్స్ మీద అన్యాయం జరుగుతున్నది సార్ .

ఛైర్మన్ ః సుధాకర రెడ్డిగారూ, రామయ్యగారూ, ప్లీజ్ ...........దిలీప్ కుమార్‌గారూ .........

శ్రీ పి. సుధాకర రెడ్డి ః రెండు రోజులు పోస్ట్‌పోన్ చేయాలంటే చేయకపోతే ఎట్లాసార్ ? ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే అవకాశం తెస్తున్నారు .

ఛైర్మన్ ః ప్రభుత్వానికి చెడ్డపేరు రాదు . ముఖ్యమంత్రిగారిని కలవడం, ఇది రెండు సైమల్టేనియస్‌గా వస్తుంది .

శ్రీ పి. సుధాకర రెడ్డి ః సార్, ఇది కావాలని చేస్తున్నారు . మేము 4 రోజులు టైం ఇచ్చాము . ఆ శాఖ మినిస్టరుగారు దీనిని ఒక కొలిక్కి తేకపోతే ఎట్లా ? 4 రోజుల నుండి సమస్యను నానబెడుతున్నారు .

( ప్రతిపక్ష సభ్యులు తమస్థానాలనుండి లేచినిలబడి తీవ్ర అభ్యంతరం తెలుపసాగారు )

CHAIRMAN: Now the House is adjourned for half an hour.

(The House adjourned for half an hour at 10.40 a.m.)

(The House re-assembled at 11.17 a.m. after break)
(గౌరవ అధ్యక్షులు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## ప్రకటన

CHAIRMAN: I am to announce to the House that the orientation programme by Rajaji Institute of Public Affairs and Administration for the Members of the Legislative Council scheduled to be held at 4.00 p.m. today has been posted.

We will inform the date later on.

## సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, గ్రామ సేవకులను శాసనసభ ముందు అరెస్ట్ చేశారు. గ్రామ సేవకులను వదలడం లేదు. ఇది చాలా అన్యాయం. 17 రోజులుగా వారు సమ్మె చేస్తున్నారు. సమస్య పరిష్కారం కాలేదు.

( అంతరాయం )

ఛైర్మన్: నేను మాట్లాడాను.

శ్రీ సిహెచ్. సీతారాములు: ప్రభుత్వం చూస్తాను, చేస్తాను అన్నారు. సమస్య పరిష్కారం చేయడం లేదు. అలా అరెస్ట్ చేయడం అన్యాయం.

ఛైర్మన్: మీరు ఉదయం చెప్పడం జరిగింది.

శ్రీ సిహెచ్. సీతారాములు: గ్రామ సేవకులు అరెస్ట్ అయినందుకు నిరసన తెలియచేస్తూ, నేను వాకౌట్ చేస్తున్నాను.

( గౌరవ సిపిఐ(ఎం) పార్టీకి చెందిన శ్రీ సిహెచ్. సీతారాములు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ బొమ్మిడి నారాయణరావు: అధ్యక్షా, గౌరవ సభకు, అధ్యక్షులకు నా ప్రణామాలు. తమరు ఏకగ్రీవంగా ఎన్నికయిన సందర్భంగా ఆనాడే మిమ్ములను అభినందించాలనిచెప్పి అనుకున్నాము. ఆ అవకాశం ఆ రోజు రాలేదు. ఒక్క వాక్యంలో చెబుతాను. గౌరవనీయులైన తమకు తెలుగుదేశం పార్టీతరఫున, మా అందరి తరఫున అభినందనలు తెలియచేసుకుంటున్నాను. ప్రమాణ స్వీకారం చేసాము. ఉభయ సభలనుద్దేశించి ఇచ్చిన గవర్నర్‌గారి సందేశాన్ని విన్నాము. ఆ తరువాత ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలోభాగం

పంచుకోవాలని  మా వాణి ఇక్కడ వినిపించాలని ఇక్కడ అడుగుపెట్టడం జరిగింది.  అయితే ఆనాడు ఓబిసి., రిజర్వేషన్ మీద అనుకున్నాము.

( అంతరాయం )

جناب ابراہیم بن عبداللہ مسقطی۔ مسٹر چیرمین صاحب کیا یہاں پر اُردو انٹرپریٹر موجود نہیں ہے کیونکہ یہاں پر جو تلگو میں کہا جارہا ہے اُس کا ٹرانسلیشن اُردو میں نہیں ہورہا ہے ۔ یہاں پر جو تلگو میں تقاریر ہورہی ہیں وہ میری سمجھ میں نہیں آرہی ہیں۔

جناب چیرمین۔ مسقطی صاحب کیا آپ کو تلگو سمجھ میں نہیں آرہی ہے۔ انٹرپریٹر کے تعلق سے میں سکریٹری سے کہونگا۔

جناب ابراہیم بن عبداللہ مسقطی۔ اسمبلی کی تلگو سمجھ میں آتی ہے لیکن یہاں کی تلگو میری سمجھ میں نہیں آرہی ہے۔

---

CHAIRMAN: Please sit down. Secretary is telling me that he would do it immediately.

ఉ.11.20

## గవర్నర్‌గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై చర్చ (కొనసాగింపు)

శ్రీ బి. నారాయణ రావు:  అధ్యక్షా, మేము చాలా ఆనందంగా ఇక్కడ అడుగుపెట్టడం జరిగింది. అయితే మేము  ఓబిసిల  మీద తీసుకున్న స్టెప్ మూలంగా  మా అభిప్రాయాన్ని సభలో ఉంచడం, సభలో మీరు మాకు ఆ నాడు అవకాశం ఇవ్వకుండా బహిష్కరించడం తమకు తెలిసిందే.  బయటకు వెళ్లిన తర్వాత  సదరు సమస్య మీద మీరంతా కూడా ఏకగ్రీవంగా  ఒక తీర్మానం చేశారు.   అది విని మేము చాలా సంతోషించాము. మేము ఉండి ఉంటే సంతోషించే వారం .  తిరిగి  మాకు ఆ  వర్తమానం పంపించి ఉంటే తిరిగి మళ్లీ మేము సభలోకి రావడానికి  ఇష్టపడే వారం .  అయితే,    మా పరోక్షంలో అయినా మేము ఆశించిన విధానం  మండలి గౌరవించి  తీర్మానం  చేసినందుకు  గాను,  మీకు    సభలోని  అన్ని  పార్టీ  వారికి  కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.

అధ్యక్షా, గవర్నర్ గారి  తీర్మానం మీద ప్రసంగించే అవకాశం నాకు ఇచ్చారు.  వారి ప్రసంగంలో  ప్రజా సమస్యలకు స్పందిస్తూ,  ప్రజా సమస్యలకు స్పందిస్తూ కొనసాగుతుందని చెప్పి మేము ఆశించాము.  అయితే , దాదాపు 22 పేజీల వారి ప్రసంగాన్ని  ఆ వయసులో  గౌరవనీయులైన  గవర్నరు గారు  ఎటువంటి స్పందనా లేకుండా ఇది ఏదో నాకు సంబంధం లేని కార్యక్రమాన్ని  ప్రభుత్వం వారు నా మీద రుద్ది,  నన్ను నాముఖంగా నిలదీస్తున్నారనే  అనే భావన వచ్చేలా  వారి ప్రసంగ సారాంశం ఉందని మేము వినడం జరిగింది.  గవర్నరు గారి ప్రసంగం  ప్రజలకు రక్షణ కవచంలా, సేద తీర్చే వట వృక్షంలా    ఉంటుందని  ఆశించిన మాకు  నిరాశనే మిగిల్చింది  అని తెలపడానికి విచారిస్తున్నాను.  కారణం ఏమిటంటే   అది ఒక  లోహ కవచమని, పోనీ లోహం కాకపోతే   దారువన్నా అవుతుందని అది కాకపోతే    వృక్షమన్నా అవుతుందని,  అది   కాకపోతే కనీసం లేత మొక్కన్నా అవుతుందనీ,  మొక్క కాకపోతే కనీసం నీరన్నా అవుతుందని ఆశ పడ్డ నాబోటి సభ్యులకు   అది నీటి కంటే పల్చనగా, నిస్సారంగా ఒక పార్టీకి చెందిన కరపత్రంగా , ఒక శృతి లయ లేని శాస్త్రంగా నా  ప్రసంగం కొనసాగడం  నాకు నిరుత్సాహాన్ని  కలిగించిందని తెలియజేస్తున్నాను.

ఆ నాటి గవర్నరు గారి ప్రసంగంలో ఆయన రెవెన్యూ రోడ్డును పెంచామని చెప్పారు. అసలు రెవెన్యూ సక్రమంగా ఎవరికి ఏఏ ప్యాకేజీ ఇచ్చారో, అవి ఖర్చు పెడితే, లోటే మిగిలేది. కానీ అసలా డిపార్టుమెంట్సు వైఫల్యం చెందడం మూలంగా లోటు కాకపోతే, నిల్వ కాకపోతే మరొకటి ఏమి ఉంటుందని ఆలోచించమని గౌరవ అధ్యక్షుల ద్వారా సభను కోరుతున్నాను.

సాగునీటి ప్రాజెక్టుల కోసం ఎత్తుకున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోసం బహిర్గతం చేశారు. కృష్ణా, గోదావరీ ఆధునికీకరణ అన్నారు. భూ సంస్కరణలు అన్నారు. టిటిఎస్ లేని పట్టణంలో ఐఐటి విధానం చెప్పారు. ఆరోగ్యశ్రీ అని హాస్పటల్ కోసం వక్కాణించారు. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 13 జిల్లాలలో ఉపాధి హామీ అన్నారు. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు తెచ్చుకున్నారు. 20 సూత్రాల కోసం నొక్కి నొక్కి వక్కాణించారు. పేదలందరికీ గృహ నిర్మాణ నిర్మాణం అన్నారు. పావులాకే వడ్డీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం వారి జవహర్ లాల్ నెహ్రూ జాతీయ పథకం అన్నారు. రాజీవ్ యువ శక్తి, యువ స్ఫూర్తి అన్నారు. ప్రాంతీయ మండలి అభివృద్ధి అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం బడ్జెటులో కార్యక్రమం తీసుకొన్నారని చెప్పడం జరిగింది. చివరి సారిగా పెద్దలు రోశయ్య గారి దగ్గర పాఠాలు నేర్చుకోమని సెలవిచ్చారు. నేను చివరి అంశం నుంచే ప్రారంభిస్తున్నాను అధ్యక్షా! గౌ. రోశయ్య గారు తమ 17 సంతత్సరాల అపారమైన అనుభవంతో ఈ సభలోనే కాకుండా ఇంకా ఆ సభలో 10 సంవత్సరాల ఆ సభలో అపారమైన అనుభవంతో అమాత్యునిగా ఉన్నారు. ఒక నాడు కాంగ్రెసు నుంచి వచ్చిన ఆయన ప్రతిపక్షాల మీద విరచుకుపడిన విధానం ప్రతిపక్షాలను ఆయన చీల్చి చెండాడిన విధానం దాదాపు 30 సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన విధానం ఈ నాటికీ మా వంటి యువకుల మీద ఆ ప్రభావం కనపడుతూనే ఉంది. బహుశా వారు దానిని మమ్మల్ని నేర్చుకోమన్నారా? (అధికార పక్షం నుండి అంతరాయం) దయ చేసి నన్ను మాట్లాడనీయండి. నన్ను మాట్లాడమంటే మాట్లాడతాను. లేదూ బలహీన వర్గాలకు సంబంధించిన వ్యక్తి ఈ సభలో మాట్లాడటానికి అర్హత లేదు అంటే నోరు మూసుకుని తిరిగి వెళ్లిపోతాను. నన్నేం చేయమంటారు? What can I do? I am asking. నేను ఒక వ్యక్తి యొక్క గొప్పతనం కోసం, ఔన్నత్యం కోసం మాట్లాడుతూ ఉంటే ఆయనకు సంబంధించిన వ్యక్తులే , ఈ విధంగా మాట్లాడటం ఇది సభా మర్యాదా అని నేను అడుగుతున్నాను. నేను వారి నిజాయితీని గురించి పొగుడుతూ ఉంటే, సభలో వారి వ్యక్తిత్వం , వారి విశ్వ రూపాన్ని నేను చెబుతూ ఉంటే, దానికి కూడా వంక పెట్టే వ్యక్తులు ఆయన ప్రక్కనే, ఆయనకు ప్రక్కలో బల్లెంలా ఉన్నారంటే నాకు ఆనందించాలా, విచారించాలా అన్నది ఏమీ తెలియని అయోమయంలో పడిపోయే పరిస్థితి ఉంది. వారి దగ్గర నుంచి అది నేర్చుకోవాలా లేకపోతే, ఏదైతే అధికార పార్టీ చీల్చి చెండాడి , ఆ తర్వాత అధికార పక్షంలో కూర్చుని మంత్రి అయిన విధానాన్ని మేము అనుసరించాలా అని అడిగే అవకాశం మాకు అ నాడు రాలేదు. ఈ సందర్భంలో నేను అడుగుతున్నాను. ఏమైనా ఆయన అనుభవాల పుట్ట. ఆయన చెప్పే ప్రతి మంచిదాన్నీ కూడా మేము నేర్చుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నాము. ఎంత పెద్ద వారు అయినా సరే వారు . ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చేస్తే దానిని వ్యతిరేకించడానికి , చీల్చి చెండాడడానికి విధంగా ఈ రోజు గౌ. రోశయ్య గారి మాటలు పునశ్చరణ చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని మనవి చేసుకుంటున్నాము. పెద్దలు మళ్లీ అనేక సంవత్సారలుగా రాజకీయాలలో ఉన్న కన్నా లక్ష్మీ నారాయణ గారు మాట్లాడారు. వారి పేరులో లక్ష్మి ఉంది. నా పేరులో లక్ష్మి లేదు. లక్ష్మిని వారు తీసేసుకున్నారు. ఉత్తి నారాయణను నేను. వారు లక్ష్మీ నారాయణ. మేము చెప్పవలసిన మాటలు వారు చెప్పారు. ఇది స్మాల్ టచ్.

గవర్నరు గారు అధిక ధరల గురించి చెప్పలేదు. అధ్యక్షా, మనకు ఒక ఆకాశం ఉంది. ఈ నాడు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మనకు ఒక ఆకాశం ఉంది. లోకాలు ఉంటాయన్నారు. అవి మొన్నటి దాకా ఉన్నాయి. ఈ మధ్య సత్య లోకం, బ్రహ్మ లోకాలు అసలే లేవు. ఈ మధ్య ధరలు నక్షత్రాలను చూసాయి. ఆపైన ఈ ధరలు ఆ లోకాలను దాటాయి. ఆ తర్వాత నక్షత్రాలు, సత్యలోకం, బ్రహ్మ లోకం ఏవీ లేవు. కారణం భూ లోకంలో ఉన్న ధరలకు రెక్కలు వచ్చి చుక్కలను పారద్రోలి, ఆ పైన ఉన్న లోకాలను ఆక్రమించాయి. ఏదో " వటుడింతై మరియు తానింతై ..... అది విశ్వ రూపం . ఈ రోజు ధరలు ఆకాశాన్నంటాయి. సత్యలోకంలోకి చేరాయని మీకు తెలియజేస్తున్నాను.

ఉల్లిపాయల కొనాలంటే ఈ రోజు 3 రూపాయలు నుంచి 20 కి చేరాయి. వీటిని కోస్తుంటే నీరు వచ్చేది. ఈ రోజు నీరు వచ్చే పరిస్థితి లేదు. ఆ పరిస్థితిని ప్రభుత్వం కల్పించింది కాదా అని నేను మనవి చేస్తున్నాను. సామాన్యుడు దానిని కొనే పరిస్థితి లేదు. మినపప్పు ధర రూ. 20 ఉండేది. ఈ రోజు రూ. 50 -60- 70 లకు చేరింది. కందిపప్పు, చింతపండు ధరలు కూడా సామాన్యుడికి అందుబాటులో లేవు. మినపప్పు కొని ఇదివరలో పేద వాడు కూడా ఇడ్లీ, దోసె వంటి వాటిని వేసుకుని తినే పరిస్థితి ఉండేది. ఈ రోజు చింతపండు ధర మూడున్నర సంవత్సరాల క్రితం రూ. 20 లేక 30 ఉండేది. ఇప్పుడు అది రూ. 70 – 80 లకు పెరుగుతున్నది. నిత్యావసర వస్తువు ధరలు ఇలా ఉంది. ఇదిలా ఉండగా , కూరగాయలు ధరలు చూసినట్లైతే ఒకప్పుడు చాలా తక్కువగా ఉండేది. మన ఆంధ్రులకు వంకాయ కూరంటే ఇష్టం . అందరూ ' వంకాయ వంటి కూరయు, పంకజ ముఖి సీత వంటి భామయు అనేవారు. అటువంటి వంకాయ తెచ్చుకుని గుత్తి వంకాయ కూర చేసుకోవడం కాదు, వంకాయ ఇగురు చేసుకునేందుకు కూడా ఈ రోజు అవకాశం లేదు. వంకాయ ధర ఈ రోజు రూ.25 భీమవరం మార్కెటులో ఉంది. అది రూ. 30 దాటి రూ. 40 కి పెరిగింది. వంకాయ, బెండ కాయ, బీర కాయ అన్ని కూరల ధరలూ పెరిగాయి. వంకాయ, చింత పండు, పప్పుల ధరలన్నీ పెరిగాయి. జీలకర్ర, బెల్లం ధరలు కూడా పెరిగాయి. పెళ్లి చేసుకునేందుకు పెళ్లిలో జీలకర్ర, బెల్లం నెత్తి మీద పెట్టుకునేందుకు అవసరం అవుతాయి. ఈ రోజు జీలకర్ర– బెల్లం ధరలు మార్కెటులో కనిపించకుండా పోయింది. మెంతుల రేటు పెరిగింది. ఈ విధానం చూస్తే , రోశయ్య గారు చిన్నప్పుడు పరుసులో రూ. 20 లేక 30 పెట్టుకుని సంతకు వెళితే చేతి నిండా సామాను తెచ్చుకునే పరిస్థితి ఉండేది. అది రోశయ్య గారి టైములో ఉంది.
ఉ.11.30

ఈరోజు నేను సంతకెళ్లాలంటే దురదృష్టవశాత్తు సంచీ నిండా డబ్బులు వేసుకునిపోయి ఉల్లిపాయ తొక్కో, ఆవకాయ తొక్కో, అనపకాయ తొక్కో తెచ్చుకునే దౌర్భాగ్య స్థితి ఈరోజు ఎందుకు వచ్చింది? ఈ మూడు సంవత్సరాలలో ధరలు ఆకాశాన్నంటడానికి ఈ ప్రభుత్వం కారణం కాదా?

(అంతరాయం )

మీకు కూడా మాట్లాడడానికి అవకాశం వస్తుంది, అప్పుడు మాట్లాడండి. అయ్యా, సభ ప్రారంభమైన గంట కూడా కాలేదు, మీరు పదిహేను నిముషాల పాటు కూడా వినలేకపోతే ఆరు సంవత్సరాలు ఈ సభలో పెద్దలు ఏవిధంగా నిలబడతారు? ఈ విషయాన్ని మనమందరమూ రోశయ్య గారి నుంచి నేర్చుకోవాలి. అధిక ధరలు ఈవిధంగా వుంటే, బడుగు, బలహీన వర్గాల కోసం, వెనుకబడిన వర్గాల కోసం మేము ఎలుగెత్తి

చాటాం, మమ్ములను ఆరోజు మాట్లాడనీయకుండా బలవంతంగా బయటకు గెంటేశారు. గెంటించుకోకుండా సభా మర్యాదలకు లోబడి రోశయ్యగారి సాక్షిగా మేమే బయటకు వెళ్లిపోవడం జరిగిందే తప్ప గెంటించుకోబడే స్థితికి మేము దిగజార లేదని మనవి చేస్తున్నాను.

అయ్యా, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు సంబంధించిన సమస్యలు అనేకం వున్నాయి. ఈ దేశంలో నూటికి ఎనభై శాతం వున్న వీరి గురించి గవర్నర్‌గారి ప్రసంగంలో చర్చించకపోవడం, వారి సంక్షేమం గురించి ఆలోచించకపోవడం, వాళ్లందరినీ సంక్షోభంలోకి నెట్టడవం న్యాయమా? అని ఈ సభా ముఖంగా అడుగుతున్నాను. పెద్దలారా, బిసి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ దాదాపుగా ఆపేశారు. బిసి విద్యార్థులు చదువుకు దూరంగా వున్న వ్యవస్థ నుంచి వచ్చిన వారు. విద్య లేకపోతే పరిస్థితేమిటో మనకందరికీ తెలుసు . పెద్దలు భర్తృహరిగారు ఈవిధంగా చెబుతారు. " విద్య నిగూఢ గుప్తమగు విత్తము రూపము పురుషాళికిన్, విద్య యశస్సు భోగకరి విద్య గురుండు విదేశ బంధుడున్, విద్య నృపాల పూజితము, విద్యనెరుంగని వాడు మర్త్యుడే ! '' నిజంగా బలహీన వర్గాలకు సంబంధించిన మేము విద్యకు గానీ, ఆధునిక నాగరికతకు గానీ, మరొక దానికి గానీ నోచుకోకుండా ఏదో ప్రభుత్వం స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కల్పించిన వసతులను ఉపయోగించుకుంటూ అరకొరగా చదువుకుంటూ వస్తున్నాం . అయితే ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చిన సౌకర్యాలకు అడ్డుకట్ట వేసి మా తర్వాతి తరానికి చదువుకోవడానికి వీలు లేకుండా ప్రభుత్వం స్కాలర్‌షిప్స్ ఆపేస్తే క్రింది తరగతుల్లో ఇక విద్యా వికాసం ఎక్కడ జరుగుతుంది సార్? సభను ఆలోచించమని కోరుతున్నాను. ఏ దేశంలోనైతే విద్యార్థులుంటారో, ఎవరైతే చదువుకుంటారో ఆ దేశం సుసంపన్నం అవుతుంది, అంతే తప్ప విద్యకు గానీ, విద్యార్థులకు గానీ ఎక్కడైతే గండి కొడతారో అక్కడ అభివృద్ధికి తావు లేదు. పెద్దలారా, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ ఇవ్వడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా చేతులెత్తేసింది. పూర్తిగా విఫలమైనట్లు మనం పత్రికలలో కూడా చూశాం . విద్యార్థులు తమ రక్తాన్ని బయట విక్రయించి ఫీజులు కట్టుకునే దయనీయ స్థితి వచ్చిందంటే దానికి ప్రభుత్వం కారణం కాదా? అని అడుగుతున్నాను. బిసి ల పరిస్థితి ఇలా వుంటే, ఎస్‌సి, ఎస్‌టి ల పరిస్థితి దీనికి భిన్నంగా లేదు. మైనారిటీలకు చెందిన వక్ఫ్ ఆస్తులకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. వారి ఆస్తులలో, స్థలాలలో ఈరోజు స్టార్ హోటల్స్ ఏర్పాటు చేస్తున్న ప్రమాదం వుంది, ఆ విషయాన్ని మనం పేపర్లలో చూస్తున్నాం . ఇక మహిళల విషయానికి వస్తే – మనం ఎప్పుడో త్రేతాయుగం చూశాం, ద్వాపర యుగం చూశాం, ఆ తర్వాత కూడా చూశాం . ఈ మూడు యుగాలలో ఎక్కడా కూడా మహిళలకు రక్షణ లేదు. ఒక పెద్ద మనిషి అగ్ని సాక్షిగా వివాహమాడిన తన అర్ధాంగిని నడి బజారులో విక్రయించాడు, సరే ఆనాటి సాంప్రదాయమదీనని విడచిపెట్టేశాం . ఆ తర్వాత మరొక పెద్ద మనిషి గర్భవతియైన తన భార్యను కారణమంటూ లేకుండానే అడవికి పంపించాడు. అదేదో వాల్మీకి పుణ్యమా అని వదలేశాం . ఆ తర్వాత ఒక నిండు సభలో ఐదుగురు భర్తల సమక్షంలో ఒక స్త్రీని మానభంగం చేశారు .

(మానభంగం కాదు, వస్త్రాపహరణం అంటూ మహిళా ఎంఎల్‌సి లు అభ్యంతరం తెలియజేశారు. )

ఐ యామ్ సారీ, మానభంగం కాదు, వస్త్రాపహరణమే. క్షమించాలి.

మిస్టర్ ఛైర్మన్ : మీరు అవుటాఫ్ ఆర్డర్‌లో వెళుతున్నారు.

శ్రీ బొమ్మిడి నారాయణరావు ః సారీ సార్, పొరపాటు జరిగింది, దానికి చింతిస్తున్నాను. ఆవిధంగా ఆనాడు వస్త్రాపహరణం చే యడానికి ప్రయత్నం చేశారు. మహిళల పట్ల నాకున్న గౌరవం వల్లే ఈ సమస్యలను ప్రస్తావిసున్నాను.

(అంతరాయం )

ఆ తర్వాత మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, రామారావుగారు అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు పట్టం కట్టడం జరిగింది . ఈరోజు పరిస్థితి తద్భిన్నంగా వుందని సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః మీరు ద్రౌపది గురించి ఏదైతే పదం వాడారో that word is expunged from the records.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు ః అందుకు క్షమాపణ చెబుతున్నాను సార్. నేను చాలా విషయాలు సభలో ప్రస్తావించాను.

డా. కె. నాగేశ్వర్ ః(మహబూబ్‌నగర్, ఆర్.ఆర్. అండ్ హైదరాబాదు) సార్, అసెంబ్లీలో అన్ని పక్షాలు రాజకీయాలు మాట్లాడుతున్నాయి, ఇక్కడ కూడా అదే విధంగా మాట్లాడుతున్నారు. కనీసం మాకైనా అవకాశం ఇవ్వండి, ప్రజా సమస్యలను లేవనెత్తుతాం . మూడు రోజుల నుంచి చూస్తున్నాం, ఇదే విధంగా జరుగుతోంది.

మిస్టర్ ఛైర్మన్ ః నారాయణరావుగారూ, your time is already over. ఇంక రెండు నిముషాలలో పూర్తి చేయండి.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు ః అధ్యక్షా, ఇకపోతే నిరుద్యోగ సమస్య . కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం జరిగింది. రెండున్నర లక్షలు కాదు కదా ఉన్న ఉద్యోగాలకు కూడా భద్రత లేకుండా పోయే పరిస్థితి వచ్చింది. ఈ విషయం పై గవర్నర్‌గారి ప్రసంగంలో ఎక్కడా కూడా ప్రస్తావించకపోవడం చాలా బాధాకరమని మేము భావిస్తున్నాం . స్థానిక సంస్థల విషయానికి వస్తే – స్థానిక సంస్థల్లో నాకు కొంత అనుభవం వుంది, నేను 1987 నుంచి 1992 వరకు పురపాలక సంఘ అధ్యక్షునిగా పని చేశాను. స్థానిక సంస్థలకు అధికారాలు ఇచ్చే విషయయలో రాష్ట్ర వైఖరి ఎలా ఉందంటే, కేంద్రం నుంచి మాకు అధికారాలు విస్తృతంగా కావాలని దెబ్బలాడే రాష్ట్ర ప్రభుత్వం తమ క్రింద వుండే పంచాయతీరాజ్‌లో గానీ, పురపాలక సంఘాలకు గానీ , వారికి ఎంతవరకు అధికారాలు ఇస్తున్నామనే విషయంపై ఆలోచించడంలో పూర్తిగా వైఫల్యం చెందారని నేను మనవి చేస్తున్నాను. ఈరోజు ముఖ్యంగా కొన్ని పురపాలక సంఘాలలో ఉద్యోగులు జీతాలు లేక ఆరేడు నెలల నుంచి నానా ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితుల వల్ల ఈనాడు వాళ్లంతా హైదరాబాదులో ధర్నా చేస్తున్నారు. నెలవారీగా పని చేసే ఉద్యోగికి జీతం ఇవ్వాలనే కనీస బాధ్యతను ప్రభుత్వం గుర్తించకుండా ఈరోజు వారిని రోడ్డు మీద పడేశారు. పంచాయతీరాజ్ చట్టంపై తన తొలి సంతకం చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రిగారు , మూడు సంవత్సరాలు గడచినా ఇప్పటి వరకు దాని మీద యోచన చేయకపోవడం, వారిని గుర్తించకపోవడం చాలా దురదృష్టకరమని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ అంశాలన్నింటిలో ఏ ఒక్క అంశం కూడా గవర్నర్‌గారి ప్రసంగంలో రాకపోవడం దురదృష్టకరమని నేను భావిస్తున్నాను. అంతేకాదు, అధికార భాషయైన తెలుగు భాషకు ప్రాచీన భాష హోదా, గౌరవం కల్పించడానికి ఒక ఫైలు నడిచినట్లుగా నేను విన్నాను.

ఉ. 11.40

అంతే కాకుండా ఈనాడు తమిళ భాషకు లభించిన ప్రాచీన భాషా గౌరవం మన భాషకు లభించకపోవడం చాలా దురదృష్టకరం .

శ్రీ పి. గోవర్ధన రెడ్డి: మంత్రిగారు హామీ యిచ్చారు కదా.

శ్రీ బొమ్మిడి నారాయణరావు: ముఖ్యమంత్రిగారు కూడా ఈ అంశానికి సంబంధించి, తెలుగుభాష కోసం ప్రత్యేక కమిటీ వేస్తామన్నారు. కానీ అది యింతవరకు వెలుగు చూడలేదు. ఈ సభలో 20 మంది మాట్లాడుతే అందులో 15 మంది ఆంగ్లంలోనో మరొక భాషలోనో మాట్లాడతారు. తెలుగులో మాట్లాడే మనుషుల కొరత ఏర్పడినందుకు నా ఆవేదనను వ్యక్తం చేస్తున్నాను. తేనెలొలుకు తెలుగు భాష మృత భాషట కావడానికి వీలులేదు. తెలుగు భాషకు ప్రాచీన భాషా గౌరవం దక్కవలసిందే.

కాంగ్రెస్ పార్టీ గౌరవసభ్యుడు: ముస్లిం సోదరులు కూడా తెలుగు భాషలో స్పష్టంగా మాట్లాడగలరు. దయచేసి తెలుగులో మాట్లాడే వారు లేరని అనకండి.

శ్రీ బొమ్మిడి నారాయణరావు: అధ్యక్షా, నేను సభలో మొట్టమొదటిసారిగా మాట్లాడుతున్నాను. కొంచెం అంతరాయాలు లేకుండా వుంటే బాగుంటుంది. అధ్యక్షా, మీరు యిచ్చిన టైమ్‌కు ఒక్క నిముషం కూడా ఎక్కువ తీసుకోను. నాకు ఈ సభ కొత్త. ఏదో మాట్లాడాలన్న ఆదుర్దాతో, ఏదో చేయాలన్న తపనతో ఇక్కడకు వచ్చాను. రోశయ్య గారి అనుభవం, బాపిరాజు గారి మీసాలకున్న అనుభవం నాకు లేదు. మాకు నిజాయితీ వుంది. తపన వుంది, అంకిత భావం వుంది. ప్రజలకోసం పోరాడే తత్వం వుంది. మీరెంత రెచ్చగొడితే మాలో అంత వక్తృత్వ శక్తి పెరుగుతుందని నమ్మిన వాడిని నేను. తాటాకు చప్పుళ్లకు కుందేళ్లు బెదరవు. నేను సభలో ఖచ్చితంగా చెబుతున్నాను. నాకు, యితర ప్రతిపక్ష నాయకులకు మాట్లాడే అవకాశం మీరు కల్పించాలి అధ్యక్షా. చిన్న పొరబాట్లు దొర్లితే 70 యంయంలో చూపించడం న్యాయం కాదు. మేము కొత్తగా వచ్చాము. ఏవయినా చిన్న పొరబాట్లు దొర్లితే క్షమించవలసిందిగా సభాముఖంగా అడుగుతున్నాను. ఇది మొట్టమొదటి సభ నాకు. నేను చిన్న స్థాయి నుండి వచ్చాను.

చైర్మన్: ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ బొమ్మిడి నారాయణరావు: అధ్యక్షా, సునామీ ప్రభావం గురించి తమకు తెలుసు. తీర ప్రాంతం మనకు ఎంత వుందో మీకు తెలుసు. తీర ప్రాంతాలలో సునామీ కారణంగా వైపరీత్యాలు సంభవిస్తే బలైపోయే మొట్టమొదటి వర్గం వారు మత్స్యకారులు. అటువంటి మత్స్యకారులకు, తీరప్రాంత వాసులకు ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణ ఏమిటి? వారి సంక్షేమం కోసం ఏమి చేస్తున్నారనేది గవర్నర్ గారి ప్రసంగంలో లేకపోవడం దురదృష్టకరంగా నేను భావిస్తున్నాను. అధ్యక్షా ఒక్క నిముషంలో ముగిస్తాను. ఈనాడు లక్షలాది మంది

ఉపాధ్యాయులు నడి రోడ్డు మీద , పోలీసుల ముందు, లాఠీలముందు నిలబడి జీవన్మరణ పోరాటం చేస్తున్నారు. వారి న్యాయమైన కోర్కెలను మనం సభలో తీర్మానం రూపేణా లేదా పెద్దలు చెప్పినట్లు ముఖ్యమంత్రి గారి దగ్గరకు తీసుకువెళ్లి తక్షణమే వారి డిమాండ్స్‌ను పరిష్కరించడం కోసం తెలుగుదేశం పార్టీ వత్తిడి చేస్తున్నదని, పరిష్కరించవలసిందిగా డిమాండ్ చేస్తున్నదని తెలియజేస్తున్నాను. మీ అందరి కంటే చాలా చిన్న వాడిని. నాకు ఈ అవకాశం యిచ్చి చాలా శ్రద్ధగా విన్నారు. కొందరు రెండు చెవులతో వింటే, కొందరు ఒకటే చెవి ఉపయోగిస్తారు. రెండు చెవులు ఉపయోగించిన వారికి రెండు దండాలు, ఒక చెవి ఉపయోగించిన వారికి పది వేల దండాలు.

శ్రీమతి పుల్ల పద్మావతి: అధ్యక్షా, తమరు అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా తమకు శుభాకాంక్షలు మరియు నా నమస్కారములు తెలియజేస్తున్నాను. సభకు నా నమస్కారం . మనం పురాణాల్లో, చరిత్రలో రామ రాజ్యం గురించి చాలా చదివాము. ప్రస్తుతం మన ప్రభుత్వ పరిపాలన రామరాజ్యాన్ని గుర్తు చేస్తున్నది అధ్యక్షా. అధ్యక్షా, ఈ ప్రభుత్వం త్రిముఖ వ్యూహంతో ముందుకు పోతున్నది. ఒకటి – అభివృద్ధి, రెండు – సంక్షేమం, మూడు – ఉపాధి కల్పన. అభివృద్ధి విషయానికి వస్తే మన రాష్ట్ర ప్రజలు 70 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి వున్నారు. దాన్ని గుర్తించిన ముఖ్యమంత్రిగారు వ్యవసాయానికి ముందుపీట, పెద్ద పీట వేశారు అధ్యక్షా. వ్యవసాయాభివృద్ధి శాశ్వత అభివృద్ధిగా గుర్తించిన ఆయన రైతులు తీసకునే రుణాలపైన వడ్డీ రేటు తగ్గించడం, వృధాగా సముద్రం పాలవుతున్న నీటిని కరువు ప్రాంతాలకు మరలించడం మరియు భూగర్భ జలాల స్థాయి పెంచడం వంటి అనేక చర్యలు తీసుకున్నారు.

ప్రణాళికా కేటాయింపుల విషయంలో గతంలోకన్నా రు. 20 వేల కోట్లు అధికంగా వ్యవసాయానికి యివ్వడం జరిగింది. ప్రణాళికా సంఘం కేటాయించిన దానికంటే ఎక్కువ అంటేరు. 800 కోట్లు అధికంగా, అంటే మొత్తం రు. 30 వేల 800 కోట్లు వ్యవసాయానికి కేటాయించడం జరిగింది. దీన్నిబట్టి చూస్తూ వుంటే మన ముఖ్యమంత్రిగారి ముందుచూపు, పనితనం స్పష్టం అవుతూ వుంది. గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయం వృధా అన్న వారు రైతులను గురించి మాట్లాడడం చూస్తూ వుంటే ఆశ్చర్యంగా వుంది. ప్రతిది రాజకీయం చేయడం గుర్తుకు వస్తున్నది. వ్యవసాయం దండుగ అన్న వారు రైతులను గురించి మొసలి కన్నీరు కార్చడం నిజంగా సిగ్గుచేటు.

సంక్షేమం విషయానికి వస్తే మన దేశంలో అన్ని రాష్ట్రాల కంటే పేదల కనీస అవసరాలను తీర్చడ.లో మన రాష్ట్రం ముందుంది. అందులో భాగంగానే వృద్ధాప్యపు పెన్షన్స్, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్స్ యివ్వడం జరుగుతోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల కాలంలో అందరికీ పెన్షన్స్ యిస్తూ మనం ముందుకు పోతున్నాము. మరొక ముఖ్యవిషయం గ్రామం బాగుపడితే రాష్ట్రం బాగుపడుతుంది. రాష్ట్రం బాగుపడితే దేశం ముందుకు పోతుంది. దాన్ని మర్చిపోయిన గత ప్రభుత్వాలు కేవలం సిటీలను పట్టుకొని హైటెక్ సిటీ మీద ఎక్కువ కాన్‌సెన్‌ట్రేట్ చేశారు. గ్రామాలలో 80 శాతం మంది ప్రజలు బ్రతుకుతున్నారు. దాన్ని గుర్తించిన ముఖ్యమంత్రిగారు గ్రామీణాభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తున్నారు. ఇందిరమ్మ గ్రామాల విషయంలో పార్టీలకు, కులాలకు, వర్గాలకు అతీతంగా గ్రామీణాభివృద్ధి మాత్రమే లక్ష్యంగా ముందుకు పోతున్నారు.

( ' పార్టీలకు అతీతంగా ఏమాత్రం కాదు, పర్టీలపరంగా ముందుకుపోతున్నారు' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్స్ )

పేదల విషయంలో స్వంత ఇల్లు అనేది ఒక కలలాంటిది. ఆ కలలను నిజం చేయడం కోసం, దానిలో భాగంగా గృహ నిర్మాణం విషయంలో దేశం మొత్తంలోనే అత్యంత అధిక నిధులు, అంటే రు. 5700 కోట్లు కేటాయించడం జరిగింది.

( ' పేపర్ మీదనా ' అంటూ టిడిపి సభ్యుల నుండి కామెంట్ )

లేదండీ, నేను ఫ్యాక్ట్స్ చెబుతున్నాను. మన దేశంలోని చిన్న రాష్ట్రాల సగం బడ్జెట్ కంటే యిది ఎక్కువ. దీన్ని బట్టి చూస్తూ వుంటే రాజశేఖరరెడ్డిఎ గారి నాయకత్వంలో మన ప్రభుత్వం పేదలను గురించి, ఎంత గొప్పగా పనిచేస్తున్నదనేది అర్థం అవుతుంది.

ఉపాధి కల్పన విషయంలో రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో మనం గణనీయంగా ముందుకు పోతున్నాము. పెద్ద పెద్ద కంపెనీల వారు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు. ఐటి రంగంలో పెట్టుబడి పెట్టడానికి అంతర్జాతీయ కంపెనీలు ముందుకు వస్తున్నాయి. పారిశ్రామిక రంగంలో చాలా రాష్ట్రాల కంటే ముందున్నాము. ఇంకా ముందుకు పోతున్నాము. అదే విధంగా పోర్ట్ నిర్మాణం, వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఎక్స్‌ప్యాన్షన్ మొదలైనవి జరుగుతున్నాయి.

( ' వోక్స్ వ్యాగన్ వెళ్లిపోయింది ' అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ )

అధ్యక్షా, మేము కొత్త సభ్యులం, మమ్ములను యింటరప్ట్ చేయవద్దని చెప్పండి. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఎక్స్‌పాన్షన్, టెక్స్‌టైల్ పార్క్ మొదలైనవి చేస్తున్నాము. అల్యూమినియం ఉత్పాదనలో ముందున్నాము. బహుళజాతి సంస్థ అయిన ఆదిదాస్ మొదలైన వాటి విషయంలో కూడా ముందున్నాము.

ఉ.11.50

ఇవన్నీ ఒక ఎత్తయితే, గ్రామాలలో పని చేయగలిగి, పని లేని వారికి పని కల్పించడం కోసం ఇది ఒక బృహత్తరమైన పథకం. ఇది రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పనితనానికి నిదర్శనం. దీని ద్వారా చాలా వరకూ వలసలను నిరోధించగలిగాము. వారికి హక్కులను కల్పించాము. దీనికి గౌ. రాజశేఖర రెడ్డి గారు చిత్తశుద్ధి, అంకితభావంతో పని చేస్తున్నారు. బడుగు బలహీన వర్గాల పట్ల రాజశేఖర రెడ్డి గారు ప్రేమతో పని చేస్తున్నారు. దానికి నేనే సాక్ష్యం. దళిత స్థాయి నుంచి నేడు నేనిలా ఈ సభలోకి వస్తానని ఎన్నడూ ఊహించలేదు. ఈ స్థాయికి నన్ను తీసుకువచ్చిన గౌ. రాజశేఖర రెడ్డి గారికి పాదాభివందనం చేస్తూ, నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : (వరంగల్, ఖమ్మం అండ్ నల్గొండ) అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగంలో ప్రస్తావించినవి నూటికి నూరుపాళ్లూ వాస్తవం అయితే, ఈ రాష్ట్రం పేదల పాలిటి స్వర్గం కావాలి. కాని ఫ్యాక్ట్సు వేరే విధంగా ఉన్నాయి. ఒక పక్క టీచర్సు 3 లక్షల మంది రోడ్ల మీదకు వచ్చి పోలీసుల చేత లాఠీ దెబ్బలు తింటున్నారు. గ్రామ సేవకులు నిరాశానిస్పృహల్లో ఉన్నారు. చాలీ చాలని జీతభత్యాలతో తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తేవడానికి రోడ్ల మీద పడి అల్లల్లాడుతున్నారు. ఒ.బి.సి. రిజర్వేషను విషయంలో ఆందోళన

చేపడుతున్నపుడు ప్రభుత్వం మద్దతు ఇచ్చింది. అయినా, వాళ్ల మీద పోలీసులు లాఠీ చార్జీ చేశారు. వేలాది కోట్ల రూపాయల కేటాయింపులు జరిగాయని చెబుతున్న సందర్భంలో వాటికి కుంభకోణాలు తోడై సామాన్య ప్రజానీకానికి ఉద్దేశించిన డబ్బు వారికి చేరకుండా పోతోంది. ఇది మరి రామరాజ్యమా? ఆలోచించాలి.

అధ్యక్షా, నేను కొన్ని తెలంగాణా సమస్యల గురించి ప్రస్తావించదలచుకున్నాను. సమస్యలను గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే సమయంలో ప్రస్తావించమని చెప్పారు. గవర్నరు గారి ప్రసంగంలో తెలంగాణా ప్రస్తావన లేదు. అందుకు మేము విచారిస్తున్నాము. రాష్ట్ర పతి ప్రసంగంలో, కామన్ మినిమం ప్రోగ్రాములో పొందుపరచారు, ప్రధానమంత్రి మెంబర్సును అడ్రసు చేసినపుడు తెలంగాణా ప్రస్తావన వచ్చింది గాని, మీరు మాత్రం ఈ రోజు గవర్నరు ప్రసంగంలో పొందుపరచలేదు. ఈ రోజు దేశంలో బ్రాడ్ కన్సెస్ వచ్చేక దేశంలో అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణాకు మద్దతు ప్రకటించేక, ఇక్కడ నామమాత్రంగా కూడా గవర్నరు గారి ప్రసంగంలో చేర్చకపోవడం పట్ల విచారిస్తున్నాము. నిన్ననో, మొన్ననో పువ్వాడ నాగేశ్వర రావు గారు తెలంగాణా పట్ల నిర్ణయం తీసుకునే టైము వచ్చిందన్నారు. ఎప్పుడు? 3 సంవత్సరాలా 5 సంవత్సరాలా? బ్రాడ్ కన్సెస్ వచ్చింది. ప్రధాన ప్రతిపక్షం ఏదో నెపం పెట్టి కాలక్షేపం చేస్తూవుంటే, బీజేపి తెలంగాణా గురించి నేషనల్ ఎక్జిక్యూటివ్‌లో పాస్ చేసింది. ఉభయ కమ్యూనిస్టు పార్టీలలో సిపిఐ ముందుకు వచ్చి, ప్రజల మనోభావాలను తెలుసుకుని, తెలంగాణా రాష్ట్ర అవసరం గురించి చెప్పారు. సిపిఎం, తెలుగుదేశం పార్టీల వారికి సభాముఖంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజల అంతరాలలో ఏముందో తెలుసుకుని, వారు మద్దతు ప్రకటిస్తే తెలంగాణా రాష్ట్రం ఏర్పడటానికి అవకాశం ఉంటుంది. నేను విజ్ఞప్తి చేస్తున్నాను, వారిని విధానం మార్చుకోమని. మిగతా వారిని ఉదాహరణగా తీసుకోమని.

నేను రెండు మూడు అంశాల మీద మాత్రమే కాన్‌సెంట్రేట్ చేయదలచుకున్నాను. మీకు తెలుసు, హైదరాబాదు రాష్ట్రం పేరుతో తెలంగాణా రాష్ట్రం కొనసాగింది. 1953 నుంచి 1956 వరకూ మొదటి ఎస్‌ఆర్‌సి అభిప్రాయాన్ని, తెలంగాణా ప్రజల మనోభావాలను ఇగ్నోర్ చేసి, రెండు ప్రాంతాలనూ కలిపారు. కండిషనల్‌గా కలిపారు. అయినప్పటికీ 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానం తర్వాత అపోహలు, అంతరాలూ పెరిగాయి. ఇంటిగ్రేషన్ జరగలేదు. దానిని మనం అంగీకరించాలి. పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలకు ప్రపోర్షనేట్‌గా ఖర్చు చేయాలని అన్నారు. కరువు నిధులు తెలంగాణా అభివృద్ధికి అన్నారు. ఇక్కడ విద్యావకాశాలు, ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలన్నారు. ముల్కీ రూల్సు అన్నారు. ముఖ్యమంత్రి గారు ముల్కీ రూల్సు ఈ ప్రాంతానికి ఉండాలన్నారు. ఇక్కడి భూములను బయటి వారు కొనకూడదని అన్నారు. అయినా అవి కొనసాగుతూనే ఉన్నాయి. స్థానికేతరులు తెలంగాణా ప్రాంతంలో నియమించబడినందుకు తీవ్రమైన నిరసన, విద్యార్థులు, ఉద్యోగులు చేసి, 1963లో ఉద్యమం లేవదీస్తే, అధికారికంగా చెప్పినది, 369 మంది అమరులయ్యారని. నేడు 28 వేల మంది స్థానికేతరులున్నారని 36 నెం. జీవో ఇష్యూ చేశారు. దానికి అదనంగా ముల్కీ రూల్సు చెల్లవని హైకోర్టులో కేసు వేస్తే, అందుకు అనుకూలంగా తీర్పు వచ్చింది. గవర్నమెంటు అపీల్ చేస్తే సుప్రీం కోర్టు అత్యున్నత న్యాయస్థానం ముల్కీ నిబంధనలు చెల్లుతాయని, తర్వాత పార్లమెంటు చట్టం ద్వారా ధర్మాసనానికి విన్నవిస్తే 'అనల్' చేశారు.

ఆరు సూత్రాల పథకం విషయంలోనైనా ప్రభుత్వం చిత్తశుద్ధి చూపించిందా అంటే, 6 సూత్రాల పథకం పేరిట తెలంగాణా ప్రాంతీయ కమిటీలను వేశారు. బడ్జెటులో ఆంధ్ర, తెలంగాణాలకు సెపరేట్‌గా చూపించే సంప్రదాయానికి స్వస్తి చెప్పారు. ఈ రోజు ఇక్కడున్న నిధులు విడివిడిగా ఖర్చు చేసే పద్ధతికి స్వస్తి చెప్పి, వచ్చే

నిధులన్నీ తెలంగాణాకే వెచ్చిస్తున్నట్లు బడ్జెటులో చూపిస్తూ, తెలంగాణాకు ఉదారంగా ఖర్చు చేస్తున్నామని చూపిస్తున్నారు. ముల్కీ నిబంధనలు 100 శాతం ప్రకారం విద్యార్థులకు, 610 జీవో ప్రకారం ఉద్యోగులకు 80 నుంచి 60 శాతం రిజర్వేషను అమలు చేశారా? 1985 నుంచి చేసిన నియామకాలు, స్థానిక రిజర్వేషన్నును పాటించకుండా ఉండటం వల్ల అప్పటి ప్రభుత్వం కమిటీ వేసి, 1985 వరకూ 5-6 జోన్సు లో 58,962 మంది స్థానికేతరులున్నారని గుర్తించారు. తర్వాత 610 జీవో ఇష్యూ అయింది. ఈ రోజు ఏం జరుగుతోంది? 1975 నుంచి 1986 వరకూ నియమించిన వారిని వెనక్కు పంపించే చర్యలు ఏమయ్యాయి? కమిటీలు వేశారు. శాసన సభ కమిటీ, మినిస్టర్ల కమిటీ అన్నారు. 610 జీవో మాత్రం 1985 నుంచి అమలు కాలేదు. అసలు అది అమలు అవుతుందా? లేటెస్టుగా శాసన సభ కమిటీ వేస్తే, మాకు తెలిసిన సమాచారం ప్రకారం 102 ప్రభుత్వ విభాగాలలో 65 విభాగాలు మాత్రమే ఈ రోజు వరకూ సమాచారం ఇచ్చాయట. అధికంగా ఉన్న అధికారుల గురించి 201 విభాగాలలో 130 విభాగాలు మాత్రమే సమాచారం ఇచ్చాయట. అసలు 610 జీవో ఇంప్లిమెంటు అవుతుందా? గిర్గ్లాని కమిషన్ చెప్పింది, 126 పద్ధతులలో 18 రకాల ఉల్లంఘనలు జరిగాయని.

ఆంధ్రప్రదేశ్ సచివాలయం చూస్తే, 5,400 ఉద్యోగులలో 9 శాతం మాత్రమే తెలంగాణా ఉద్యోగులున్నారు. దురదృష్టకరమైన పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఈ రకంగా ఉంటే, సమకాలీన తెలంగాణా నిరుద్యోగులకు గాని, ఉద్యోగులకు గాని న్యాయం ఏ విధంగా జరుగుతుందని విశ్వసించమంటారు? అంతేకాకుండా, జీవో 36, ప్రెసిడెన్షియల్ ఆర్డర్, 610 జీవో, మిగిలిన నివేదికలు అన్నీ కూడా తుంగలో తొక్కారు, కాబట్టి ఈ 610 జీవో విషయంలో కూడా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా లేదా అనే సందేహం ఉత్పన్నం అవుతుంది. దయచేసి, ప్రభుత్వం స్పందించాలి.

610 జీవోకి ఈ పద్ధతి ఉంటే, సమస్యలతో తల్లడిల్లుతున్న, ఆకలితో అల్లల్లాడుతున్న, బ్రతుకు భారంతో పోరాటం చేస్తున్న తెలంగాణా ప్రాం తం గురించి ఆలోచించాలి. ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి మాట్లాడుతున్నారు. నేను చర్చలోకి పోవడం లేదు. సంక్రాంతి నాడు చంద్రశేఖరరావు గారు, పొన్నాల లక్ష్మయ్య గారు బహిరంగ చర్చకు సిద్ధపడినట్లు టీవీలో చూశాము.
మ.12.00

ఆ రోజు ఏమి చెప్పారంటే, పోతిరెడ్డిపాడు కోసం ఏవైతే జలాలను తీసుకెళుతున్నారో, ఆ జలాలలో, గత 40 సంవత్సరాలలో 4 సంవత్సరాలు తప్ప, మిగతా 36 సంవత్సరాల పాటు 600 నుంచి 1000 టిఎంసిల నీరు సముద్రంలో వృధాగా కలిసిపోతున్నాయి కాబట్టి, దుర్భిక్ష ప్రాంతమైన, క్షామ పీడిత రాయలసీమకు తీసుకువెళితే తప్పేమిటని అన్నారు. కరువు గురించి మేము కూడా అర్థం చేసుకుంటాము. మిగులు జలాలైతే మీరు తీసుకెళ్లండి కాని, తెలంగాణాలో పరీవాహక ప్రాంతంలో వున్న నల్గొండ జిల్లాకు, ఫ్లోరిన్ భూతం పట్టి పీడిస్తున్న నల్గొండ జిల్లాకు కూడా నీరు ఇవ్వవలసిన అవసరం వుంది కదా ? అక్కడి ప్రజల సమస్యలు చూస్తూ వుంటే చాలా బాధ వేస్తుంది.

ఉదయం శాసన సభలో ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ వుంటే విన్నాను. వారు నల్గొండ ప్రాంత ప్రజలను చూసారట. కొన్ని చోట్ల గ్రామాలకు గ్రామాలలో ప్రజల కాళ్లూ చేతులూ వంకర్లు తిరిగిపోయాయట. అక్కడకు జిల్లా కలెక్టరు సిసోడియా గారు వెళ్లి చూసినపుడు ఆయన కళ్ల నీళ్లు పెట్టుకున్నారట. అక్కడి ప్రజలను ఆ గ్రామం ఖాళీ చేసి వెళ్లిపొమ్మని అన్నారట. మూసంపల్లి అనే గ్రామంలో చూస్తే, అక్కడ వున్న జనాభా

కంటే బోర్ల సంఖ్యే ఎక్కువ.  ఫ్లోరైడ్ సమస్యను గురించి చూసినట్లయితే, అక్కడ బోర్ వేస్తే వచ్చేది నీరు కాదు, విషం.

సర్, నేను కవిత్వం చెప్పడం లేదు, వాస్తవాన్ని చెబుతున్నాను.  రిటైర్డ్ నిమ్స్ డెరక్టర్ డా. రాజిరెడ్డి గారితో ఒక కమిటీ వస్తే, ఆ కమిటీ అక్కడకు వెళ్లి స్టడీ చేసి చెప్పింది ఏమిటంటే, నీటి ద్వారా 2 శాతం ఫ్లోరైడ్ మనకు సోకితే, మిగిలిన 98 శాతం మనం తినే తిండి ద్వారా సోకుతుందట.  ఈ ఫ్లోరైడ్ విషం లాగ మన బాడీలోకి చేరుతుంది.  అందువల్ల ఫ్లోరైడ్ బారిన పడిన నల్గొండ జిల్లాను ప్రభుత్వం కాపాడాలి.  మరి అటువంటి పరిస్థితులలో వున్న, ఫ్లోరైడ్ బాధిత నల్గొండ జిల్లా ప్రజలు ఈ రాష్ట్ర ప్రజలు కాదా అని అడుగుతున్నాను.  దీనికి సమాధానం మీ దగ్గర వుంటే, 200 టి.ఎం.సి.లే కాదు, ఎంత నీటినైనా తీసుకెళ్లండి.  కాని పరీవాహక ప్రాంతంలో వున్న నల్గొండ జిల్లాకు ఎందుకు నీటిని ఇవ్వరు ?

డబ్లు.హెచ్.ఒ. వారు నల్గొండ ప్రాంతంలో వున్న నీటిని గురించి ఫ్లోరైడ్‌ను గురించి ఒక రిపోర్టును తెప్పించుకుంటే, 12 అంగుళాల నుంచి, 18 అంగుళాల వరకూ ఫ్లోరైడ్ భూమిలో పేరుకుపోయి వుందట. అందువల్ల ఆ లేయర్లను పూర్తిగా కడిగేస్తే తప్ప అక్కడ ఫ్లోరైడ్ పోదట.  అక్కడ రక్షిత మంచినీటిని ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది.  అక్కడ మీరిచ్చే రక్షిత మంచి నీరు వెళ్లే పైపులలోకి కూడా భూమిలో వున్న ఫ్లోరైడ్ చేరుతుందట.  అంటే ఈ ఫ్లోరైడ్ ఆ రక్షిత మంచి నీటిని కూడా కలుషితం చేస్తుందట.  మరి ఆ ప్రాంతంలో వుండే ప్రజలు అక్కడే వుండాలా లేక ఖాళీ చేసి వెళ్లిపోవాలా ?  అందుకని తెలంగాణా రాష్ట్ర సమితి, కె. చంద్రశేఖర రావు గారి ఆధ్వర్యంలో ఫ్లోరైడ్ అనే రక్కసిని వదిలించుకోవడానికి ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడానికి, ఒక ప్రజా ఉద్యమం చేస్తోంది.

అసలు మీ విధానం ఏమిటి ?  తెలంగాణాకు నికర జలాలు ఎన్ని వున్నాయి, ఎన్ని టిఎంసిల నీటిని కేటాయిస్తారు ?  ప్రాజక్టుల సంఖ్య కాని, కోట్లలో ఖర్చు చేసిన నిధుల వివరాలు కాని మాకు అక్కరలేదు, ఎన్ని టిఎంసిల నీటిపై మా ప్రాంత ప్రజలకు హక్కు వుంది, ఎంత నీరు కేటాయిస్తున్నారు అనేది చెప్పవలసిన అవసరం వుంది.  లేకపోతే ఆ ప్రాంతం ఎడారిగా మారిపోయే ప్రమాదం వుంది.  మీ ప్రభుత్వం యొక్క ప్రాధాన్యత ఏమిటి, మీ ప్రాధాన్యతా క్రమం ఏమిటి ?  ఎస్.ఆర్.ఎస్.పి. స్టేజ్ 2 ప్రాజక్ట్ పనుల వేగం చూసినట్లయితే, నత్తలు కూడా సిగ్గుపడుతున్నాయి.  ఇదిలా వుండగా, అక్కడ బాబ్లీ ప్రాజక్ట్ కూడా ప్రారంభమైనది.  దాని విషయమై మేము ఆందోళన చెందుతున్నాము.  1, 2 టిఎంసిల నీరు తగ్గుతుందని మొట్టమొదట భావించిన ఈ ప్రాజక్ట్, నిపుణులు చెబుతున్న వాస్తవ వివరాల ప్రకారంగా, కనీసంలో కనీసం 60, 70 టిఎంసిల నీటిని పీల్చేసే కెపాసిటి వుందట.

బాబ్లీ ప్రాజక్ట్ నిర్మాణం వల్ల ఎస్.ఆర్.ఎస్.పి. సామర్థ్యం సగానికి సగం తగ్గిపోతుందట.  మరి అటువంటి పరిస్థితులలో వరంగల్లు ఏమైపోవాలి, నల్గొండ ఏమైపోవాలి ? ఆ విషయాలను గురించి ప్రభుత్వం సవివరంగా చెప్పాలని కోరుతున్నాను.  సర్, మేము ఇంతకు ముందరే ఆందోళన చెందిన అంశం, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసులు.  రాజ్యాంగ సవరణల ద్వారా వారి హక్కులను కాపాడాలి.  గ్రామ సేవకులు చాలీ చాలని జీతభత్యాలతో రోడ్ల మీద పడుతున్నారు.  పి.జి. మెడికల్ సీట్ల విషయంలో కూడా ఒకటే చోట సెలక్షన్లను కేంద్రీకృతం చేయవద్దని డాక్టర్లు, విద్యార్థులు పోరాడుతున్నారు.  85 % లోకల్ కోటా, 15 % నాన్

లోకల్ కోటా వుండగా, లోకల్ కోటా దెబ్బ తింటోంది. ఆ నిబంధనలను స్టడీ చేయాలని, అవసరమైతే అమెండ్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మెదక్‌లో చెరకు రైతుల పరిస్థితి దారుణంగా వుంది. అస్యూర్డ్ షుగర్ కేన్ క్రషింగ్ జరగడం లేదు. వారి చెరకుకు కొనుగోలు లేక, సరియైన గిట్టుబాటు ధర లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత వారంలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వారికి ఒక్కొక్కరికి రు.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా చెరకు రైతులకు సపోర్ట్ ప్రైస్ లేక, అసూర్డ్ షుగర్ కేన్ క్రషింగ్ జరగకపోతే ఈ ఆత్మహత్యల పరంపర కొనసాగే ప్రమాదం వుంది. అట్లాగే చెరకు రవాణా ఖర్చును ప్రభుత్వమే భరించాలని, మరణించిన రైతులకు ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె.ఆర్. ఆమోస్ : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కంటే ముందుగా ఈ అవకాశం ఇచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. నేను 2, 3 విషయాలను గురించి ప్రస్తావిద్దామని అనుకుంటున్నాను కాబట్టి, అందుకు మరి కొంచం టైమ్ ఇవ్వాలని అధ్యక్షుల వారిని కోరుతున్నాను. ముఖ్యంగా టి.ఆర్.ఎస్. పార్టీ నుంచి ఆనరబుల్ మెంబర్‌గారు తెలంగాణా విషయం గురించి మాట్లాడుతూ, చిత్తశుద్ధి గురించి మాట్లాడారు. అసలు చిత్తశుద్ధి వుందీ అంటూ వుంటే, కాంగ్రెస్ పార్టీ వారికి తప్ప వేరే ఎవరికీ లేదని సవినయంగా మనవి చేస్తున్నాను. ఆ సమస్య ఎక్కడ వుందో, ఏ పరిస్థితులలో వుందో అందరికీ తెలిసిన విషయమే.

కాని దానిని ముందర పెట్టుకుని డవలప్‌మెంట్ ఆపాలని ఏ ప్రభుత్వం కాని, తెలంగాణా ప్రజలు కాని కోరుకోరు కాబట్టి తెలంగాణా డవలప్‌మెంట్ మీద ప్రభుత్వం కాన్‌సన్‌ట్రేట్ చేస్తోంది. ఈ డవలప్‌మెంట్‌ను ఏ పరిస్థితులలో చేస్తున్నారంటే, ఈ 3 సంవత్సరాలలో ఎంతైతే ఫండ్ అలొకేషన్ కావాలో, అంత కంటే ఎక్కువగా, అన్ని ప్రాంతాల కంటే ఈ ప్రాంతానికి ఎక్కువ చేసి, వేగవంతంగా చేయడానికి ప్రయత్నం చేస్తున్న తరుణంలో ప్రభుత్వాన్ని అభినందించాలి కాని ఏదో విధంగా విమర్శించే పద్ధతి బాగుండదు. ఇక్కడ ముఖ్యంగా రీజనినల్ బోర్డులను గురించి గవర్నరుగారి ప్రసంగంలో తెలియజేసారు. ఈ రీజినల్ బోర్డుల విషయాన్ని ఒకసారి చూస్తే, గతంలో కూడా రీజినల్ బోర్డులు కాన్‌స్టిట్యూవట్ అయ్యాయి. వాటిని సరియైన పద్ధతిలో నిర్వహించకుండా, వాటికి పవర్స్ ఇవ్వకుండా, ఫండ్స్ అలొకేట్ చేయకుండా వుండడం వల్ల ఆ రోజు అవి ఫెయిల్ అయ్యాయి. ఈ రోజు మళ్లీ రీజినల్ బోర్డులను ఏర్పాటు చేయబోతున్నారు. వాటికి పవర్స్ ఇచ్చి, డవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌ను తయారు చేసి, ప్రతి రీజినల్ బోర్డుకూ తగినట్లుగా ఫండ్స్ ఇస్తేనే అవి సమర్ధవంతంగా నడుస్తాయి కాని లేకపోతే మళ్లీ ఒకసారి మన మీద ఎక్స్‌పరిమెంట్ చేసి మునిగినట్లుగా వుంటుంది.

మ. 12.10

అందువల్ల సరైన పద్ధతిలో పనులు అలాట్ చేయడమే కాకుండా, పవర్స్ ఇవ్వడమే కాకుండా, నిధులు కూడా ఇవ్వాలి. ఇంతకు ముందు మాట్లాడిన సభ్యులు, జెంటిల్‌మెన్ అగ్రిమెంట్ గురించి చెప్పారు. తెలంగాణా ప్రజలు చాలా సాక్రిఫైసింగ్ పీపుల్. వారు ఏ సాక్రిఫైజ్ చేయడానికైనా సిద్ధంగా ముందుకు వస్తారు. జంటిల్‌మెన్ అగ్రిమెంట్ గురించి సభ్యులు చెప్పిన విధంగా, వాటిని యింప్లిమెంట్ చేయడానికి, చిత్తశుద్ధితో ఆనాడు ఉన్న ప్రభుత్వాలు కంకణం కట్టుకోలేదు. పరిస్థితులు అనుకూలంగా లేకుండేవి. 1978 ఆజిటేషన్

వచ్చిన తరువాత, తెలంగాణా ప్రజలు ఒప్పుకొని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న , ఆనాటి నాయకత్వం ఒప్పుకొని, జంటిల్‌మేన్ అగ్రిమెంట్‌ని కూడా మేము కాదనుకొని, ముల్కీ రూల్ వద్దనుకొని, రీజనల్ కమిటీలు కూడా వద్దనుకొని almost unconditional integration కొరుకు, తెలంగాణా ప్రజలు వచ్చారంటే, ఇంతకన్నా ఇంటిగ్రేటెడ్ స్టేట్‌లో ఉండాలనే ఆలోచన తెలంగాణా ప్రజలకు ఉందా, ఇంకేదైనా ఉందా అని అడుగుతున్నాను.

సిక్స్‌పాయింట్ ఫార్ములా విషయానికి వచ్చినప్పుడు, లోకల్ ఎంప్లాయిమెంట్ పై కాన్‌సెన్‌ట్రేషన్ జరిగినప్పుడు, ఆ సిక్స్‌పాయింట్ ఫార్ములాను సరిగా యింప్లిమెంట్ చేయలేదని, 610 జి.ఓ.ని తీసుకురావడం జరిగింది. ఆనాటి పరిస్థితుల్లో 53 వేల మంది నాన్ లోకల్స్ ఉన్నారంటే, ఈ 22 సంవత్సరాల్లో ఎంత మంది రిటైరైనారో అది కూడా తెలుసుకోవాలి. రిటైర్ అయిన వారిని వారి స్థానంలో ఇక్కడ లోకల్‌గా ఉన్న వారిని ఇవ్వాలనుకొంటున్నారా. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, రాజ శేఖరరెడ్డి గారు, సిక్స్ పాయింట్ పార్ములాను వంద శాతం యింప్లిమెంట్ చేస్తాను, లోకల్ రిక్రుట్‌మెంట్‌ని గౌరవిస్తాను, 610 జి.ఓ. యింప్లిమెంట్ చేస్తానని అనౌన్స్ చేయడం జరిగింది. ఇంతవరకు రిక్రుట్‌మెంట్ గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్‌కే పరిమితమై ఉన్నప్పుడు, ఆ రోజుల్లో 1975 సమయంలో సిక్స్ పాయింట్ ఫార్ములాలో కార్పోరేషన్స్, బోర్డ్స్ అప్పాయింట్స్ ఈ 6PF పరిధిలోకి రావన్నప్పుడు, మన ముఖ్యమంత్రి గారు ఆ పరిధిని కవర్ చేస్తుకొంటూ లోకల్‌బాడీస్‌లో, లోకల్ రిక్రుట్‌మెంట్ చేయడానికి, ప్రభుత్వం ముందుకు వస్తుందని మొన్ననే అనౌన్స్ చేశారు. ఇది చేయడం వల్ల, తెలంగాణా ప్రజలకు లోకల్ రిక్రూట్‌మెంట్‌లో బోర్డ్సులోనే కాకుండా, గవర్నమెంట్ సర్వీసెస్‌లో ఉంటుంది. దీనికి తగిన సూచనలు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దృష్టికి తీసుకు వెళ్ళి, ప్రెసిడెన్షియల్ ఆర్డర్‌ని సూటబుల్‌గా అమెండ్ చేస్తే, సరైన న్యాయం జరుగుతుంది. ప్రభుత్వ ఉద్యోగులు చాలా చిత్తశుద్ధితో రాష్ట్రంలో పనిచేస్తున్నారు. కొంత మంది కొన్ని తప్పులు చేస్తే చేస్తుండవచ్చు ఈ రోజు ఉన్న పరిస్థితుల్లో ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నది. వీటికి అనుగుణంగా వారిని 'రూల్స్‌కే ఫకీర్' అంటారు. దాని ప్రకారం నడిచే మనస్థత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఉంటుంది. కాబట్టి, ఆ రూల్స్‌ని సరైన పద్ధతిలో పెట్టాలి. ప్రాజెక్టులు, స్కీమ్స్ ప్రజల ఆకాంక్షలకు తగిన విధంగా రూల్స్‌ని మౌల్డ్ చేసుకోవాలి. ఉద్యోగస్థులకు తగిన విధంగా ట్రైనింగ్ ఇవ్వడం, ఓరియంటేషన్ చేయడం, అడ్మినిస్ట్రేటీవ్ రిఫామ్స్ కమీషన్, ప్రభుత్వం చొరవ తీసుకొని చేస్తే, ఈ రోజు ఉన్న పరిస్థితులకనుగుణంగా, లిబరలైజేషన్ ఆఫ్ మార్కెట్ ఎకానమి వచ్చిన తరువాత, ఏమి చేస్తే బాగుంటుంది అన్నది దృష్టిలో పెట్టుకొని, అడ్మినిస్ట్రేటీవ్ రిఫామ్స్ కమీషన్ తీసుకు వచ్చి, మనమేమి చేస్తే బాగుంటుందనేది, ఈ సంవత్సరంలోపు రిపోర్టు తయారు చేసి అడ్మినిస్ట్రేషన్ చేస్తే బాగుంటుంది.

కరప్షన్ అన్నది ముఖ్యమైన అంశం. డిసిప్లినరీ రూల్స్ ప్రకారం ఉద్యోగస్థులపై యాక్షన్ తీసుకోవాలంటే, ఎన్నో స్టేజస్‌లో వెళ్లాల్సి వస్తుంది. కోర్టు ఇన్‌వాల్వుమెంట్ ఉంటుంది. కాబట్టి ఎవరైతే తప్పు చేస్తారో , ప్రభుత్వానికి పనికి రారో, ప్రభుత్వాన్ని మోసం చేసి నష్టం చేసే పరిస్థితుల్లో ఏ గవర్నమెంట్ ఎంప్లాయి ఉన్నా, అటువంటి వారిని డిస్‌మిస్ చేయాల్సిందే. అటువంటి రూల్స్ మాడిఫై చేసి కరప్షన్‌ని కంట్రోల్ చేయాలి. ఈ రోజు భయం లేకుండా పోయిందని తెలియజేస్తున్నాను.

నేషనల్ లెవల్లో లా కమీషన్‌ని కాన్‌స్టిట్యూట్ చేశారు. వేరియస్ లా స్ గురించి వారు రిపోర్టు తీసుకొని, యాక్టులు, రూల్స్ ఇవన్నీ అబ్సలీట్ అయ్యాయో, వాటిని రిపీల్ చేయాలి. మన రాష్ట్రంలో terms of reference గురించి నేను చదివి వినిపిస్తాను:

To identify laws which are no longer needed and can be immediately repealed. To identify laws which are in harmony with the existing climate of economic liberalization, which needs no change. To identify laws which require changes or amendments and to make suggestions for the amendment. To consider in wider perspective the suggestions given by experts in various Ministries/Departments etc. To consider references made by Ministries/Departments in respect of legislation having bearing on working of more than one ministry. To suggest suitable measures for quick redressal of serious grievances. To recommend to Government,measures for bringing statute book up to date by repealing obsolete laws and enactments.

మన రాష్ట్రంలో కూడా ఎన్నో యాక్టుల విషయం, ఈ రోజు పరిస్థితులకు అనుగుణంగా లేకపోవడం వల్ల జుడీషియరీ, జస్టిస్ జరగడంలేదు. డిలే అవుతోంది. కరెక్టు మెజర్స్ చేయలేకపోతున్నారు. గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్స్ చాలా వరకు లీగల్ ప్రొసీజర్స్ సరిగా ఫాలో కాలేని పరిస్థితి డెవలప్ అయింది. లోకల్ లెవల్లో, డిపార్ట్‌మెంట్ లెవల్లో , లీగల్ ఎస్టాబ్లిష్‌మెంట్‌ని స్ట్రెంథెన్ చేయాలి. అడ్మినిస్ట్రేటివ్ లా కమీషన్‌ని స్టేట్ లెవల్లో లా కమీషన్ వేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

ఛైర్మన్ :- ముగించండి.

శ్రీ కె.ఆర్. ఆమోస్ :- అలాగే. తెలంగాణా ప్రాజెక్టులక విషయం చెప్పి ముగిస్తాను. ఇచ్చంపల్లి విషయంలో 1996వ సంవత్సరంలో 122 అడుగుల ఎత్తు డ్యామ్ హైట్ అన్నప్పుడు, దానిని నేషనల్ లెవల్లో నేషనల్ ప్రాజెక్టుగా డిక్లేర్ చేయాలని ప్రపోజ్ చేశారు. స్టేట్ ప్రాజెక్టుని, నేషనల్ ప్రాజెక్టుగా చేసి, దాన్ని డీలే చేసే మతలబుతో వారు చేశారని తెలియజేస్తున్నాను. ఆ రోజు మహారాష్ట్రా గవర్నమెంట్‌కానీయండి, మధ్య ప్రదేశ్ గవర్నమెంట్ కానీయండి 95 అడుగుల్లో డ్యామ్ కట్టుకొంటే అడ్డు పడమని అన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని పట్టించుకోలేదు. ఇరిగేషన్ మినిస్టర్ తెలంగాణా వారై ఉన్నా, దీనికి కొంచెం ప్రియారిటి ఇవ్వాలని మీ ద్వారా రెక్వెస్ట్ చేస్తున్నాను. 95 అడుగులకు కట్టడం వల్ల ఎక్కడా ముంపుకి గురికావు కాబట్టి , వెంటనే టేకప్ చేసి, ఫండ్స్ ఇచ్చి రెండు మూడు సంవత్సరాలలో పూర్తి చేయాలని కోరుతున్నాను.

హెల్త్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి, కల్తీ మందులను, స్పూరియస్ డ్రగ్స్‌ని రెగ్యులేట్ చేయడానికి డ్రగ్ డిపార్టుమెంట్ ఉండాలి. ఈ మధ్య డ్రగ్ ఇన్స్‌పెక్టర్స్ పోస్టులను ప్రైవేటైజ్ చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలిసింది. ఈ ప్రైవేటు, అవుట్ సోర్సింగ్ ద్వారా డ్రగ్ ఇన్స్‌పెక్టర్స్ నియమిస్తే, వారుచేయాల్సిన స్టాట్యుటరీ రెస్పాన్సిబిలిటీల నుండి వారు తప్పించుకొని అన్ని మెడికల్ షాప్స్‌లో స్పూరియస్ డ్రగ్స్, లేకపోతే డేట్ ఎక్స్‌పైర్డ్ డ్రగ్స్, మెడికల్ ఫెసిలిటీలు లేకుండా చేస్తే, 8 కోట్ల ప్రజల హెల్త్ ముఖ్యమా, లేక పోతే ఈ పద్ధతులు మార్చుకోవాలా అనే విషయం గురించి మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఛైర్మన్ :- ముగించండి.

శ్రీ కె.ఆర్. ఆమోస్ :- గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, వరల్డ్ బ్యాంకు ఫండ్స్ ప్రకారం 56 కోట్ల అలాట్ చేసిన విషయం ఉంది. ల్యాబొరెటరీలు చేయాల్సిన విషయం ఉంది. హైదరాబాద్, విజయవాడల్లో డ్రగ్

ల్యాబరెటరీలు చేయాల్సిన విషయం ఉంది. దానిని వెంటనే టేకప్ చేయాలి. పి.హెచ్.సి.ల్లో మెడికల్ ఫెసిలిటీల అది జోనల్ లెవల్లో అమల్లో ఉంటుంది.

మ. 12.20

దానిని కూడా స్ట్రెంగ్తెన్ చెయ్యాలి, దానిని ప్రైవేటైజ్ చెయ్యడం భావ్యం కాదు. అన్ని ప్రైవేటైజ్ చేస్తే ప్రభుత్వాలు ఎందుకని ప్రజలు అనుకుంటారు. అటువంటి పరిస్థితి రాకుండా, మనం క్యూరేటీవ్ మెజర్స్ కన్నా ప్రివెంటీవ్ మెజర్స్‌కు ఇంపార్టెన్స్ ఇవ్వాలని మనవి చేస్తున్నాను. విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు, హైదరాబాద్‌లో పి.హెచ్.సిలు ఉన్నాయి. వాటికి కావలసిన ఎక్విప్‌మెంట్, మెడిసిన్స్ అన్నీ ఇస్తే ప్రజలకు మంచి చేసిన వారమవుతాము. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI : Hon'ble Chairman, At the outset, I would like to compliment the Congress Government for fulfilling its promise to restore the Legislative Council, which was abolished by the previous Telugu Desam Party Government. The Indian Constitution provides for bicameral legislature at the Central level as well as in the States. Five major states, including Andhra Pradesh have bicameral legislature.

Our party- All India Majlis-e-Ittehaadul Muslimeen had opposed the abolition of the Legislative Council in 1985 by the then Telugu Desam Party Government. When the earlier Congress Government moved the resolution for revival of the Council in 1990, our party supported the move. Again, in 2004, when this Government moved the resolution for revival of the Council, our party again supported the move.

The Hon'ble Governor has referred to the hoary past and rich history of the Legislative Council, which was first constituted almost five decades ago in 1958, with Maadapaati Hanumantha Rao serving as its first Chairman. In 1960s, 1970s and early 1980s, the Council made its mark for its brainstorming sessions. Incidentally, I have the honour and privilege of being the first member on behalf of my party in this august House. I am thankful to our alliance partner, the Congress for supporting our party in the recent elections to the Council from the Assembly quota.

The present House is unique in many respects. Barring those few members elected to the Council who had earlier served in the House, the State Assembly or the Parliament, most other members here are first timers like me. This House has a fair blend of experienced and new members, members representing graduates, teachers, local bodies and various professions.

The Hon'ble Chairman Mr.A.Chakrapani brings rich and varied experience to this august House. Earlier, he was a Member of the Council and had a stint as its Deputy Chairman in the 1980s. A Post Graduate in Law and an eminent legislator, he has authored the book " Second Chamber of Legislature - a Must."

I congratulate Mr.Chakrapani and sincerely hope that under his dynamic chairmanship, this House will live up to the expectations of the people and set very healthy traditions in parliamentary democracy. I also hope that every Member, especially the first timers like me, would get ample opportunity from the Chair to participate in the debates in this august House. I hope to get encouragement from all the seniors here who have rich and varied experience in legislative matters.

The Hon'ble Governor has referred to the three pronged strategy formulated by this Government targeting simultaneous and even progress in the key sectors of agriculture and rural development, information technology and industries and social welfare. The Governor also referred to the comprehensive amendments made to the A.P. Assigned Lands (Prohibition of Transfer) Act providing for amnesty from prosecution to those who voluntarily come forward to surrender Government or assigned lands unlawfully held by them. I would like the Hon'ble Chief Minister to spell out the progress achieved so far in this regard.

A four point programme has also been unveiled to ensure that IT-driven investments are equitably distributed in the State, by encouraging the software companies to expand their operations to Tier-2 towns. Some progress was made in this regard with software and BPO units coming up in Visakhapatnam, but little headway has been made in other places like Warangal, Vijayawada, Kakinada and Tirupathi . There is urgent need to remove the bottlenecks in the way of spreading IT activity to Tier - 2 cities.

In the field of Higher Education, this Government has taken many initiatives. In the area of School Education, the Hon'ble Governor talked out the initiative to start 300 public schools under the public-private partnership mode to bridge the rural urban divide with regard to digital revolution and communication skills. I would like the Hon'ble Chief Minister to give more details on this scheme

The State Government has opened 134 Kasturba Gandhi Balika Vidyalayas in educationally backward mandals in the last two years. In the next academic year, 184 KGBV schools are proposed to be opened to promote girl child education. I request the Hon'ble Chief Minister to locate substantial number of KGBV schools in minority dominated areas as is stipulated under the central scheme.

The minorities account for 11 percent of the total population in the State. The State Government has stepped up the allocations for minorities welfare from Rs. 69 crores in 2006-2007 financial year to Rs. 123.67 crores in the next financial year 2007-2008. We are thankful to the Chief Minister that due to his concern for minorities, the Finance Minister has increased the allocations for minorities welfare. But the A.P. State Minorities Finance Corporation is bungling in the sanction of Scholarships and making disbursements with lot of delays, causing severe hardships to Muslim students from poorer sections. For instance, in Hyderabad district, most of the students are yet to receive their scholarships.

The AP Urdu Academy is disbursing scholarships to Urdu Medium students, developing infrastructural facilities in Urdu Medium schools and imparting vocational training in computer programming in Urdu apart from disbursing assistance to madarsas and undertaking the construction of Urdu ghar cum shadi khanas. The Academy should be entrusted the job of preparing and publishing text books for all the classes of Urdu medium from pre primary to post graduate level.

I would like to bring to the notice of this House the ineffective functioning of AP State Wakf Board. Almost 80 percent of the Wakf lands and properties are encroached upon by all and sundry. The AIMIM Party has been raising this issue inside and outside the State Legislature. There is an urgent need to take effective measures for reclaiming and resuming Wakf lands ad properties in illegal and unauthorized occupation by Government firms and private firms and for penalising the encroachers. The AP State Wakf Board continues to be 'headless'. The Wakf Board needs to be reconstituted immediately.

The State Government has declared Urdu as 2nd Official Language in 15 districts. But in actual implementation, the situation is very pathetic. Only 5 out of 15 District Minority Welfare Officers posts have been filled, and in other districts, additional charge has been given to non Urdu knowing personnel. They are not at all capable of serving the local muslims and Urdu speaking people. Our party has been demanding for long that a 2nd Official Language Commission be appointed for effective implementation of Urdu as the 2nd Official Language in 15 districts.

The Government is setting up 12 new hostels for minority students and establishing new residential coaching centres to train minority students for competitive exams. We would like to point out that the Hon'ble Chief Minister has promised 36 more hostels for the minority students. When will all these hostels and coaching centres be opened, I would like to know?

I would request the Hon'ble Chief Minister to spell out the achievements under Indiramma scheme in the Municipal Corporation of Hyderabad and adjoining Municipalities in Rangareddy district. The Hon'ble Governor has pointed out that the Government proposed to provide housing to all the eligible poor households by 2009. About 21 lakh more houses are to be constructed during this year. I hope the minorities will get their due in the Weaker Sections Housing Scheme and in the distribution of house sites.

I would like the Chief Minister to tell us about the number of beneficiaries from the minorities, especially Muslims under the Rajiv Yuva Shakti Scheme since its inception. There is an urgent need to create more employment and self-employment opportunities for the minority youth in the wake of higher unemployment rate among them compared to other sections of society. I would like to know from the Hon'ble Chief Minister as to how soon the proposed Regional Development Boards would be formed. At the end, I thank you for giving me this opportunity.
మ 12.30

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, గవర్నర్ ప్రసంగానికి సంబంధించిన ప్రతిలో రెండో పేజీలో ఒక వాక్యము వ్రాశారు, దాంట్లో – మేధావులు, సీనియర్ రాజకీయవేత్తలు వీళ్లందరూ ఏ రకమైన అగ్నిపరీక్షలు ఎదుర్కోవలసిన అవసరం లేకుండా ఈ శాసనపరిషత్‌కు ఎన్నిక కావడానికి అవకాశం కల్పించబడిందని రాశారు. ఇది వాస్తవానికి దూరంగా వుంది. ఉపాధ్యాయులు, పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగిన తీరును గమనిస్తే, అసెంబ్లీ ఎన్నికలలో డబ్బు ఎలా ఖర్చు పెట్టబడిందో అదే రకంగా కౌన్సిల్ ఎన్నికలలో కూడా ఖర్చు పెట్టిన సందర్భాలు ఎక్కువగా వున్నాయి. అందువల్ల గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పిన మాట వాస్తవానికి దగ్గరలో లేదనే విషయాన్ని సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : ఎక్స్‌పెండిచర్‌పై సీలింగ్ లేదు.

శ్రీ దాచూరి రామిరెడ్డి : సీలింగ్ లేదు, గవర్నర్ ప్రసంగంలో రాసిన పద్ధతిలో జరగలేదు. ఇష్టమొచ్చినట్లుగా డబ్బు చేయబడిందనే విషయాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. రెండో విషయం – 6 నుంచి 14 సంవత్సరాల మధ్య వయసు గల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను సమకూర్చే రాజ్యాంగబద్ధమైన బాధ్యతకు ప్రభుత్వం కట్టుబడి వుందని రాశారు. Right to Education Bill మన పార్లమెంటు నుంచి ఇక్కడికి వచ్చి చాలా రోజులైంది. దాన్ని మన అసెంబ్లీలో పెట్టి పాస్ చేయాలి. Right to Education Bill వస్తే గానీ పద్ధతి ప్రకారం 6 – 14 సంవత్సరాల మధ్య గల వయసు పిల్లలందరికీ విద్యను

అందించే అనేక పనులు పూర్తి కావలసి వుంది. ఆ బిల్లు ఎందుకనో ఇప్పటి వరకు శాసనసభ ఆమోదానికి రాలేదు. అందువల్ల మీద్వారా ప్రభుత్వాన్ని కోరేదేమంటే, Right to Education Bill ను ఖచ్చితంగా వచ్చే శాసనసభలోనైనా పెట్టాలి. దాంట్లో చాలా లోపాలున్నాయి, వాటిని చర్చించడానికి మేధావులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఎంఎల్సి లతో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఆ లోపాలను సరిజేసి ఆ బిల్లును పెట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే ప్రైవేటు భాగస్వామ్యంలో పబ్లిక్ స్కూల్స్ను ఏర్పాటు చేస్తామన్నారు. మన రాష్ట్రంలో ఇప్పుడు వచ్చిన ప్రధానమైన సమస్య ఏమంటే – పబ్లిక్ రంగంలో వున్న స్కూల్స్ రోజురోజుకు దిగజారిపోతున్నాయి, ప్రైవేటు సెక్టారులో వున్న స్కూల్స్ ఎక్కువ అవుతున్నాయి. దానికి ఇంగ్లీష్ మీడియంపై వున్న క్రేజీ కూడా ఒక ప్రధానమైన కారణంగా వుంది. ఆ క్రేజీని పెంచుకోవడానికి ప్రభుత్వ ఖర్చుతో ప్రైవేటు భాగస్వామ్యంలో స్కూల్స్ను ఏర్పాటు చేస్తే ఇంకొక పది సంవత్సరాలలో మొత్తం పబ్లిక్ స్కూల్స్ రద్దయ్యే పరిస్థితి ఏర్పడుతుంది. అందుకని ఈ ప్రతిపాదనను విరమించి, ప్రభుత్వ రంగంలో ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ను ప్రైమరీ లెవెల్ వరకు పెట్టకుండా ఉండాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ముఖ్యమైన కొన్ని సమస్యల మీద ఉదయం నుంచీ మనమందరమూ మాట్లాడుతూ ఆందోళన వ్యక్తం చేశాం . ఉపాధ్యాయులు స్పాట్ వ్యాల్యుయేషన్ బహిష్కరించి బయట ఆందోళన చేస్తున్నారు. అందులో ఒక చిన్న సమస్య వుంది. 1981 లో పంచాయతీరాజ్ టీచర్స్ సర్వీసులను ఏకీకృతం చేశారు, మేము అడగకుండానే ఆవిధంగా చేశారు. ఎక్కడ కూడా పంచాయతీరాజ్ టీచర్స్గానీ, యూనియన్లు గానీ అడగలేదు, ప్రభుత్వం తనంతట తానుగా సర్వీసులను ఏకీకృతం చేయడం జరిగింది. 1981 నుంచి ఇప్పటి వరకు 25 సంవత్సరాలు గడచినా ఆ సమస్య పరిష్కారం కాలేదంటె అందులో ప్రభుత్వ వైఫల్యం పూర్తిగా వుంది. ఈవిషయానికి సంబంధించి హైకోర్టు, సుప్రీంకోర్టులు ఒక మాట చెప్పడం జరిగింది. కేవలం మీరు చట్టం చేసుకుంటే చెల్లదు, దానికి రాష్ట్రపతి ఆమోదం తీసుకోండని మాత్రమే వారు చెప్పారు. లోకల్ కేడర్ చేసి ప్రతిపాదనను సక్రమంగా రాష్ట్రపతికి పంపిస్తే సమస్య పరిష్కారం అవుతుంది.

(ఈదశలో సభలో సెల్ఫోన్ మ్రోగింది)

మిస్టర్ ఛైర్మన్ : దయచేసి ఎవ్వరూ సెల్ఫోన్లు సభలోకి తీసుకరావద్దు .

శ్రీ దాచూరి రామిరెడ్డి : ప్రభుత్వం ఆవిధంగా రాష్ట్రపతికి పంపిస్తే చాలా తేలిగ్గా సమస్య పరిష్కారం అవుతుంది. అయితే ఆ పని చేయకుండా మామూలుగా జీ.ఓ.లు, హైకోర్టు చుట్టూ తిరుగుతూ విషయాన్ని ప్రక్కదారి పట్టించడం వల్ల మూడు సంవత్సరాల నుంచి పరిస్థితి చాలా గందరగోళంగా తయారైంది. దాని వల్ల ప్రమోషన్స్ ఆగిపోయాయి, రిక్రూట్మెంట్లు ఆగిపోయాయి. కావున ప్రభుత్వం ఇప్పటికైనా తగిన వారితో దీనిపై చర్చించి రాష్ట్రపతికి సరైన ప్రతిపాదనలు పంపి, 1985లో చేసిన చట్టాన్ని అమలుచేసి, ఉమ్మడి సర్వీసు చట్టాన్ని కంటిన్యూ చేయాలని కోరుతున్నాను.

ఉపాధ్యాయులకు అప్రెంటిస్షిప్ అంటూ ఒక వ్యవస్థను 1994 లో ఏర్పాటు చేశారు. ఏ డిపార్టుమెంటులో కూడా అప్రెంటిస్షిప్ లేదు. అప్రెంటిస్షిప్ అంటే పూర్తిగా క్వాలిఫై కాని వారికి ట్రెయినింగ్ ఇచ్చే వ్యవస్థను అంప్రెటిస్షిప్ అంటారు. ఉపాధ్యాయులు fully గా క్వాలిఫై అయి, డిఎస్సిలో సెలెక్ట్ అయి

వస్తే, వారికి అప్రెంటిస్‌షిప్ అని పేరు పెట్టి కేవలం రెండు సంవత్సరాలు వారి జీతాలు కోసేయడానికి మాత్రమే ఉపయోగపడే పద్ధతుల్లో 1994 సంవత్సరంలో ఈ వ్యవస్థను పెట్టారు. అప్పుడు వారికి ఏమి హామీ ఇచ్చారంటే – ఈ రెండు సంవత్సరాలు చేసిన తర్వాత జాయినింగ్ డేట్ నుంచి ప్రొబేషన్ డిక్లేర్ చేసి అన్ని సౌకర్యాలు కల్పిస్తూ ఆనాడు జారీ చేసిన జీఓలో పేర్కొనడం జరిగింది. కాని దాన్ని ట్విస్ట్ చేస్తూ, రెండు సంవత్సరాలు పూర్తి అయినా ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా ఆటోమేటిక్ అడ్వాన్స్ ఇంక్రిమెంట్లను కన్సిడర్ చేయకుండా ఇబ్బంది పెడుతున్నారు. అదే ఈరోజు స్పాట్ వ్యాల్యుయేషన్ బహిష్కరణకు ప్రధాన కారణమైంది. అందువల్ల ప్రభుత్వం దాన్ని సీరియస్‌గా చర్చించి పరిష్కరించాలని కోరుతున్నాను.

ఇకపోతే డిపెప్ కుంభకోణం మీద చాలా మంది మాట్లాడాల్సిన పరిస్థితి వుంది. అయితే ఒక్క పాయింట్ మాత్రం తీసుకుంటే – అసలు మన ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు కు సమాంతరంగా ఈ డిపెప్ ను ఏర్పాటు చేయడమమే ఈ కుంభకోణాలకు మూల కారణం . అసల డిపెప్‌కు సర్వశిక్షా అభయాన్ డిపార్టుమెంటులో ఎకౌంట్ బుక్కే లేదు. ఈరోజు వరకు ఏ హెడ్ క్రింద ఎంత సొమ్ము వచ్చింది , ఎంత ఖర్చు అయిందో ఎవ్వరికీ తెలియదు. డిపెప్ ఖర్చుతో అనేక మంది అధికారులు కార్లను కూరగాయలు తేవడానికి ఉపయోగించుకుంటున్నారు. డిపెప్‌లో రూపాయి వస్తే, యాభై, వంద రూపాయలు ఖర్చు పెడుతూ, విపరీతంగా దుర్వినియోగం చేయడం జరుగుతోంది. అసలు ఈ డిపెప్ సిస్టంను, ఎస్ఎస్ఏ ను సమగ్రంగా పరిశీలించి దాన్ని సరైన పద్ధతిలో ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, ఇరిగేషన్‌కు సంబంధించి మా గ్రామానికి సంబంధించి ఒక అంశం వుంది. ప్రకాశం జిల్లాలో పాలేరు, బిట్రగుంట మీడియం ఇరిగేషన్ క్రింద 60 ఏళ్ల నాడు కట్టిన ప్రాజెక్టు వుంది. దీనికి 20 కిలోమీటర్ల ఎగువన సంగమేశ్వరం దగ్గర ఒక రిజర్వాయర్ కడుతున్నారు. ఆ రిజర్వాయర్ కడితే మాకు గతం నుంచి మాకు ఉపయోగపడుతున్న ఈ రిజర్వాయర్ ఎండిపోతుంది. సంగమేశ్వరం రిజర్వాయర్ మీద కోర్టులో కేసు వేస్తే లోయర్ స్లూయిస్ కడతామని కోర్టులో చెప్పారు గానీ ఇప్పటి వరకు దానికి సంబంధించిన జీఓ ను అమెండ్ చేయకుండా టెండర్లు పిలిచారు. సంగమేశ్వరం రిజర్వాయర్‌కు సంబంధించిన జీ.ఓ. 33ఏదైతే వుందో దాన్ని అమెండ్ చేసి లోయర్ స్లూయిస్ ఏర్పాటు చేసి లోయర్ రైపేరియన్ రైట్స్‌ను కాపాడడానికి ఏర్పాట్లు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, విద్యా రంగం బాగుపడాలంటే రెండు ముఖ్యమైన చర్యలు తీసుకోవాలి. హైస్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నారు గాని వాటికి వాచ్‌మెన్లు లేరు. వాచ్‌మెన్లు లేకుండా స్కూల్స్‌ను అప్‌గ్రేడ్ చేస్తే ఉపయోగం లేదు, అక్కడ దొంగతనాలు జరుగుతున్నాయి, ఒక్క వస్తువుకు కూడా భద్రత లేదు. కంప్యూటర్స్ ఇస్తున్నారు, కరెంటు లేదు. కరెంటు లేకుండా కంప్యూటర్స్, టివిలు ఇస్తే ఏమి ఉపయోగం? ఏదైనా ఒక పని చేస్తే, ఒక సంస్కరణ తీసుకొస్తే అది సక్రమంగా ఉండాలే తప్ప డబ్బు లేదనే సాకుతో, అరకొరగా సంస్కరణలు చేయకూడదు. తక్షణమే రాష్ట్రంలోని అన్ని హైస్కూల్స్‌కు వాచ్‌మెన్లను నియమించాలి. కంప్యూటర్స్, టివిలున్న స్కూల్స్‌కు వెంటనే విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరుతూ, స్టాఫ్ ప్యాటర్న్ ప్రకారం అన్ని స్కూల్స్‌కు స్టాఫ్‌ను మంజూరు చేయాలి. బిఇడి చేసిన వారు సెకండరీ గ్రేడ్ టీచర్స్‌గా పని చేస్తున్నారు. తక్షణమే ఈ విద్యా సంవత్సరంలో నియామకాలు చేపట్టాలి.

బడి దినాలు జరగకుండా ప్రభుత్వం చాలా అడ్డంకులు సృష్టిస్తోంది. బడి దినాలలో టీచర్స్‌కు ట్రెయినింగ్ క్లాసులు పెడుతున్నారు. అసలు టీచర్స్‌కు ట్రెయినింగ్ ఏమిటండీ? వాళ్లు ఆల్‌రెడీ ట్రెయినింగ్ అయి వచ్చిన వాళ్లు . కేవలం డబ్బు ఖర్చు పెట్టాలనే చిన్న సాకుతో 20 రోజులు, 40 రోజులు స్కూల్ వర్కింగ్ డేస్‌ను లాస్ చేస్తున్నారు. కాబట్టి ఏట్రెయినింగ్‌గైనా పెట్టాలనుకుంటే ఒక్క సమ్మర్‌లో పెట్టాలే తప్ప బడి ప్రారంభమైన నాటినుంచి చివరి వరకు ఏ రకమైన ట్రెయినింగ్ ఇవ్వకూడదు. టీచర్స్‌కు ఇతర డ్యూటీస్ లేకుండా 200 రోజులు పని చేసే విధంగా చేసి ఈ పాఠశాలల మీద నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని నేను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మ.12.40

శ్రీ పి.వి. రంగారావు: అధ్యక్షా, 1958లో ప్రారంభమైన శాసన మండలికి మొదటి అధ్యక్షుడు మాడపాటి హనుమంతరావుగారు. ఎన్నో మధురమైన స్మృతులతో, ఎంతోమంది పెద్దల పరిచయాలతో, అనుబంధంతో పెనవేసుకున్న ఆలోచనలతో ఈరోజు ఇక్కడ అడుగుపెట్టటం జరిగింది. ఈ శాసనమండలికి అధ్యక్షులైన ప్రతివారు నాకు ప్రత్యేకంగా, వ్యక్తిగతంగా తెలిసినవారే కాకుండా ఆప్యాయతను, అనుబంధాన్ని కురిపించినవారు. దుష్ట చతుష్టయం అనే పదం మీకు తెలుసు. కాని ఆ రోజుల్లో శిష్ట చతుష్టయం అనే పదం నలుగురు ఉండేవారు. మండలి కృష్ణారావు, డాక్టర్ చక్రపాణిగారు, నేను, శర్మగారు. ఈ శిష్ట చతుష్టయంద్వారా కాంగ్రెస్‌పార్టీ అధికారంలో లేనప్పుడు అనేకమంది పెద్దలతో కలసి పనిచేశాము. అందులో ఒకరైన చక్రపాణిగారు మండలికి ఏకగ్రీవంగా ఛైర్మన్‌గా ఎన్నిక కావటం చాలా ఆనందకరమైన విషయంగా భావిస్తున్నాను. ఇక్కడకు వచ్చినవారు జీవితంలో అనేక శ్రమలకు ఓర్చి, విజయాలను, అపజయాలను సమంగా చూసిన స్థితప్రజ్ఞులు ఇక్కడకు వచ్చారు. ప్రతి శాసనమండలి సభ్యుని వెనుక ఒక గొప్ప చరిత్ర, జీవితానుభవం ఉన్నదని నేను భావిస్తున్నాను. మా నాగేశ్వరరావుగారిని చూస్తే జాన్ మిల్టన్ నాకు జ్ఞాపకం వస్తారు. ఆయన ఆంగ్లంలో మహాకవి. ఆయనకు మధ్యలో అంధత్వం వచ్చింది. ఆయన కళ్లు ఉన్నప్పుడు Paradise Lost అని వ్రాశారు. ఆయనకు కళ్లు పోయిన తరువాత Paradise Regained అని వ్రాశారు. అలాగే మా చుక్కా రామయ్యగారిని చూస్తే అలనాటి వావిలాల గోపాలకృష్ణయ్యగారు జ్ఞాపకం వస్తారు. వారివిధంగానే వీరు కూడా మామూలు ఖద్దరు ధరించి జీవిత యానాన్ని కొనసాగిస్తూ ఐ.ఐ.టి. రామయ్యగారుగా రాష్ట్రంలో బాగా ప్రాచుర్యంలోకి వచ్చారు. ఇలా శాసనమండలిలో ఉన్న ప్రతి వ్యక్తి వెనుక ఒక మంచి చరిత్ర, జీవిత అనుభవం ఎన్నో నిండి ఉన్నాయి. ఇది నేను మొట్టమొదటిసారి చేస్తున్న ప్రసంగం కాబట్టి కొద్దిగా వివరాల్లోకి వెళితే తప్పులేదని భావించి కాస్త స్మృతిపథంలోకి వెళ్లి రెండు మాటలు మాట్లాడతాను.

మిస్టర్ ఛైర్మన్: టైమ్.

శ్రీ పి.వి. రంగారావు: నాకు ఎంత టైమ్ ఇస్తారో చెబితే మీ ఆదేశాన్ని శిరసావహిస్తాను.

మిస్టర్ ఛైర్మన్: 5 నిమిషాలు.

శ్రీ పి. వి. రంగారావు: చాలా అన్యాయం. ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసేతర ప్రభుత్వాలలో ఉన్న లోపాలను సరిదిద్ది, మనకు ఇచ్చిన లోపాల వారసత్వ సంపద అంటారో, బాధ్యతలు అంటారో, బరువులు అంటారో,

వాటినుండి బయటపడి ప్రగతిపథంవైపు మన రాష్ట్రం ముందుకువెళుతుంది. మేథో మదన సదస్సులో నేను చెప్పినట్లు మన ముఖ్యమంత్రిగారు 1600 కిలోమీటర్లు నడచి తనదైన శైలితో ముద్రవేసి, ఎవరో అయాచితంగా ఇచ్చిన ముఖ్యమంత్రి పదవి కాకుండా, తనకు తానుగా స్వయంగా తెచ్చుకున్న ముఖ్యమంత్రి పదవిని అధిరోహించారు. ముఖ్దూం మొహియుద్దీన్ చాలా గొప్ప ఉర్దూ కవి. ఆయన ఎప్పుడూ అనేవారు.

مجھے مقام نہ دو، میں مقام بنا لوں گا
میں اپنے فن کی بلندی سے کام لے لوں گا
مجھے مقام نہ دو، میں مقام بنا لوں گا

దీని అర్థం ఏమంటే మీరు నాకు అయాచితంగా దానం ఇవ్వవలసిన అవసరంలేదు, నా కృషివల్ల, పట్టుదలవల్ల, శక్తిసామర్థ్యాలవల్ల నేను నా చరిత్రను, స్థానాన్ని పదిలపరచుకుంటానని చెప్పారు.

గతంలో పి.బి. రాఘవాచార్యులుగారు ఉండేవారు. ఆయన 18 సంవత్సరాలు ఇక్కడ శాసనమండలిలో సభ్యునిగా ఉన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో విశ్వవిద్యాలయంలో నాతోపాటు సిండికేట్ మెంబర్‌గా ఎలక్ట్ అయ్యారు. నామినేట్ చేయబడలేదు, ఎలక్ట్ అయ్యారు. రాష్ట్రప్రభుత్వం రూపొందించిన గవర్నర్ ప్రసంగాన్ని గవర్నర్ గారు చాలా ఓపికతో చదివారు. ఇందులో సమగ్రమైన అభివృద్ధికి ప్రణాళికలు చాలా చక్కగా ఉన్నాయి. బహుశ: భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఏ ప్రభుత్వం తీసుకోని విధంగా సంస్కరణలు తీసుకొని మన రాష్ట్రం ముందుకు వెళ్తుంది. ఒకప్పుడు వెస్ట్‌బెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్న జ్యోతిబసు గారు ఈ రాష్ట్రంలో కోటి యాభై లక్షల మంది విద్యార్థులకు సంవత్సరానికి పదిహేను వేల కోట్ల రూపాయలతో ఉచితంగా పుస్తకాలు ఇస్తున్నామని నేను చెబితే బహుశ: కమ్యూనిస్ట్ ప్రభుత్వాలు కూడా చేయలేని పనిని ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరుగుతుందని ప్రశంసించారు. భూసంస్కరణల బిల్లు 1973లో తీసుకొచ్చే 15 రోజుల ముందు మా నాన్న గారు మాకు తరతరాలుగా వస్తున్న 960 ఎకరాల భూమిని ప్రభుత్వానికి అప్పగించి ఒక కొత్త ఒరవడిని రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా కొనసాగించారు. ఆ పద్ధతికి కొనసాగింపుగా, ఆ ఆదర్శంలో నడిచే విధంగా మా ముఖ్యమంత్రి గారు ల్యాండ్ అసైన్‌మెంట్ బిల్ తీసుకురావడానికి ముందే తనుకున్న 1300 ఎకరాల భూమిని సరండర్ చేసి ఒక ఆదర్శం సృష్టించారు. మనలో విచిత్రం ఏమిటంటే, ఎవరైనా ఎవరినైనా ప్రశంసిస్తే అది పొగడ్త అనుకుంటారు, విమర్శిస్తే అది తిట్టు అనుకుంటారు. ప్రశంస ప్రశంసే గాని పొగడ్త కాదు. పొగడ్త అగడ్త వంటిది. అగడ్తలో పడితే పెద్ద పెద్ద మొసళ్లు, తిమింగళాలు ఉంటాయి. దాని నుండి బయటకు రావడం కష్టం. విమర్శించే హక్కు మనం ఉపయోగించుకున్నప్పుడు ప్రశంసించే సాహసం కూడా చెయ్యాలని భావిస్తున్నాను.

ఆరోగ్య శ్రీ పథకం చాలా చక్కటి పథకం. గ్రామాలలో 434 అంబులెన్సులు ప్రారంభించి గ్రామాలలో అవసరం ఉన్న ప్రతి వ్యక్తికీ, ప్రమాదంలో ఉన్న వ్యక్తికీ, అనారోగ్యంతో గర్భిణీ స్త్రీకి, ప్రసవానికి దగ్గరగా ఉన్నవారిని తీసుకెళ్లే విధంగా అంబులెన్సును ఉపయోగించడం చాలా మంచి పద్ధతి. అలాగే, లక్షా యాభై వేల రూపాయలు బీమా పథకం మూడు జిల్లాలలో ప్రారంభించారు. ప్రాణహిత వంటి మంచి ప్రాజెక్టు పూర్తయితే దాదాపు మూడు, నాలుగు తెలంగాణా జిల్లాలలో ఉన్న అనేక లక్షల ఎకరాలు చక్కగా శస్యశ్యామలం అవుతాయి. ఇలాంటి

ప్రగతి పథం వైపు నడుస్తున్న ప్రభుత్వాన్ని మనం చక్కగా ప్రశంసించాలి. నేను కొన్ని సలహాలు ఇవ్వదలిచాను. మహాత్మా గాంధి చెప్పేవాడు. అవసరంలో ఉన్న ప్రతి పేదవాడి కన్నీరు తుడవగలిగిన ప్రభుత్వాలు మాత్రమే ప్రజల మన్నన పొందుతాయి. మనకు ఇంకో రెండు సంవత్సరాలలో ఎన్నికలు రాబోతున్నాయి. ఇంత గొప్ప ఆదర్శం అనిపించిన ప్రజలకు ఇంకా ఉపయోగపడవలసిన అవసరం ఉంది. వారికి ఈ పథకాలను మరింత దగ్గరగా తీసుకురావలసిన అవసరం ఉందని భావిస్తున్నాను.

మ.12.50

నా వుద్దేశంలో ప్రజా ప్రభుత్వాలు ప్రజల మన్ననలు పొందాలంటే రెండే మార్గాలున్నాయి. ఒకటి – మనం ఎయిర్ కండిషన్డ్ గదుల్లో కూర్చుని ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తిద్దామా? రెండు – ప్రజల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను గురించి అడిగి తెలుసుకొని పరిష్కారం చేద్దామా? నా వుద్దేశంలో అత్యుత్తమ పద్ధతి ప్రజల దగ్గరకు వెళ్లి, వారి అవసరాలను గురించి సర్వే చేసి , వారి సమస్యలను గుర్తించి ఆ సమస్యను పరిష్కరించడం అని నేను భావిస్తున్నాను. ప్రతిరోజు ఏదో ఒకరకమైన ఆందోళన జరుగుతున్నది. దాని వెనకాల వున్నది అసంతృప్తి. ఆ అసంతృప్తికి కారణం సమస్యలు. మనకు అనేక సమస్యలు వున్నాయి. అందులోకొన్నింటిని ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా పరిష్కరించే అవకాశం వుంది. ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయనక్కరలేదు. మొన్న మన ఉపాధ్యాయ మిత్రుల సభలోచెప్పాను. 4 లక్షల మంది ఉపాధ్యాయులు అలాగే 18 వేలమంది ప్రధానోపాధ్యాయులు గత 40 సంవత్సరాల కాలంగా గజిటెడ్ హోదా కావాలని అడుగుతున్నారు. దీనికి రూపాయి ఖర్చు చేయవలసిన అవసరం లేదు. గత 40 సంవత్సరాలుగా ఆసమస్య పెండింగ్‌లో వుంది. నాకు చాలా ఆశ్చర్యం వేసింది. ఒక్క రూపాయి ఖర్చు చేయవలసిన అవసరం లేకుండా ప్రప్రథమంగా ప్రధానోపాధ్యాయుల మీటింగ్ ఏర్పాటు చేసి 15 నిముషాల్లో ' మీరు ఈ రోజు నుండి గజిటెడ్ హోదా కలిగి వుంటారు ' అని చెప్పవచ్చు. దీనివల్ల ప్రధానోపాధ్యాయులు తమ విద్యార్థులు యితరుల దగ్గరకు వెళ్లకుండా తామే గజిటెడ్ సంతకం పెట్టగలుగుతారు. కొన్ని విచిత్రమైన రూల్స్‌వుంటాయి ప్రభుత్వంలో. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఆ రూల్స్ మాత్రం మారవు. ఉపాధ్యాయులకు ఒక రూల్ వుండేది. వారికి 20 సంవత్సరాల సర్వీస్ వుంటే తప్ప మెడికల్ రియంబర్స్‌మెంట్ రాదట. హార్ట్ ఎటాక్ మరో 20 సంవత్సరాల వరకు మీకు రాను అని వ్రాసి యిస్తుందా? అలాగే కిడ్నీల జబ్బు మరొక 20 సంవత్సరాల వరకు మీకు రాదు అని కిడ్నీలు హామీ యిస్తాయా? ఆ రకంగా జబ్బులు హామీ యివ్వనప్పుడు ఈప్రభుత్వంలో వున్న విచిత్రమైన రూల్స్‌ను ఎందుకు సడలించకూడదు? కొన్ని లక్షలమంది ఉపాధ్యాయులకు, కోటిన్నర మంది విద్యార్థులకు ఉపయోగపడే అనేక సమస్యలకు సంబంధించి ఆర్థికపరంగా కాకుండా పరిష్కారం చేసే అవకాశం వుంది. మన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో ఆదర్శంగా ముందుకు పోతున్నాయి. మన రాష్ట్రానికి మంచి రోజులు వస్తున్నాయని నేను ఆశిస్తున్నాను. మన రాష్ట్రంలో మరిన్ని మంచి పథకాలను పెట్టాలి. ఈ పథకాల వల్ల చేకూరే ఫలితాలు దక్షతగల వారికే కాకుండా సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి వెడితే , ప్రభుత్వ సహాయం వారికి చేరగలుగుతే ప్రజల మన్ననలను శాశ్వతంగా పొందగలరని నేను భావిస్తున్నాను. ఛైర్మన్‌గారు ఎంతో ప్రేమాభిమానాలతో నాకు ఈ అవకాశం యిచ్చినందుకు వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, మరొకసారి వారికి శుభాభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి:(మెదక్, నిజమాబాద్, అదిలాబాద్ అండ్ కరీంనగర్) అధ్యక్షా, పెద్దలు చాలా విషయాలు చెప్పడం జరిగింది . రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం కౌన్సిల్ రావడం కోసం చాలా కష్టపడి తీసుకువచ్చినందువల్ల ఈ హౌస్‌లో మా అందరికీ అవకాశం దొరికింది . కాంగ్రెస్ ప్రభుత్వానికి నా హృ

దయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ' ఆరోగ్యశ్రీ ' పథకాన్ని మూడు జిల్లాలలో ప్రవేశపెట్టారు. ఆపథకాన్ని అన్ని జిల్లాలకు వర్తింపజేస్తే బాగుంటుంది . ఉపాధ్యాయులకు సంబంధించి ఎయిడెడ్ స్కూల్స్ ఉపాధ్యాయులకు మెడికల్ రియంబర్స్‌మెంట్ లేదు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు త ఆ సౌకర్యం వున్నప్పుడు, ఎయిడెడ్ స్కూల్స్ ఉపాధ్యాయులకు లేకపోవడం మంచి విధానం కాదు. అందరూ స్కూల్స్‌లో పని చేసేవారే. ఎయిడెడ్ స్కూల్స్‌కు నూటికి నూరు శాతం ఎయిడ్ యిస్తున్నప్పుడు మెడికల్ రియంబర్స్‌మెంట్ కూడా యిస్తే బాగుంటుందనేది నా సూచన. రెండు, ఏకీకృత సర్వీస్ రూల్స్ లేకపోవడం వల్ల నాలుగు లక్షల మంది ఉపాధ్యాయులు, ఒక కోటి 31 లక్షమంది విద్యార్థులు చాలా యిబ్బందులుపడుతున్నారు. ముఖ్యంగా మన రాష్ట్రంలో , కేంద్రంలో కాంగ్రెస్ గవర్నమెంట్ వుంది. ఆ విధంగా లేనప్పుడు కూడా 20 రోజుల్లో ప్రెసిడెంట్స్ రూల్‌కి కూడా మూడు సార్లు ఎమెండ్‌మెంట్ వచ్చింది. మా దురదృష్టం ఏమిటో టీచర్స్‌కు సంబంధించి మాత్రం ఎమెండ్‌మెంట్ రావడం లేదు. రాష్ట్రపతి టేబుల్ దగ్గరకు రాకపోవడం దురదృష్టకరం . ఇప్పటికైనా ప్రభుత్వం త్వరగా తీసుకువస్తే బాగుంటుంది . టీచర్స్ పోస్టులు చాలావరకు ఖాళీగా వున్నాయి . అధ్యక్షా, తెలుస్తే మీరు కూడా ఆశ్చర్యపోతారు. 14 ఆగస్టు నుండి 500 మంది గజిటెడ్ హెడ్‌మాస్టర్స్ పోస్టులు ఖాళీగా వుంటే అట్లాగే నడుపుతున్నారు. 200 మంది యన్‌జీవోలతో మండలాలు నడుపుతున్నారు. 20 వేల సెకండరీ గ్రేడ్ టీచర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి. 10 వేల స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా వున్నాయి. జూనియర్ కాలేజెస్ ఎంతో అధ్వాన్నంగా వున్నాయి. 8 వేల జూనియర్ లెక్చరర్స్‌కు గాను 4 వేల జూనియర్ లెక్చరర్స్ పోస్టులు ఖాళీగా వున్నాయి. డిగ్రీ కాలేజ్ లెక్చరర్స్ పోస్టులు, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్స్‌పోస్టులు భర్తీ కావడం లేదు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మరియు మరియు హైయ్యర్ ఎడ్యుకేషన్ యిన్‌ఛార్జ్‌ల మయం అయిపోయింది. టీచర్స్, లెక్చరర్స్ లేనప్పుడు పేరెంట్ రిక్షా తొక్కేవాడు అయినా తన పిల్లలను కాన్వెంట్‌లో వేయడానికే మొగ్గుచూపుతాడు.సర్కారు బడిలో ఉపాధ్యాయులు లేకపోవడం అత్యంత బాధాకరం . తక్షణమే ఉపాధ్యాయులను భర్తీ చేయడం అత్యంత అవసరం అనే విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. అంతే కాకుండా గవర్నర్‌గారి ప్రసంగంలో 300 స్కూల్స్ ప్రభుత్వ,, ప్రైవేటు భాగస్వామ్యంతో కాన్సెప్ట్ స్కూల్స్‌గా వస్తాయని చెప్పారు. దానికి మేము వ్యతిరేకం కాదు. ప్రభుత్వం యిన్ని లక్షల కోట్ల రూపాయలు పెట్టబడి పెడుతున్నప్పుడు ప్రైవేట్ వారి భాగస్వామ్యంతో పెట్టడం వల్ల ప్రభుత్వానిక అపప్రథ రావడం తప్ప మంచి జరగదు. ప్రభుత్వం, ప్రైవేటు వారు కలిపి చేస్తే విద్య ప్రైవేటు పరం అవుతుంది. ప్రాథమిక పాఠశాలల ద్వారా , జిల్లా పరిషత్‌పాఠశాలల ద్వారా లభించేవిద్య కూడా విద్యార్థులకు లభించదు. అందువల్ల తక్షణమే కాన్సెప్ట్‌స్కూల్స్‌కు సంబంధించి ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యాన్ని ఉపసంహరించుకోవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. తక్కువ సమయంలో ఎక్కువ మాట్లాడే ప్రయత్నం చేస్తున్నాను. ఒక్కొక్కరికి 30 నిముషాలు, 50 నిముషాలు యిచ్చి మాకు తక్కువ సమయం యిస్తున్నారు.

చైర్మన్: మీరు రెండు నిముషాల్లో చెప్పగలరు.

శ్రీ బి. మోహన్ రెడ్డి: అప్రెంటిస్ టీచర్స్‌కు సంబంధించి ఎంఎ, బియిడి వున్న క్వాలిఫైడ్ టీచర్స్‌ను ఎపాయింట్ చేసి, అప్రెంటిస్ పేరు పెట్టడం వల్ల వారికి అన్యాయం జరుగుతోంది. కాబట్టి వారికి ఈరోజు నోషనల్ యింక్రిమెంట్స్ కావాలనే వుద్దేశంతో స్పాట్ వ్యాల్యుయేషన్‌ను బాయ్‌కాట్ చేశారు. వారు అన్యాయం అవుతున్నారు. వారికి కావలసిన అర్హత వుండి, కావలసిన పోస్టులు వుండి వారికి తక్కువ జీతం యివ్వడం బాధాకరం . 2002 – 03 డియస్‌సి ఉపాధ్యాయులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్స్ అంటున్నారు. నువ్వు ఎక్కడైనా ప్రైవేటుగా చదువు, ఉద్యోగం చెయ్యి, కానీ ప్రభుత్వం లోకి వస్తే పెన్షన్ వుండదు అనే విధానం సృ

ష్టించారు. మా జీతంలో 5 శాతం కట్‌చేసి మాకు పెన్షన్ యిచ్చే విధానం సరియైన విధానం కాదు. ఖచ్చితంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయవలసిన అవసరం వుంది. మరొక విషయం, గత 20 ఏళ్లుగా టీచర్స్‌ను జూన్ నెలలో ఎపాయింట్ చేసుకొని ఏప్రిల్‌లోఊస్ట్ చేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా ఆ విధానం కొనసాగుతోంది. ఒకేషనల్ టీచర్స్‌కు సంబంధించి రెగ్యులేషన్ జరగడం లేదు. వారి సేవలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అందరూ అభినందిస్తారు. వారిని మాత్రం రెగ్యులేట్ చేయడం లేదు.

కౌన్సిల్ ప్రొసీడింగ్స్‌కు సంబంధించి మీడియా ద్వారా లైవ్ రావడం లేదు. అసెంబ్లీలో లైవ్ వుంది. కౌన్సిల్‌లో కూడా లైవ్ వుండే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. శాసనమండలిలో ఏమి మాట్లాడారనేది ప్రజలకు తెలియవలసిన అవసం వుంది. అందువల్ల శాసనమండలిలో కూడా లైవ్ మొదలుపెట్టవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను. మేము ఎంత మాట్లాడినా పేపర్లలో రెండు మాటలు వ్రాస్తారు తప్ప యథాతథంగా రావడానిక అవకాశం లేదు. మీరు డైనమిక్ అధ్యక్షులు అయినందున మీ ఆధ్యక్షతలో లైవ్ సిస్టం రావాలని భావిస్తున్నాను. ఇంకా చెప్పవలసిన విషయాలు చాలా వున్నాయి. సమయం చాలా తక్కువ యిస్తున్నారు.

చైర్మన్: మాట్లాడవలసిన వారు యింకా చాలామంది వున్నారు.

మ.1.00

శ్రీ బి. రాధాకృష్ణయ్య : అధ్యక్షా, జీవితంలో మొట్టమొదటిసారిగా శాసన మండలి సభ్యుడిగా ఇక్కడ కూర్చుని, మీ ఆధ్వర్యంలో ఈ శాసనమండలిలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు మా నాయకులు గౌ. రాజశేఖర రెడ్డి గారికి, కాంగ్రెసు పార్టీకి, మంత్రి మండలికి నా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

1958లో శాసన మండలి ప్రారంభమైందనుకుంటాను. ఆనాడు నాకు 2 సంవత్సరాలు. తదుపరి కాలక్రమేణా నేను చదువుకునే రోజులలో శాసనసభలో, శాసన మండలిలో జరిగే చర్చలు, తీసుకున్న నిర్ణయాలను చూస్తున్నపుడు ఇంత మహత్తరమైన అదృష్టం మనకు ఎప్పుడైనా కలుగుతుందా అని ఉవ్విళ్లూరుతూ వుండేవాళ్లము. అటువంటి అవకాశం కల్పించిన ఘనత పెద్దల వల్ల కలిగినందుకు కృతజ్ఞతలు. అయితే, గవర్నరు గారి ప్రసంగం విన్నాక, వారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడమంటే ఆ ప్రసంగాన్ని విమర్శించే వాళ్ల చేతనే తయారు చేయించినా, వాళ్లే ఇక్కడ మాట్లాడుతూ ఈ విధంగా మాట్లాడతారనే ధోరణి కనిపిస్తోంది. గవర్నరు గారి ప్రసంగంలో అన్ని విషయాలూ, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలూ అన్నీ కూలంకషంగా అన్ని వివరించడం జరిగింది. నిజానికి గవర్నరు ప్రసంగానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. గవర్నరు గారి ప్రసంగంలో ధన్యవాదాలతో బాటు అనేక విషయాలు చర్చించడానికి అవకాశాలు కల్పించారు. ప్రతిరోజూ లొల్లి జరుగుతూనే ఉంది. దయచేసి, ఈ సమావేశాలు చాలా గొప్పగా ఉంటాయని, అత్యున్నత భావాలతో వచ్చిన మా బోటి జూనియర్సు కు, ఇదా పరిస్థితి అని, ఇటువంటి పరిస్థితిని చూస్తే బాధకలిగే విధంగా ఉంటోందని కొంతమంది సభ్యులకు తెలియజేస్తున్నాను. ప్రతిరోజూ ఏదో ఒకటి. వారు మీడియాలోను, టీవీలోనూ కనిపించాలని అన్నారు. కనిపిస్తే ఇంకా ఎక్కువ లొల్లి చేస్తారని భయపడుతున్నాను. ఇక్కడ తప్పనిసరిగా అర్థవంతమైన చర్చలు జరగాలి. కొంతమందికి పబ్లిసిటీ కావాలి. మీడియాలోకి పోవాలి. మీడియాలోను, పత్రికలలోనూ బొమ్మ, పేరు కనపడాలని ఆతృతగా ఉంటుంది.

అది నిజానికి మనకు అక్కర లేదు. మనం చేసే నిర్ణయాలే ప్రజలలోకి వెళ్లినపుడు వారు అభినందిస్తే చాలు అని అభిప్రాయపడుతున్నాను.

అధ్యక్షా, చాలా సమస్యలు ఉన్నాయి. అన్ని సమస్యలూ గవర్నరు గారి ప్రసంగంలో వివరంగా చర్చించారు కాబట్టి ప్రత్యేకంగా చెప్పేది లేదు. ఈ రోజు కూడా ఉపాధ్యాయుల ధర్నాలు, అరెస్టులు, స్పాట్ వాల్యుయేషన్. ఉపాధ్యాయ వృత్తి చాలా గౌరవించదగిన వృత్తి. ఈ దేశంలో ప్రపంచంలో ఉపాధ్యాయ వృత్తి అంటే, మొట్టమొదట తల్లి పెట్టిన అన్నం తిని, 6 సంవత్సరాలు అవుతూనే మొదట అక్షరాభ్యాసం చేసి, గురుభ్యోనమహః అని నమస్కరించవలసిన ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి. ఈ రోజు శాసనమండలి వచ్చింది. ఈ శాసనమండలిలో ఉపాధ్యాయుల సమస్యలను చర్చించడానికి, 8 మంది ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం కల్పించింది ఈ ప్రభుత్వం. మంచి అవకాశం కల్పించడం జరిగింది. అటువంటి అవకాశం పెట్టుకుని ధర్నాలు, అరెస్టులు చేసే పరిస్థితి రావడం దురదృష్టకరం.

శ్రీ బి. మోహనరెడ్డి : ఉపాధ్యాయుల గురించి అలా చులకనగా మాట్లాడే అవకాశం గౌరవ సభ్యులకు లేదు. మీరంటే గౌరవం ఉంది. అలా చులకనగా మాట్లాడటం మంచిది కాదు.

శ్రీ బి. రాధాకృష్ణయ్య : వారి పద్ధతుల గురించి, వ్యవహార శైలి గురించి చెబుతున్నాను. మీరు మాట్లాడినపుడు నేను మాట్లాడలేదు. నేను ఒకటే మనవి చేస్తున్నాను. లక్షలాది మంది విద్యార్థుల మనోభావాలను గుర్తించండి. స్పాట్ వాల్యుయేషన్ జరుగుతోంది. తల్లిదండ్రులు, విద్యార్థుల ఆతృత చూస్తున్నారు. ముందుకు వెళ్లవలసిన ఉపాధ్యాయులే స్పాట్ వాల్యుయేషన్ జరగకుండా అడ్డుపడి, అరెస్టులు అయ్యే పరిస్థితి వస్తే అది కరెక్టు కాదు. అటువంటి ధర్నాలు వద్దు. హౌసులో అవకాశం కల్పించారు కాబట్టి, ఈ పద్ధతులు మార్చుకుందాం. ఒక మంచి చర్చ చేసి, ముందుకు వెడితే బాగుంటుందని, అందరూ అభినందిస్తారని నమస్కారం చేసి చెబుతున్నాను. గవర్నరు గారి ప్రసంగానికి మరోమారు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగం గురించి మాట్లాడే ముందు చాలా మంది పెద్దలు అభిమానంతో వివిధ సందర్భాలలో నా వ్యక్తిగత సమస్యల పైన అభిమానంతో చెప్పారు. దయచేసి, సభ్యులకు తెలియజేసి, నేను మరచిపోయి, దానిని అధిగమించి ఈ స్థాయికి వచ్చాను. మంచి ఉద్దేశ్యంతో ఇకపై ప్రస్తావించవద్దని, ఇప్పటికే మాట్లాడింది రికార్డుల్లోంచి తొలగించమని కోరుతున్నాను.

మొదటి సమస్య పత్రికలలో చదివాము. కౌన్సిల్ సభ వల్ల ఒక పద్ధతి ప్రకారం పబ్లిక్ గార్డెన్‌కు వచ్చే వారికి, మార్నింగ్ వాకర్స్‌కు అంతరాయంగా ఉన్నదని, వారిని అనుమతించడం లేదని. దయచేసి ఆ పరిస్థితి రాకుండా చూడండి. పబ్లిక్ గార్డెన్ చారిత్రక ప్రదేశం. పబ్లిక్ కార్యక్రమం కోసం నిర్దేశించబడిన ప్రాంతం.

ఇక గవర్నరు ప్రసంగంలో చూస్తే, మా వంటి వారికి ఆవేదన కలుగుతుంది. ఇక్కడకు వచ్చింది రాజకీయ ప్రసంగాలు వినడానికి కాదు. కేవలం ప్రజల సమస్యలను సమర్థవంతంగా ప్రస్తావించాలని. కాని ఇక్కడకు వచ్చేక చూస్తే, అసెంబ్లీలో జరిగే చర్చల లాగానే జరిగితే, అసెంబ్లీ ఉండగా కౌన్సిల్ ఎందుకు అనే భావన బలపడుతుంది. సమస్యల పైన కూలంకషంగా చర్చిద్దాము. ప్రభుత్వంలోకి రాక ముందు ప్రభుత్వ ఉద్యోగాలలో

ఖాళీలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. కాని అది జరగడం లేదు. కేంద్రంలో యుపిఎస్‌సి ద్వారా టైమ్ టేబుల్ ప్రకారం పరీక్షలు జరుగుతాయి. మన రాష్ట్రంలో ఉన్న పబ్లిక్ సర్వీసు కమిషన్‌లో పరీక్షలు ఎప్పుడు జరుగుతాయో ఎవరికీ తెలియదు. ఈ పరిస్థితి మార్చి పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలు ప్రతి సంవత్సరం టైమ్ టేబుల్ ప్రకారం నిర్వహించవచ్చును. ప్రభుత్వానికి నయాపైసా ఖర్చు కాదు. అనేక పనులు చేయవచ్చును. ఉన్న ఉద్యోగాలను టైంటేబుల్ ప్రకారం భర్తీ చేస్తే అవకాశం ఉంటుంది.

అలాగే అభివృద్ధి గురించి గవర్నరు గారి ప్రసంగంలో చాలా చెప్పారు. అభివృద్ధి గురించి చెప్పడం తప్పులేదు కాని, సమాజంలోని అసమానతలను ముందు గుర్తించాలి.
మ.1.10

ఈ రోజు హైదరాబాదుకు ఒక వైపున శంషాబాదు వుంది, ఇంకొక వైపున నార్కట్‌పల్లి వుంది. శంషాబాదులో అంతర్జాతీయ విమానాశ్రయాన్ని కట్టుకుంటున్నాము, నార్కట్‌పల్లిలో ఆర్.టి.సి. డిపోను మూసివేస్తున్నాము. నాకు ఇప్పటికీ అర్థం కావడం లేదు. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మీద పెడుతున్న శ్రద్ధ ఇమ్లీబన్ బస్ స్టాండ్ మీద ఎందుకు పెట్టరు ? ఇమ్లీబన్ బస్ స్టాండ్ వద్ద నున్న బ్రిడ్జ్ మీద నిలబడితే, అక్కడ వచ్చే దుర్గంధం చాలా భయంకరంగా వుంటుంది, పిచ్చెక్కుతుంది. మన రాష్ట్రానికి జార్జ్ బుష్ కాని, బిల్ గేట్స్ కాని, బిల్ క్లింటన్ కాని వచ్చినపుడు వారిని అక్కడకు తీసుకునిపోయి నిలబెడితే వారు జన్మలో ఆంధ్రప్రదేశ్‌కు రారు. లక్షలాది మంది ఉపయోగించుకునే బస్టాండ్ ఎట్లా వుండాలనేది మనం ఎందుకు ఆలోచించలేకపోతున్నాము ?

అంతర్జాతీయ విమానాశ్రయం ఇదే వాతావరణంలో వుంటే మీరు అంగీకరిస్తారా ? ఈ మహా నగరానికి మనం ఫేస్ లిఫ్ట్ చేయలేమా ? కనీసం ఈ అంశం గురించి మనం సరియైన దిశగా పరిశీలన చేయలేమా ? అంతర్జాతీయ విమానాశ్రయం వుండే సిటీలోనే వున్న ఒక బస్టాండ్ అటువంటి దుర్గంధ పూరిత వాతావరణంలో వుండాలా ? అదే విధంగా రంగారెడ్డి జిల్లా వుంది. 60 ఇంజనీరింగ్ కాలేజీలు వున్నాయి. ఫాబ్ సిటీ వుంది. కాని ఒక్క ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కూడా లేదు. తాండూరులో ఒక పేద విద్యార్థి డిగ్రీ చదువుకోవాలంటే, 150 కి.మీ. దూరం రావాలి. సైబరాబాదు ప్రక్కనే వున్న రంగారెడ్డి జిల్లాకు ఇంత దుర్గతి ఎందుకు రావాలి ? 60 ఇంజనీరింగ్ కాలేజీలు వున్నపుడు ఒక్క ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ఎందుకు వుండదు ? డబ్బులు లేవా ? విశ్వవిద్యాలయాలు పెడుతున్నారు, ఐ.ఐ.టి.లు పెడుతున్నారు, 21వ శతాబ్దపు గురుకులాలు, ఐ.ఐ.ఎం.లు పెడుతున్నారు. నేను ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాను. దయచేసి రంగారెడ్డి జిల్లాకు అర్జంటుగా ప్రభుత్వ డిగ్రీ కాలేజ్‌ను శాంక్షన్ చేయమని కోరుతున్నాను.

ఇరిగేషన్ గురించి చెప్పారు, చాలా సంతోషం. కాని పోలవరం గురించి పరుగులు తీస్తున్నారు, పులిచింతల కోసం పులకరించిపోతున్నారు, పోతిరెడ్డిపాడు మీద చాలా వేగంగా ప్రయత్నాలు చేస్తున్నారు. కాని మహబూబ్‌నగర్ జిల్లాలో జూరాల ప్రాజక్ట్ మొదలు పెట్టి 30 ఏళ్లు దాటిపోయింది. 18 టిఎంసిల నీరు ఇస్తామని మొదలు పెడితే, 7, 6 టిఎంసిల కంటే ఎక్కువగా ఇవ్వడం లేదు. ఆర్ డి ఎస్ పథకం క్రింద జూరాలకు 15.8 టిఎంసిల నీరు ఇస్తామని అన్నారు కాని 8 టిఎంసిల కంటే ఇవ్వడం లేదు. జూరాల దాదాపు 18 టిఎంసిలు నష్టపోతోంది. సగటున ఒక టిఎంసి 10000 ఎకరాలకు సరిపోతే, 18 టిఎంసిలకు సుమారు 1.80 లక్షల ఎకరాల సాగుకు సరిపడా నీటిని మహబూబ్‌నగర్ జిల్లా నష్టపోతోంది.

కృష్ణమ్మ తల్లి మహబూబ్‌నగర్‌లో 240 కి.మీ మేర పరవళ్లు తొక్కుతుంది. మరి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 10, 12 లక్షల మంది ఎందుకు వలసలు పోతున్నారు ? ఆ విషయాన్ని మనం శాసన మండలిలో చర్చిద్దాము. వారు పాలమూరు లేబర్‌గా ముంబయ్ దాకా ఎందుకు పోవాలి ? వారి కరువును మనం తీర్చలేమా ? అటువంటి విషయాలను మనం సమగ్రంగా ఇక్కడ చర్చించినపుడు శాసన మండలిపై ప్రజలలో గౌరవం పెరుగుతుంది.

పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు మిగులు జలాలను తరలిస్తామని అంటే మాకు అభ్యంతరం లేదు. ఆ మిగులు జలాలను మా మహబూబ్‌నగర్ జిల్లాకు ఎందుకు ఇవ్వరని అడుగుతున్నాను. ఇంతకు ముందు దిలీప్‌గారు చెప్పారు, పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు మిగులు జలాలను తరలిస్తున్నారని. అసలు మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క నీటిపారుదల విధానమేమిటి ? కల్వకుర్తికి కావలసిన నీటిని కేటాయించవచ్చు కదా. ఎక్కడైతే వెనుకబాటుతనం వుందో, ఎక్కడైతే దాహం వుందో, దానిని తీర్చమని అడుగుతున్నాము.

అట్లాగే పరిశ్రమల గురించి, సాఫ్ట్‌వేర్ గురించి మాట్లాడుతున్నారు. చాలా సంతోషం. మనం ఒకరినొకరు ప్రశ్నించుకోవడం, ఇంకొకరు విమర్శించుకోవడంతోనే కాలక్షేపం చేస్తే, ప్రజలు మనల్ని క్షమించరు. సాఫ్ట్‌వేర్ రంగంలో ' నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ ' అంచనాల ప్రకారం కూడా మనం మొదటి స్థానంలో లేము. భారతదేశం ఎగుమతి చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఎగుమతులలో 33 శాతం కర్నాటక చేస్తే, 9 శాతం మాత్రమే ఆంధ్రప్రదేశ్ చేసింది. ఒక రోజు ఇవన్నీ కూలంకషంగా చర్చిద్దాము. ఏ విధానాలు ప్రభుత్వం అనుసరిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాఫ్ట్‌వేర్‌లో మొదటి స్థానంలో వుంటుంది ? మధ్య తరగతి ప్రజల బిడ్డల జీవితాలను మార్చివేసిన ఈ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేసుకునేలా చేద్దాము. ప్రభుత్వం ప్రశంసించుకుంటుంది, ప్రతిపక్షం విమర్శిస్తుంది. అందువల్ల సాఫ్ట్‌వేర్ రంగం మొదటి స్థానానికి వస్తుందా ? మహబూబ్‌నగర్ జిల్లాలో, రంగారెడ్డి జిల్లాలో వున్న పట్టణాలలో డిజిటల్ లైబ్రరీలను పెట్టండి. ఈ రోజు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ డవలప్ అవుతున్న క్రమంలో డిజిటల్ డివైడ్‌ను అధిగమించడానికి డిజిటల్ లైబ్రరీలను పెట్టండి.

హైదరాబాదులో రియల్ ఎస్టేట్ రంగం విపరీతంగా పెరుగుతోంది. మధ్య తరగతికి చెందిన ఒక సగటు వ్యక్తి ఒక ప్లాటు కొనుక్కుంటే, ఆ ప్లాటును ఒక ప్రభుత్వ శాఖ అయిన రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ రిజిస్టర్ చేస్తుంది. వారు రిజిస్ట్రేషన్ చేసిన తరువాత కూడా మనకు గ్యారంటీ లేదు. దానిని ఎవరైనా ఆక్రమించుకోవచ్చు. లేక 2, 3 రిజిస్ట్రేషన్లు చేయవచ్చు. ఇదంతా చూస్తే మనకు ఆశ్చర్యం వేస్తుంది. మనం పెట్టుబడుల గురించి మాట్లాడతాము. ఒక విదేశీ పెట్టుబడిదారుడు రావాలంటే ప్రభుత్వమే భూమిని చదును చేసి, అన్ని సదుపాయాలనూ కల్పించి ఆ వ్యక్తికి అప్పజెబుతూ వుంటుంది. కాని అదే పనిని నా ఖర్చుతో నేను చేసి, ఆ ప్లాటును నా సేవింగ్స్ నుంచి కొనుక్కుంటే నాకు సేఫ్టీ వుంటుందా ? ఈ భూమిని మీరు కొనుక్కోవచ్చునని ప్రభుత్వం హామీ ఇస్తుందా ? దీని మీద మనం సమగ్రంగా చర్చిద్దాము. అవసరమైతే ఒక చట్టాన్ని తీసుకువద్దాము. అప్పుడు ఒక సగటు మనిషి గుండెల మీద చేతులు వేసుకుని ల్యాండ్ కొనుక్కోవచ్చు.

ఆ ల్యాండ్ ఎక్కడకీ పోకుండా వుంటుందని మనం చెప్పవచ్చు. రియల్ ఎస్టేట్ మాఫియాకు అడ్డాగా మారిపోతోంది. రియల్ ఎస్టేట్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మధ్యతరగతి ప్రజలు ఈ రోజు హైదరాబాదు నగరంలో ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేదు. రేపటితో మన సమావేశాలు ముగుస్తాయి. మనకు వేసవి ప్రారంభమైంది, మంచి నీటి ఎద్దడి రాబోతోంది. గవర్నరు గారి ప్రసంగంలో మంచినీటి సమస్య గురించి చెప్పి, ఎట్లా పరిష్కారం చేస్తామో ఒక ప్రణాళికను గురించి వివరించి వుంటే ఆశ్చర్యపోయే వాడిని. ఆంధ్రప్రదేశ్‌లో మంచి నీరు లేని గ్రామాలున్నాయి కాని, బ్రాందీ, విస్కీ లేని గ్రామాలు లేవు. లిక్కర్‌తో పంటలు పండిస్తే, రెండు పంటలు కాదు, సంవత్సరానికి 3 పంటలు వేసుకోవచ్చు.

హైదరాబాదులో వర్షాలు వస్తే, సరియైన డ్రైనేజ్ సదుపాయాలు లేవు. వర్షాలు రాకముందు ఒక బాధ. ఆఖరికి చిన్న చిన్న పనులను కూడా చేయలేకపోతున్నాము. చాలా మంది పెద్దలు వున్నారు. ఒక స్కూల్ టెక్స్ట్ బుక్‌ను మనం సకాలంలో ఇవ్వలేకపోతున్నాము. అకడమిక్ ఇయర్ ప్రారంభమై, 5, 6 నెలలు గడచిపోయిన తరువాత టెక్స్ట్ బుక్‌లు వస్తాయి. అవి సకాలంలో వస్తాయని ప్రభుత్వం హామీ ఇస్తుందా అని అడుగుతున్నాను. జూన్‌లో స్కూల్స్ తెరవకముందే అందరు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేస్తామా ? అది కూడా క్వాలిటీది కాదు. చిన్న పిల్లలకే కాదు, మనకు కూడా అటువంటి పుస్తకాలను చదువుకోబుద్ధి కాదు. మనం అమెరికాను అనుసరిస్తాము. కాని అమెరికాలో ఇటువంటి టెక్స్ట్ బుక్‌లు వుండవు. టెక్స్ట్ బుక్‌లు కూడా ఇవ్వలేకపోవతే మనం ఎందుకు ? అటువంటి పరిస్థితులలో మనం శాసన మండలి సభ్యులుగా ప్రభుత్వంలో వుండవలసిన అర్హత మనకు వుందా అని అడుగుతున్నాను. ఇటువంటి చిన్న చిన్న ఇష్యూలను మనం పరిష్కరించుకోలేకపోతే మనం ఎక్కడికి పోతాము ?

2021 నాటికి హైదరాబాదులో 1.36 కోట్ల మంది జనాభా వుంటారని అంచనా. సంతోషమే. గ్రేటర్ హైదరాబాదు చేస్తున్నారు, ప్రభుత్వం బాగా అభివృద్ధి చేస్తోంది. మనం ఈ 1.36 కోట్ల మంది ప్రజలకు కావలసిన రోడ్లు, మంచినీరు, ప్రభుత్వ రవాణా వంటి కనీస సదుపాయాలను ఇవ్వగలమా అని ఎప్పుడైనా మనం చర్చించామా ? ఈ రోజు ప్రత్యేక రాష్ట్రమని, సమైక్య రాష్ట్రమని వాదాలు జరుగుతున్నాయి. కాని ప్రాంతీయ అసమానతల పైనా, తెలంగాణా వెనుకబాటు తనం మీదా ఎప్పుడైనా చర్చలు జరిగాయా ? యాద్‌గిరి అని మాట్లాడతారు, అదేమిటంటే తెలంగాణా భాష అంటారు. నేను ఆదిలాబాదులో పుట్టాను, హైదరాబాదులో వుంటున్నాను. కాని నా భాష అట్లా లేదే. నేను సభ ద్వారా అపీల్ చేస్తున్నాను. సినిమా పరిశ్రమ పెద్దల మీద వత్తిడి తెస్తారో, లేక చట్టంలో మార్పులు తీసుకువస్తారో తెలియదు.

తెలంగాణా భాష అంటే విలన్ల భాషగా చెబుతున్నారు. ఇది చాలా అన్యాయం. మా భాష అది కాదు. ఎవరినైనా, ఏ ప్రాంతాన్ని అయినా కించపరిస్తే, అది వేర్పాటు వాదానికి దారి తీస్తుంది. దానికి ఎవరు బాధ్యులని అడుగుతున్నాను. ఇటువంటి అనేక విషయాలు ప్రస్తావనకు వచ్చినపుడు వాటి గురించి చర్చించాలి.

కాన్సెప్ట్ స్కూల్స్‌ను పెడుతున్నామని ప్రభుత్వం చెబుతోంది. మరి ప్రభుత్వ పాఠశాలలను కాన్సెప్ట్ స్కూల్స్‌గా ఎందుకు మార్చరని అడుగుతున్నాను. ప్రకృతిలో అంతరించిపోయే పక్షుల జాతులు వుంటాయి. అటువంటి జాతులలో మన ప్రభుత్వ పాఠశాలలు చేరిపోతున్నాయి. ఈ ప్రభుత్వమని కాదు, గత ప్రభుత్వమైనా, ఈ ప్రభుత్వమైనా, ప్రభుత్వ విధానాలు ఇట్లాగే కొనసాగితే, అశోకుడు చెట్లను నాటెనని చరిత్రలో

మనం చదువుకున్నట్లుగానే భవిష్యత్తులో మన తరువాత తరాల వారు గతంలో ప్రభుత్వ పాఠశాలలు వుండేవని చెప్పుకుంటారు, చదువుకుంటారు. పురావస్తు శాఖ త్రవ్వకాలలో ప్రభుత్వ పాఠశాలలు బయట పడతాయి.

చికున్‌గున్యా వస్తే రాష్ట్రమంతా వణికిపోయింది. మంత్రుల కుటుంబాలకు కూడా చికున్‌గున్యా అని పేపర్లలో చదివాను. దాని గురించి ఎక్కడైనా ఆలోచిస్తున్నామా ? మళ్లీ చికున్‌గున్యాయో, మటన్ గున్యాయో వచ్చాక ఆలోచిస్తాము. ఇటువంటి అంటు వ్యాధులు రాకుండా నివారణా చర్యలు ఏమి తీసుకోవాలో మనం ఎప్పుడైనా ఆలోచించామా ? ఒక గిరిజనుడు చింతపండు సేకరిస్తే, కిలోకు రు.2.50 ఇస్తున్నాము. 3 కిలోల చింతపండు సేకరిస్తే, అది ఒక కిలోకు సరిపోతుంది. ప్రాసెసింగ్‌కు రు.2.50 వస్తే, మొత్తం ఒక గిరిజనుడుకి కిలో చింతపండుకు రు.10/-లు వస్తే, వినియోగదారులు రు.70 పెట్టి కొనుక్కుంటున్నారు. ఆ ధరల పెరుగుదల మీద మనం ఏమి చెయ్యాలి ? మధ్య దళారులను తొలగిస్తే, మనకు ధర తగ్గుతుంది. దానిని ఎట్లా చేయాలి ?

పాల ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. వేసవి వచ్చేసరికి కనీసం లీటరుకు రు.3, రు.5 చొప్పున పెరుగుతుంది. పెరగకపోతే పాలల్లో నీరు పెరుగుతుంది. ఈ రకమైన పరిస్థితి వస్తే, ఎందుకు మనం ధరలు తగ్గించడనికి ఆలోచించము ?

అందువల్ల నేను కోరేదేమిటంటే, అసెంబ్లీలో చర్చించిన అంశాలనే మనం మళ్లీ కౌన్సిల్‌లో చర్చించకుండా, ప్రజా సమస్యలను గురించి చర్చిద్దాము. దయచేసి మా ఈ కోరికను గౌరవిస్తారని, ప్రభుత్వం సమాధానం చెబుతుందని ఆశిస్తున్నాను.

SRI B. KAMALAKAR RAO : Mr. Chairman, I would like to wish you happy tenure at the outset.

Sir, now I stand here to thank the H.E. Governor for his address to both the Houses.

Sir, I am here to compliment the Government for some of the issues in which they are doing well. Sir, this Government under the leadership of Dr. YS Rajasekhara Reddy Garu, for taking up Irrigation Projects on a large scale. Sir, when these projects were taken up no one thought that they would really come into implementation. So many questions were raised, with regard to availability of funds, obtaining clearances etc. But this Government took bold measures and necessary initiatives to make them a reality. Sir, as the saying goes that " where there is a will, there is a way". So, the will is already being there, necessary funds have been found and the works have been progressing fast.

Sir, similar is the case with Weaker Section Housing which has been taken up under Indiramma Pathakam Programme. It is really fantastic. Sir, I had the opportunity to see many weaker sections colonies all over the country, but our system of housing programme is very very good when compared with other programmes. For example, in Visakhapatnam, on both sides of the main road, the houses were constructed so well. So is the case in my own district Karimnagar. Sir, they are coming up on main roads on prime locations. Sir, this is the way to help the weaker sections. Earlier we used to construct houses at far away places which used to get poor response. I, therefore, whole

heartedly compliment the Government for the progress it is making under Indiramma Pathakam.

Sir, if I have to compliment this Government on any singular issue, that is with regard to fiscal discipline. It was real cake for this Government. This Government imbibed discipline from the day one. It has been effectively being implemented. Sir, when this Government took the reins of administration, the financial position of the State was in doldrums and now the situation has been greatly revived. From the day one, this Government put everything in tact and so far we have not heard a single occasion wherein a cheque given by the State Government had been bounced. As a person having financial background, I think this is the major achievement of this Government. So, this Government deserves complements on this front.

Sir, it is said elsewhere that " Best is the enemy of the Better." This Government is doing better. But it has to put in everything to win over the enemy for achieving the best. To achieve the best, wherever Lift Irrigation Projects are there, the Government has to look into the cost effectiveness of these projects. We have to take into account the cost of power tariff and the cost at which are we able to make available water to the farmers. Sir, my suggestion is, there should necessarily be a balance approach in this case.

Sir, now I will come to the subject of rural development. Sir, nowadays, many people are migrating to urban areas in search of livelihood. Sir, if we want to cope with the problem, we have to decentralize the development. Infrastructure has to be created in rural areas. We can not checkmate this migration, unless we develop the rural areas. Vocational Training Centers in each village have to be established, so as to make the villagers to get their livelihood in their own villages.

Finally, through you Sir, I would like to invite the attention of the Government to the condition of revenue records in our State. Sir, many of the revenue records in the State are in dilapidated condition and in some cases they are not even available. This is the reason why, many disputes with regard to title are taking place. Sir, in Nizamabad the Government has taken a pilot project with regard to preparation of revenue records. Through you, I would like to request the Government to take similar such measures, on war footing in the remaining parts of the State, so that within two years the entire State will have title-clear revenue records. The poorest of the poor will not have any difficulty with regard titles of their lands. Through you, I would like to request the Government to take up necessary steps in this regard, at the earliest.

Sir, with these words, I would like to conclude my speech, thanking you once again for giving me this opportunity.
మ.1.20

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ :(శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం ) అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం చాలా స్పష్టంగా, ప్రపంచ బ్యాంకు నీడలో రూపొందిందనేది నాకు అని పిస్తున్న విషయం. 2006 డిసెంబరు 11న ప్రపంచ బ్యాంకు ఒక డాక్యుమెంట్‌ని తయారు చేసి ఇచ్చింది. ఆ ప్రోగ్రాం డాక్యుమెంట్, గతంలో ఏ ప్రపంచ బ్యాంకు అని ఎత్తి చూపి, ఆ విధానాల ను వివర్శించి, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో అదే విధానాలని అంతకంటే విశ్వాసంగా అమలు జరిపి, గతంలో మూడవ విడత ఋణం తీసుకొన్నారు. ఇప్పుడు

నాల్గవా విడత ఋణంకి సంబంధించి అమలు జరపాల్సిన షరతులను ఈ గవర్నర్ గారి ప్రసంగంలో చాలా స్పష్టంగా పొందుపరచడం జరిగింది. జల యజ్ఞం పేరుతో జరుగుతున్న మొత్తం కార్యక్రమం వెనుక .. మొత్తం నీటిని, సాగు నీటిని వ్యాపార వస్తువుగా మార్చడానికి, వాటర్ రెగ్యులేటరీ అథరిటీని ఏర్పాటు చేయడానికి, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ని ముక్కలుచేయడం వంటి ప్రతిపాదనలు అన్నీ ఉన్నాయి. వాటిని ప్రస్తావించకుండా, ఏ దాడి జరుగుతోందో దాన్ని ప్రస్తావించకుండా , దాని ముందు పూసిన పంచదార పూతను మాత్రమే గవర్నర్ ప్రసంగంలో చూపించడమనేది ప్రమాదకరమైన పరిణామం. రాష్ట్రంలో రైతులు ఈ జల యజ్ఞం నుండి ఎటువంటి ఫలితాలు పొందలేని పరిస్థితి ఉంది. ప్రపంచబ్యాంకు షరతులపై ముఖ్యమైన చర్చ జరపాల్సిన అవసరం ఉందని నేను తెలియజేస్తున్నాను.

ఐ.టి రంగం గురించి ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. ఐ.టి. రంగంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని అనేక సార్లు చెప్పారు. కానీ నాగేశ్వర్ గారు చెప్పినట్లు మనం ఐ.టి. రంగంలో అగ్రస్థానంలో లేము. విశాఖపట్టణం ప్రాంతంలో 30వేల ఉద్యోగాలు ఐటి రంగంలో వస్తాయని ముఖ్యమంత్రి గారు అన్నారు. దీని వల్ల నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుందని కూడా విశాఖపట్టణం పర్యటనలో ఆయన అన్నారు. ఐ.టి. రంగంలో ఉన్న యజమానులను కలిసి అడిగితే, 30 వేల ఉద్యోగాలు వస్తున్న మాట వాస్తవమే కానీ, ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ మరియు కమ్యునికేషన్ స్కిల్స్ ఉన్న వారు ఈ ప్రాంతంలో కేవలం మూడు వేల మంది కంటే ఎక్కువగా లేరని అన్నారు. తాము వేరే సంస్థ నుండి వారిని తీసుకోవాల్సి వస్తే, వారికి జీతాలు ఎక్కువగా చెల్లించాల్సి వచ్చే పరిస్థితి వస్తుందని వారు అన్నారు. ఆ ప్రాంతంలో అండర్ ఎంప్లాయిడ్, అన్ ఎంప్లాయిడ్ గ్రాడ్యుయేట్స్ 60,70వేల మంది ఉన్నారు. వీరికి ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ కమ్యునికేషన్ స్కిల్స్‌లో ఓరియెంటేషన్ ఇవ్వాలి. ప్రభుత్వ పరంగా హెచ్.ఆర్.డి. ని ప్రమోట్ చేస్తున్నామని అన్నారు. కొని ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. స్టీల్ ప్లాంటు విశాఖపట్టంలో పెట్టినప్పుడు, అక్కడ చాలా ఐ.టి.ఐ. ల ను మంజూరు చేశారు. 12 వేల మందికి అక్కడ ఉపాది పొందారు. ఇంగ్లీష్, కమ్యునికేషన్ స్కిల్స్ ని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో, ఇతర డిగ్రీ కాలేజీలను ఆథరైజ్ చేసి, ఈ గ్రామీణ ప్రాంతాల్లో సెమీ అర్బన్ ప్రాంతాల్లోని గ్రాడ్యుయేట్స్‌కి అవకాశం కల్పిస్తే, వారు ఆ కమ్యునికేషన్ స్కిల్స్ పెంపొందించగల్గుతారు. ఆ సంస్థలో ఉద్యోగాలు పొందగల్గుతారు. ఉద్యోగాలు ప్రభుత్వం కల్పించలేకపోయినా, ఉద్యోగాలుపొందే సామర్థ్యాన్ని ఈ నిరుద్యోగులకు కల్పిస్తే బాగుంటుంది. అది విస్మరిస్తే ఈ ఐ.టి. రంగం మన రాష్ట్రంలో ఉన్న, ఉద్యోగాలు పొందే వారు ఎక్కడెక్కడ నుండి వస్తారు మనకు తెలియని పరిస్థితిఉంది.

ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశ పెట్టారు. మంచిదే. ఇప్పుడు ఉన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో మందుల లేక లేక తగినంత సిబ్బంది లేని పరిస్థితి ఉంది. డాక్టర్స్‌ని మేము కలిసి అడిగితే 3500 మంది పి.హెచ్.సి.ల్లో కాంట్రాక్ట్ బేసిస్‌పై పనిచేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంట్రాక్టు డాక్టర్లుగా 3500 మంది అప్లికేషన్స్ పెడితే, ఆ పద్ధతే మంచిది కాదు కానీ, కాంట్రాక్ట్ డాక్టర్స్‌గా వారు అప్లికేషన్స్ పెట్టుకొంటే అందులో కేవలం 568 మందిని మాత్రమే తీసుకొన్నారు. నిదులకు కొరత లేదని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడతామని అనేక మార్లు చెపుతుంటారు. కానీ ఉద్యోగాలు చేయడానికి సిద్ధంగా ఉన్న వారిని ఎందుకు తీసుకోవడం లేదని అడుగుతున్నాను. పి.హెచ్.సి. ఆసుపత్రుల్లో మనిషికి రెండు రూపాయల చొప్పును మందుల నిమిత్తం మంజూరు చేస్తే, పేదవారికి ఏ వైద్యం అందుతుంది అధ్యక్షా. ఇన్స్యూరెన్స్ స్కీమ్ ఉంటే ఉండవచ్చు. కానీ, తక్షణం అవసరమైనటువంటి వైద్య సౌకర్యాలు కల్పించే బాద్యత ప్రభుత్వం తప్పించుకోలేదు. కమ్యునిటీ హెల్త్ సెంటర్స్‌ని స్ట్రెంథెన్ చేయాలి. కానీ దానికి పూర్తి వ్యతిరేక దిశలో 874 జి.ఓ. ఇచ్చి ఈ ఆసుపత్రులన్నింటిని

సంయుక్త యాజమాన్యం పేరుతో ప్రైవేటు వారికి ఇచ్చే పరిస్థితుల్లో ప్రభుత్వం నడుస్తున్నది. గవర్నర్ గారి ప్రసంగంలో విద్య వైద్య రంగంపై దృష్టి పెట్టబోతున్నామని అన్నారు. ఆ దృష్టి అంటే ఇదేనా అని అడుగుతున్నాను. ఆరోగ్య శ్రీ పథకం, నేను ఇన్స్యూరెన్స్ డబ్బు చెల్లిస్తాననో, నువ్వు వెళ్లి కార్పోరేటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకో అన్నదే సారాంశమైతే, దానిని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. ఇది అదనపు సౌకర్యంగా ఉండాలే తప్ప వేరొక విధంగా ఉండరాదు. ప్రభుత్వం ప్రాథమిక వైద్యం అందించే విధంగా ఉండాలి. దానికి అవసరమైన నిధులను కేటాయించాలని కోరుతున్నాను.

మేము అందరికి విద్య కల్పిస్తామని చెప్పి కాన్సెప్ట్ స్కూల్స్ పెట్టారు. ప్రైవేటు యాజమాన్యంతో కలిపి చేస్తున్నామని అన్నారు. దీనిగురించి ఈ ప్రసంగంలో మెన్షన్ చేయలేదు. ఆ స్కూల్స్ ఫీజు వసూలు చేయడానికి మనం అనుమతి ఇస్తున్నాము. ఇప్పుడున్న పాలసీ ప్రకటనలో ఆ విధంగా ఉంది. ఫీజులు వసూలు చేయకుండా, ప్రైవేటు సంస్థలు ముందుకు వస్తే దీన్ని తప్పనిసరిగా స్వాగతిద్దాం. అటువంటి సాంఘీక సేవా దృష్టి నుండి వారు రావడం లేదు. ఈ పబ్లిక్ స్కూల్‌కి మీరు కేటాయించబోయే 25 ఎకరాల ప్రైమ్ ల్యాండ్ కోసం ప్రైవేటు స్కూల్స్ రాబోతున్నాయి. విద్యని వ్యాపారం చేయడానికి ప్రభుత్వం సొంత డబ్బు పెట్టి ఖర్చు చేసి, ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటీకరించే కార్యక్రమంగా ఇది ఉంది. ప్రపంచబ్యాంకు సంస్కరణల మేలు అంటే ఇదే. అర్బన్ ప్రాంతాల్లో ఉన్న రిఫామ్స్ కూడా ఆస్థి పన్నును పెంచే పరిస్థితి ఉంది. మన రాష్ట్రంలో అపార్ట్‌మెంట్ కల్చర్ ఉంది. కానీ ఆ అపార్ట్‌మెంట్‌లో ఉన్న వారి హక్కులకు సంబంధించిన చట్టం లేదు. మహారాష్ట్ర మొదలైన పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి చట్టాలను పరిశీలించి చట్టాలను రూపొందించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను. ఈ రకమైన అంశాలపై ఏర్పాటు కాకుండా కేవలం అభివృద్ధి సాధించామని అంటే అది సరైంది కాదు. విశాఖపట్టణంలో చాలా గొప్పగా పేద వారికి ఇళ్లు నిర్మాణం జరుగుతోందని గౌరవ సభ్యులు చెప్పారు.

మ.1.30

కాని ఒక ఇల్లు ప్రభుత్వం ఇచ్చిన నిధులతో కట్టుకోవడం సాధ్యం అవుతుందని గౌరవ సభ్యులు ఎవరైనా రుజువు చేస్తే మేము చాలా సంతోషిస్తాము. పెరిగిన ధరలలో ముప్పై రెండు వేల రూపాయలతో ఇల్లు కట్టుకోవడం ఎలా సాధ్యమో రుజువు చెయ్యాలి. చాలా ఎక్కువ డబ్బులు వారు అదనంగా అప్పు చేసుకొని తెచ్చుకుంటే తప్ప ఇల్లు పూర్తి కాని పరిస్థితిలో ఉంది. గ్రామీణ ప్రాంతాలలో శ్రీకాకుళం, విజయనగరం వంటి జిల్లాలలో ఇచ్చి న డబ్బులతో ఒక ఇల్లు కట్టుకొని రెండవ వాడు కూడా ఆ ఇంట్లోనే సహజీవనం చేస్తున్న దుస్థితి ఉంది. పేదవారి గృహనిర్మాణానికి సంబంధించిన నిధులను కనీసం లక్ష రూపాయలు చెయ్యాలని ప్రభుత్వం వెంటనే పరిశీలిస్తే ఈ గృహ నిర్మాణ పథకానికి ఒక అందం, ప్రభుత్వానికి ఒక గౌరవం ఉంటుంది. మధ్యతరగతికి సంబంధించి విశాఖపట్నంలో ఏ.పి. హౌసింగ్ బోర్డ్ వారు తక్కువ ధరకు ఇల్లు కట్టించడం కోసం ఇదివరకూ భూములు సేకరించారు. కాని, అక్కడ రెండు ప్రాంతాలలో నాలుగైదు సంవత్సరాల క్రితం జాయింట్ వెంచర్ పేరుతో మధురవాడ ప్రాంతంలో యాభై ఎకరాలు, కృష్ణరాయపురం ప్రాంతంలో యాభై ఎకరాలు, రియల్ ఎస్టేట్ వారికి అప్పజెప్పారు. వారు ధరలు పెరిగే దాకా అట్టిపెట్టుకొని అక్కడ ఇంకా ఇల్లు కట్టడం లేదు. ఇంకా బాగా ధరలు పెరిగిన తరువాత చేద్దామని అనుకుంటున్నారు. ఈ ప్రభుత్వం ఏ.పి. హౌసింగ్ బోర్డ్ కంట్రోల్‌లోకి ఆ భూములను వెనక్కి తీసుకొని మధ్యతరగతి వారికి ఇళ్లను నిర్మించాలి. మధ్యతరగతి వారికి తక్కువ ధరకు ఇవ్వాలని ప్రభుత్వం ప్రకటించింది. అది చాలా మంచి ఆలోచన. ఆ ఆలోచన వాస్తవంలో రూపుదాల్చాలంటే అటువంటి భూములను ప్రభుత్వం మొత్తంగా స్వాధీనం చేసుకొని, ప్రైవేట్ రియల్ ఎస్టేట్

వారి నుండి వెనక్కి తీసుకొని ఎల్.ఐ.జి, ఎం.ఐ.జి పద్ధతులలో ఇళ్లు కడితే మధ్యతరగతి వారికి ఇరవై శాతమే కాదు ఇంకా చాలా తక్కువకు ఇళ్లను అందించవచ్చు. విశాఖపట్నం పరిసర ప్రాంతాలలో మధ్యతరగతి వారికి గూడు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంటుంది. ఇటువంటి చర్యలను పరిశీలించాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

చివరి అంశం ఏమంటే, ఈరోజు గ్రామసేవకులు ఆందోళన చేస్తుంటే వారి మీద లాఠీ ఛార్జ్ చేశారు. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు ఎన్నికల మ్యానిఫెస్టోలో గ్రామసేవకులను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తామని చాలా స్పష్టంగా వాగ్దానం చేసారు. మేము అడుగుతున్నది, మా కోర్కెలు నెరవేర్చమని కాదు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల ప్రణాళికలో ఏ విషయాన్ని ప్రకటించిందో ఆ విషయాన్ని అమలు చెయ్యండని అడుగుతున్నాము. మీరిచ్చిన మాట నిలబెట్టుకోండని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. లేకపోతే, ప్రజల విశ్వాసం కోల్పేయే పరిస్థితి ఏర్పడుతుంది.

అలాగే, ఉపాధ్యాయులకు సంబంధించి ఈరోజు ఉపాధ్యాయులు పిల్లలకు సంవత్సరమంతా పాఠాలు చెప్పి పేపర్లు దిద్దే సమయానికి పెన్నులు వెనక్కి ముడుచుకొని ఆందోళనకు దిగారంటే వారికి చదువు మీద శ్రద్ధ తగ్గడం లేదా ఇంకేదో స్వార్థ ప్రయోజనం కాదు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం హామీ ఇచ్చి వెనక్కు తగ్గడం ఎంతవరకూ న్యాయం. విద్యాశాఖ మంత్రి గారు హామి ఇచ్చి మేము దీనిని ఫలానా డిపార్ట్‌మెంట్‌కు రిఫర్ చేస్తామని అన్న తరువాత ఆ డిపార్ట్‌మెంట్‌కు రిఫర్ చేసే బాధ్యత ప్రభుత్వానిది. అది చెయ్యలేదు. వాల్యుయేషన్ బాయ్‌కాట్ చెయ్యకముందు కూడా వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. కావాలంటే స్పాట్ వాల్యుయేషన్ నాలుగు రోజులు వాయిదా వేసి ఈ సమస్యను పరిష్కరించమని కోరారు. కాని, అలా చెయ్యకుండా వారితో కన్‌ఫ్రాంటేషన్ లైన్ తీసుకొని అరెస్టుల దాకా పోయారు. ఉపాధ్యాయులను అరెస్ట్ చేసి ప్రభుత్వం ఎటువంటి సందేశాన్ని సమాజానికి ఇవ్వదలచుకుందో చెప్పాలని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఇటువంటి నిర్బంధ కరమైన ఆలోచనలు విడనాడి సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే దిశలో ఆలోచిస్తే ఏదైనా పరిష్కారం దొరుకుతుందని తెలియజేస్తూ, గవర్నర్ గారి ప్రసంగం వాస్తవ పరిస్థితికి విరుద్ధంగా ఉందని తెలియజేయడానికి విచారిస్తూ మీ వద్ద సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకరరావు: అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరిచ్చిన టైం ప్రకారం సబ్జెక్ట్‌కే కన్‌ఫైన్ అయి మాట్లాడడానికి ప్రయత్నం చేస్తాను. గవర్నర్ ప్రసంగంలో 19వ పేజీ నుండి స్టార్ట్ చేసి మాట్లాడతాను. మొత్తం మీద పేజ్ నెం.19లో అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలనలను జోడిస్తూ ఈ రాష్ట్రంలో ఈ ప్రభుత్వం గవర్నర్ ఉపన్యాసంలో స్పృశించనటువంటి అంశం లేదు. ఇది కొత్తదని నేను అనుకోవడం లేదు. గత ప్రభుత్వాలు స్వాతంత్ర్యం వచ్చిన అరవై సంవత్సరాలు తరువాత అన్ని ప్రభుత్వాలు చెప్పిన వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, ఇండస్ట్రీస్, సాంఘిక సంక్షేమ, విద్య, ఆరోగ్యం, రైతులు, జలయజ్ఞం -69 లక్షల ఎకరాలు అలాగే 1973 నుండి భూసంస్కరణలు, 1977 తరువాత అసైన్డ్ ల్యాండ్స్ స్వాధీనం లేటెస్ట్‌గా అసైన్డ్ ల్యాండ్స్ అన్నీ ప్రభుత్వం తిరిగి పేదలకు ఇస్తామని అనడం వంటి ఒక నినాదం ఎన్నో ఉన్నాయి. కొత్తగా వచ్చిన ఇందిర ప్రభ, టు టైర్ సిటీస్ అదే విధంగా బయోటెక్నాలజి ఫర్మ్స్ మొదలగునవి వస్తున్నాయి. స్కాలర్‌షిప్స్, డెవలప్‌మెంట్ అఫ్ వీకర్ సెక్షన్స్ అదే విధంగా ఆరోగ్య శ్రీ అనే ఒక కొత్త పథకం, ఇవి కాక ఉచిత విద్య, 6 నుండి 14 సంవత్సరాల వయస్సు ఉన్నవారందరికీ నిర్బంధంగా ఉచిత విద్య,అదే విధంగా సోషల్ ఆడిట్ అనే కొత్త పదాన్ని తీసుకురావడం చాలా సంతోషంగా ఉంది. సమగ్ర గృహ నిర్మాణం, మురికి

వాడల అభివృద్ధి అదే విధంగా పట్టణాభివృద్ధి, పెరుగుతున్న ప్రైవేట్ సెక్టార్లు, అదే విధంగా ఆక్రమించుకున్నటువంటి భూములు. వీటన్నిటి సమగ్ర రూపం అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన.

మాలమహానాడు తరపున,ఈ రాష్ట్రంలో 80 లక్షల మంది మాలల తరపున, రెండు కోట్ల మంది దళితుల తరపున నాకు ఈ సభ నుండి మాట్లాడే అవకాశం వచ్చినందుకు నేను గర్వపడుతున్నాను. ప్రాంతాల మధ్య అసమానతలు వస్తున్నాయి. ప్రాంతాలు విడిపోవాలని అనుకుంటున్నాయి. కులాల మధ్య అసమానతలు ఉన్నాయని అంటున్నాను. జిల్లాల మధ్య, కుటుంబాల మధ్య అసమానతలు ఉన్నాయి. వీటన్నిటినీ కూలంకషంగా చర్చించినప్పుడు, అరవై సంవత్సరాల నుండి అభివృద్ధి గురించి మాట్లాడుతున్న ఈ ప్రభుత్వాలన్నీ కూడా పేదవాడు అభివృద్ధి చెందితే ఈ దేశం, ఈ రాష్ట్రం అభివృద్ధి అయినట్లుగా భావిస్తున్న ఈ ప్రభుత్వాలన్నీ కూడా భూపంపిణీని ప్రధానంగా తీసుకున్నప్పుడు మేము ఫిబ్రవరి, 10వ తేదీ నాడు స్వంత భూమి సాధనకై రాజశేఖర రెడ్డి గారు ఇస్తానన్న నలభై లక్షల ఎకరాలమిగులు భూములను పేదలకు పంచండి, పట్టెడు అన్నం పెట్టి బ్రతకడానికి ఒక అవకాశం ఇవ్వండని కోరినప్పుడు, జలయజ్ఞం ప్రాజెక్టుల క్రింద ప్రతి దళిత వాడకు, ప్రతి దళిత కుటుంబానికి కాస్త భూమి ఇవ్వండి అది పండించుకొని తింటామని మేము అడిగినప్పుడు, ఖచ్చితంగా ఇస్తామని చెప్పినప్పుడు, మాకు లక్ష అప్లికేషన్లు రావడం, వాటిని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి గారికి మేము సమర్పించడం జరిగింది. ఈ ప్రభుత్వం మూడు నెలల సమయం తీసుకున్నది. ఈ మధ్యలో పత్రికలలో మేము చదివాము. ఎక్కడో, ఎవరో, రాజశేఖర రెడ్డి గారు తప్ప ప్రభుత్వానికి భూమి అప్పగించిన వారు వార్తలలో ఎక్కడా కనపడడం లేదు. మూడు నెలల టైం కూడా అయిపోవస్తున్నది. ప్రజలకు ఇచ్చిన పెద్ద వాగ్ధానంగా ఇది మిగిలిపోతుంది.

ప్రైవేట్ సెక్టార్ విపరీతంగా పెరిగిపోతుంది. మనం కథలలో విన్నట్లుగా ఒక ఆంబోతు మాదిరిగా అది పెరిగిపోతుంది. ప్రభుత్వం చేతులు దులుపుకునే క్రమంలో ప్రైవేట్ సెక్టార్, పబ్లిక్ సెక్టార్ అనే కొత్త విధానాలు తీసుకొచ్చి, కాన్సెప్ట్ స్కూల్స్ అని డెవలప్ చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న దళితులందరికీ ఏ కాన్సెప్ట్ వైపు ఈ రాష్ట్రం అభివృద్ధి చెందదలచుకున్నదో అనే డౌట్ ఉన్నది. కాన్సెప్ట్ స్కూల్స్‌లో చదివిన వారు గ్రామీణ వాతావరణాన్ని మరచిపోయి, పెరుగుతున్న టి.వి సంస్కృతిలో పడిపోయేట్లుగా ఎటెటో కాన్సెప్ట్ వెళ్లిపోతున్నది. మీరు ప్రభుత్వంలో తీసుకొచ్చిన విధానాలన్నీ ప్రైవేట్ సెక్టార్‌తో ముడిపెట్టండి. ప్రైవేట్ సెక్టార్ విపరీతంగా పెరిగిపోతుంది. హైటెక్ సిటీ, కొత్తకొత్తగా వస్తున్నటువంటి విమానాలు, వీటిన్నిటినీ చూసినప్పుడు మా దళితులకు ఈ రాష్ట్రంలో అభివృద్ధి చెందడానికి ఏదైనా అవకాశం ఉందా అని అనిపిస్తుంది. ప్రైవేట్ సెక్టార్‌కు వేల కోట్ల రూపాయల ప్రయోజనాలు ఇస్తున్నప్పుడు ప్రైవేట్ సెక్టార్‌లో కూడా రిజర్వేషన్స్ పెట్టమని బయట గొంతెత్తి నినాదాలు చేస్తున్న దళిత సంఘాలు, అభ్యుదయ వాదులతోపాటు ఖచ్చితంగా అక్కడ రిజర్వేషన్స్ పెట్టమని మేము అడుగుతున్నాము.

మ.1.40

మహారాష్ట్ర మూలంగా వుంది. ఈరోజు ప్రైవేటు సెక్టారులో దళితులకు రిజర్వేషన్స్ కావాలి. ప్రైవేటు సెక్టారులో స్కూల్స్, నర్సింగ్ స్కూల్స్, ఎయిడెడ్ స్కూల్స్, హాస్పిటల్స్ వున్నాయి, లక్షలాది ఇంజనీరింగ్ కాలేజీలు వస్తున్నాయి. వీటిల్లో దళితులకు రిజర్వేషన్స్ ఇవ్వడం లేదు. కాబట్టి రాజశేఖర్‌రెడ్డిగారిని బతిమాలి అడుగుతున్నాం, మహారాష్ట్ర ను మూలంగా తీసకుని ప్రైవేటు సెక్టారులో దళితులకు రిజర్వేషన్స్ ఇవ్వండి, లేకపోతే ఉద్యమాలు జరుగుతాయి. ఆ ఉద్యమాలు జరిగే క్రమంలో , రెండు సంవత్సరాల తర్వాత మళ్లీ మీరు

మరొకసారి ప్రభుత్వంలోకి రావాలని అందరూ కోరుకుంటున్నారు. మీరు మళ్లీ ప్రభుత్వంలోకి రావాలంటే ఖచ్చితంగా ప్రైవేటు సెక్టారులో దళితులకు రిజర్వేషన్లు ఇచ్చి తీరాలి . దీనికి సంబంధించి మన్మోహన్ సింగ్ గారు కూడా ఒక కమిటీ వేశారు. ప్రైవేటు సెక్టారులో దళితులకు రిజర్వేషన్లు కల్పించాలనే ప్రయత్నం జరగవలసిన అవసరం వుంది. నిజమైన సుపరిపాలన, గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పినట్లుగా పరిపాలన ఉన్నట్లుగా కనబడడం లేదు . చిత్తశుద్ధితో ఈ ప్రభుత్వం పని చేయలవసిన అవసరం వుంది. దళితుల అభివృ ద్ధికోసం, వెనుకబడిన కులాల అభివృద్ధి కోసం, ఈ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలంటే ఈ రెండు సంవత్సరాలు చాలా ముఖ్యమని భావించి, అనేక దళిత సంఘాలు, బలహీన వర్గాలకు సంబంధించిన వారందరూ కూడా భాగస్వాములు కావడం కోసం , ఈ సభలో నిరసనలు తెలయజేయడం గాకుండా పెద్దలున్న ఈ సభలో ఈ విషయాల మీద కూలంకషంగా చర్చించి ఒక నిర్ణయం తీసుకునేలా ఒక గ్రూప్ డిస్‌కషన్ జరిగే వాతావరణం ఇక్కడ తీసుకరావాలి. రాబోయే కాలంలో దళితుల అభివృద్ధి కోసం సమగ్రమైన చర్యలు తీసుకోవాలి. దళితులను పట్టించుకోని ప్రభుత్వం రెండోసారి మనజాలదనే చరిత్ర వాస్తవాల ద్వారా మనకు తెలుస్తోంది. కాబట్టి ఈ రాష్ట్ర ప్రభుత్వం గానీ, ఈరాష్ట్రంలో వున్న నాయకులందరూ గానీ దళితుల అభివృద్ధి కోసం అనేకమైన పథకాలు చిత్తశుద్ధితో అమలు చేయాలి. నిన్న 44 మంది ఐఏఎస్ ఆఫీసర్స్‌ను బదిలీ చేస్తే, ఒక్క ఐఏఎస్ ఆఫీసర్ కూడా సరైన డిపార్టుమెంటుకు వచ్చిన దాఖలాలు లేవు. దళిత వర్గానికి చెందిన ఐపిఎస్ అధికారులకు సరైన ప్లేసెస్ లేకుండా పోతున్నాయి. ఎక్కడో మూలనపడిపోతున్నారు. చాలామంది లోలోపల కుమిలిపోతున్నారు. మాకు ప్రాధాన్యం తగ్గిపోయిందని బాధ పడుతున్నారు. కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఇంకొకసారి అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలుండాలంటే మీరు ప్రాధాన్యతలను పెంచండి. ఆ ప్రాధాన్యతలను పెంచడమే గాకుండా వర్గ వైషమ్యాలను వదలేసి, ప్రాంతాలను, రాజకీయ పార్టీలను వదలేసి ఇక్కడ మనం సక్రమమైన రీతిలో చర్చిద్దాం . ఆ దిశలో నిజమైన ఇందిరమ్మ రాజ్యాన్ని సాపిద్దాం . 30 సంవత్సరాల క్రితం ఎప్పుడో దళితులకు ఇందిరమ్మ రేకులతో, సిమెంటు గోడలతో ఇళ్లు కట్టిస్తే, ఇప్పుడు కూడా ఆమెను ఆరాధిస్తున్న పరిస్థితి వుంది. అలాగే ఇప్పుడు రాజశేఖర్‌రెడ్డిగారు కూడా దళితులకు ఇళ్లు ఇచ్చి, భూములు ఇచ్చి , ప్రైవేటు సెక్టారులో రిజర్వేషన్స్ ఇస్తే మీరు ఎంత కాలమైనా అధికారంలో వుండవచ్చు . నిజమైన డెవలప్‌మెంట్ అదేనని నేను భావిస్తున్నాను. రాబోయే కాలంలో అన్ని రాజకీయ పార్టీలు దళితుల అభివృద్ధి కోసం కృషి చేయవలసి వుంటుంది. దళితుల కోసం , ప్రజల కోసం పని చేస్తున్నామని చెప్పుకునే కమ్యూనిస్టు పార్టీ గానీ, తెలుగుదేశం పార్టీ గానీ, బిజెపి గానీ కాంగ్రెస్ పార్టీ గానీ నిద్ర లేచి నప్పటి నుంచీ దళితుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్నామని ఉపన్యాసాలు దంచే మీరు 60 సంవత్సరాల నుంచి ఈ విషయంలో ఎందుకు ఫెయిల్ అయ్యారని నేను ఈ సందర్భంగా ఈ సమావేశంలో ప్రశ్నించదలుచుకున్నాను. తప్పు అక్కడ జరిగిందా, ఇక్కడ జరిగిందా? గతంలో ఎప్పుడు కూడా దళితులకు ఒక ఎకరం భూమి పంచిన సందర్భాలు లేవు. తినడానికి తిండిలేక, ఉండడానికి ఇళ్లు లేక గ్రామీణ ప్రాంతాలలో దళితులు నిర్వీర్యమైపోతున్నారు. వారి మీద అత్యాచారాలు జరుగుతున్నాయి. వాటన్నింటినీ నిరోధించకుండా డెవలప్‌మెంటు ఏవిధంగా సాధ్యమవుతుంది? మేధావులు ఇక్కడ వున్నారు. మనం ఇక్కడ వావిలాల గోపాలకృష్ణయ్య, గాంధీ లాంటి వారితో పోల్చి చూస్తున్నాం . వారికి ఏమాత్రం తీసిపోకుండా మనం కూడా వారి ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలి. పేదలు, బడుగు వర్గాల కోసం, ఈ ప్రభుత్వాన్ని మరొకసారి తీసుకరావడం కోసం సరైన క్రమంలో పని చేయాలనే నినాదంతో, ఆశతో మేము వున్నాం . రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వం దళితుల కోసం , బడుగు వర్గాల కోసం, అణగారిన కులాల కోసం పని చేయాలని ఆకాంక్షిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః అధ్యక్షా, ఒక చిన్న సబ్‌మిషన్ . పూర్తి చేస్తామంటే ఇప్పుడు ఇబ్బందేమీ లేదు. మాట్లాడవలసిన వాళ్లు ఎక్కువ మందే వున్నారు. ఇప్పుడు ఆపేసి రేపు మార్నింగ్ ఒక గంట సేపు పెట్టుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం .

MR.CHAIRMAN: Tomorrow the Hon'ble Chief Minister will give reply.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః whole day reply అవసరం లేదండీ. We will take one hour. ఇక్కడ వున్న వారిలో సగం మంది షుగర్ పేషంట్స్, including you Sir.

MR.CHAIRMAN: Your point is well taken care of.

SRI K.BAPIRAJU: As the Council has been re-established just recently, I request the Hon'ble Chairman to kindly give an opportunity to all the Hon'ble Members to participate in the debate.
మేము కూడా హౌస్‌లో చర్చలో పాల్గొన్నామనే తృప్తి అందరిలో కలిగేలా రేపు ఉదయం 8.30 గంటలకు పెట్టండి. This is my suggestion only. Ultimately, it is for you to decide.

جناب حبیب عبد الرحمٰن۔ چیر مین صاحب ادارہ ادبیات اردو سن 1931ء میں قائم کیا گیا اور اُردو کے فروغ کے لئے اس ادارہ کی جانب سے جامعہ عثمانیہ سے Recognisation حاصل کرتے ہوئے اردو فاضل کا پہلا امتحان منعقد کیا جو انٹر میڈیٹ کے مماثل تھا۔ 1931ء سے سن 2006 تک ہر سال اردو عالم اور فاضل کے امتحانات منعقد ہوتے آرہے ہیں ۔ حکومت آندھرا پردیش کی جانب سے اُردو فاضل امتحان کو انٹر میڈیٹ کے مماثل قرار دیتے ہوئے اُس کو مسلمہ حیثیت دی گئی تھی لیکن کچھ عرصہ سے اس امتحان کی مسلمہ حیثیت ختم کردی گئی ہے جس کی وجہہ سے سالانہ 8 تا 10 ہزار مسلم طلباء ترک تعلیم کررہے ہیں۔ تلنگانہ میں خاص کر مسلمانوں کا حال بہت بُرا ہے۔ According to population تلنگانہ میں مسلمانوں کی آبادی کا تناسب بہت زیادہ ہے۔ ہم تلنگانہ میں رہنے والے ہیں چاہے وہ ایس۔ سی۔ ہوں' بی۔سی۔ ہوں' یا او۔سی ۔ ہوں ہر ذات کے لوگ اچھے رہیں اور مسلمان بھی اچھے رہیں۔ میری آپ سے گذارش ہیکہ 2006ء میں ایک جی۔او۔ جاری کیا گیا تھا جس کا نمبر 1267 مورخہ 5/مارچ 2006 ہے جس کے ذریعہ اردو فاضل کو انٹر میڈیٹ کے مماثل قرار دیا گیا تھا اُس کو بحال کرتے ہوئے اُردو فاضل کو انٹر میڈیٹ کے مماثل قرار دیا جائے۔ میری دوسری گذارش ہیکہ وقت بورڈ کو کمشنریٹ آف وقف بنایا جائے۔ وقف بورڈ کا دن بدن بُرا حال ہوتا جارہا ہے ۔مولانا آزاد یونیورسٹی کا بھی یہی حال ہے۔ 5 فیصد مسلمانوں کو ریزرویشن دینے کی بات کہی گئی لیکن اُس پر بھی عمل آوری نہیں ہوئی۔ اس کے ساتھ ساتھ اُردو اساتذہ کی جائیدادیں بھی مخلوعہ ہیں۔ 610 جی۔او۔ جاری ہوا لیکن اُس پر عمل آواری نہیں ہورہی ہے۔ اس پر فوری عمل کیا جائے۔ میری تیسری گذارش یہ ہیکہ Weaker Section کے تحت جو مکانات تقسیم کئے جارہے ہیں اُس میں بھی مسلمانوں کو مکانات ملنے چاہیئے۔ مسلمانوں کو بھی اُن کا حق دینا چاہیئے۔ عوام نے ہم کو منتخب کرکے یہاں پر بھیجا ہے ہمیں اُن کے مسائل کو حل کرنا چاہیئے۔ چیر مین صاحب میں آپ کا شکریہ ادا کرتا ہوں اور ہمارے تمام اراکین بھائیوں کا بھی شکریہ ادا کرتا ہوں۔

---

మ. 1.50

శ్రీ ఎన్. రఘు వీరారెడ్డి: మా అపీల్ ఏమిటంటే, దయచేసి మూడ్ అఫ్ ది హౌస్‌ని చూడండి.

MR.CHAIRMAN: Today we have adjourned the House for half an hour. To cover that only we are continuing. We have to consult the Chief Minister. Without consulting him how can we decide now to meet tomorrow at 8.30 am.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, రేపు ఉదయం పది గంటలకు సమన్ చెయ్యండి. రేపు అరగంటో, గంటో మాట్లాడవలసిన వాళ్లకివ్వండి.

శ్రీ వై. శివరాంరెడ్డి:( అనంతపురం) అధ్యక్షా, ముఖ్యంగా ఈ సభ ఏర్పాటై, మనందరం ఇక్కడ కలుసుకొని గవర్నర్ గారి ప్రసంగం పై మాట్లాడడానికి అవకాశం కల్పించిన పెద్దలు రాజశేఖర రెడ్డి గారికి, అధ్యక్షస్థానంలో ఉన్న మీకు మా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగం, వాస్తవంగా చెప్పాలంటే, రాష్ట్రప్రభుత్వ విధి విధానాలకు అద్దం పట్టే విధంగాను అలాగే దేశ కాలమాన పరిస్థితులు, దాంట్లో మన రాష్ట్రం యొక్క ఉనికి,ప్రాధాన్యత రంగాలకు సర్వతోముఖాభివృద్ధికి మరియు ప్రభుత్వ ప్రయత్నాలకు వీటన్నిటినీ గవర్నర్ గారి ప్రసంగంలో విశదీకరిస్తున్నారు. ముఖ్యంగా ఈరోజు we are in a period of great transition. మనం ప్రపంచీకరణ దిశగా, వేగంగా అడుగులేస్తున్నాము. అయితే ఇంతకంటే ముఖ్యమైనది వేరొకటి ఉంది. మన రాష్ట్ర ప్రగతికి గాని అలాగే ఆర్థిక ప్రగతికి గాని మన స్వావలంభనకు, ప్రజల సంక్షేమాన్ని విశ్మరించి సాధించకూడదనే విషయాన్ని మనం గమనించాలి. అంటే, సమతుల్యమైన అభివృద్ధిని మనం సాధించవలసి ఉంది. ఇకపోతే, బి.ఆర్.హెచ్.సి రీసెర్చ్ పేపర్ మన దేశ ఆర్థికాభివృద్ధిపై ఒక వ్యాఖ్య చేసింది. అది ఏమిటంటే, India's GDP will outstep Japan's GDP by 2032 అంటే మన గ్రాస్ డొమెస్టిక్ ప్రొడెక్ట్ అత్యంత అభివృద్ధి సాధించిన జపాన్ దేశపు జి.డి.పిని 2032 సంవత్సరం నాటికి మించిపోతుంది. మన రాష్ట్రం ఈ ఆర్థికాభివృద్ధి ఫలాన్ని పొందుతుంది అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. కాని, we need structural increase rather than a cyclical upturn. ఈ ఆర్థికాభి వృద్ధి ఫలాలు ముఖ్యంగా, అట్టడుగు మరియు బలహీన వర్గాల వారికి అందజెయ్యడం అనేది ఈ ప్రభుత్వం యొక్క బాధ్యత. ఈ అభిప్రాయాన్ని మన గవర్నర్ గారి ప్రసంగం ప్రస్ఫుటించింది. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, బలహీన వర్గాల సంక్షేమం, పారిశ్రామికాభివృద్ధి, విద్య మరియు ఆర్థిక రంగాలలో సాధించవలసిన ప్రగతి అన్నిటికీ మించి నీటి పారుదల రంగాలకు ఇవ్వవలసిన ప్రాధాన్యత వారి ప్రసంగంలో పేర్కొనడం జరిగింది. ఉదాహరణకు, ఆర్థిక నియంత్రణ విషయాన్ని తీసుకుందాము. గవర్నర్ గారి ప్రసంగంలోని మూడవ పేజీలో, రెవెన్యూ లోటు విషయాన్ని ప్రస్తావించడం జరిగింది. ఇది ఆర్థిక నియంత్రణ విషయంలో ప్రభుత్వం అనుసరించే పద్ధతికి ఉదాహరణగా నిలుస్తుంది. నేను ఈ సందర్భంగా ఈ వ్యాఖ్యలను ఉటంకిస్తున్నాను. రెవెన్యూ లోటును ఎంతగానో తగ్గించడంలో తాము గణనీయంగా విజయవంతం కావడం అనేది గత మూడు సంవత్సరాల నా ప్రభుత్వం సాధించిన విజయాలలో ఒకటి. తద్వారా 2005 ఎఫ్.ఆర్.బి.ఎం చట్టం క్రింద అంటే రెవెన్యూ లోటు తగ్గింపునకు నిర్ణయించిన తేదీ అయిన 2009 మార్చి 31వ తేదీ నాటికి రెవెన్యూ లోటును సున్నా శాతానికి తగ్గించడానికి కట్టుదిట్టమైన చర్యలను తీసుకున్నట్టి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ ఉందని ఈ రకంగా తెలియజేస్తున్నాను. మా ఉత్తమ ఆర్థిక యాజమాన్యం మూలంగా రాష్ట్రంలో రైతుల ఆదాయాలను మెరుగుపరచడమే కాకుండా దేశానికి ఆహార భద్రతను కల్పించడంలో అయితేనేమి దోహదపడేటట్లు కొనసాగుతున్న సాగునీటి ప్రాజక్టులకు కావలసిన నిధులను మేము సమీకరించగలిగాము.

అధ్యక్షా, ఇది ప్రభుత్వం సమర్థవంతమైన ఆర్థిక నియంత్రణకు మచ్చుతునక. ఎఫ్.ఆర్.బి.ఎం యాక్ట్ అంటే ఫిస్కల్ రెస్పాన్సిబిలిటీ అండ్ బడ్జెట్ మేనేజ్‌మెంట్ యాక్ట్, దీని ప్రకారం మార్చి 31, 2009 నాటికి రెవెన్యూ లోటును జీరో శాతానికి ప్రతి రాష్ట్రం తీసుకురావాలని నిర్ణయించడం జరిగింది. ఆ దిశలో ఈ ప్రభుత్వం తన వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించడం ప్రారంభించింది. ప్రతి సంవత్సరం 0.32 శాతం రెవెన్యూ లోటును అలాగే 0.25 శాతం ద్రవ్య లోటును తగ్గించడం ప్రారంభించింది. 2003-04 సంవత్సరం నాటికి గత ప్రభుత్వ హయాంలో ఈ రెవెన్యూ లోటు 2,961 కోట్లుగా ఉండేది. 2007-08 సంవత్సరం నాటికి తీసుకుంటే కేవలం 33.08 కోట్ల రూపాయలకు తగ్గించడం జరిగింది. అంటే, ఈ ప్రభుత్వం ఈ విధంగా ఆర్థిక నియంత్రణను కొనసాగించి, 31 మార్చి, 2009 నాటికి తన లక్ష్యమైన సున్నా శాతం ఆర్థిక లోటును సాధిస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు. రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలో ఈ ప్రభుత్వం, అపార రాజకీయానుభవం కలిగిన శ్రీ రోశయ్య గారి సహకారంతో సాధించిన ఘనవిజయంగా అభివర్ణిస్తున్నాను. అలాగే, మన రాష్ట్రంలో 35 భారీ ప్రాజెక్టులు, 17 మధ్యతరహా ప్రాజెక్టులను నిర్మించడం ద్వారా 69 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడమే కాకుండా, అదనపు ఆయకట్టును సాగులోకి తీసుకురావడమే కాకుండా అదనపు ఆయకట్టును సాగులోకి తీసుకురావడానికి మరియు 21 లక్షల ఎకరాలను స్థిరీకరించడంలో ఈ ప్రభుత్వం బృహత్తర కార్యక్రమం చేపట్టడం మనం హర్షించదగ్గ విషయం. అలాగే, మన ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాన్ని అన్ని పక్షాలు సమర్థించవలసిందిపోయి, ముఖ్యంగా ప్రతిపక్షం వారు ఈ డబ్బు ఎక్కడ ఉంది, దీనిని ఎలా సాధించాలి, ఎలా సాధిస్తారు, మీరెమి చెయ్యగలరని విమర్శించినా ధైర్యంగా ఎదుర్కొని ఈప్రాజెక్టులకు వేల కోట్ల రూపాయలు సుమారుగా పదమూడు వేల కోట్ల రూపాయలు ఇవ్వడం హర్షిందగిన విషయం. దీనితో రైతులు బాగుపడడమే కాకుండా, రైతాంగం మీద ఆధారపడిన అన్ని పరిశ్రమలు కూడా అన్ని రకాలుగా ముందుకుపోవడానికి, దాని పై ఆధారపడిన ప్రతి రంగానికి మేలు చేసే అవకాశం ఉంది. అలాగే, ఈరోజు ఉపాధి హామి పథకం చేపట్టడం జరిగింది. దీని వల్ల చాలా గ్రామాలలో వలసలు పోయే విధానాన్ని ఆపడం, ప్రతి పేదవాడికి సీజన్ కాకపోయినా వంద రూపాయలు రోజుకిచ్చే పరిస్థితిని ఈరోజు ప్రభుత్వం కల్పించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కాకపోతే, వాళ్లకి పేమెంట్ ఇవ్వడం చాలా లేట్ అవుతుంది. ఒక్కొక్క మండలంలో 5 కంప్యూటర్ ఆపరేటర్లను ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. అలాగే, ఆరోగ్య శ్రీ పథకం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఆరోగ్యశ్రీ పథకం మా మూడు జిల్లాలలో ఏర్పా టు చెయ్యడం జరిగింది. దానికి రాజశేఖరరెడ్డి గారికి, వారి ప్రభుత్వానికి నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ పథకం వల్ల చాలా మంది పేదలకు లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకూ పేదవారికి ఇచ్చే పరిస్థితిని ప్రభుత్వం కల్పించింది. సుమారు ఆరు డిసీజెస్‌కు ఇది ఇంప్లిమెంట్ చెయ్యడం చాలా హర్షించదగ్గ విషయం. దానిని కూడా ప్రతిపక్షం వారు, దీనిని కొంత మంది కార్పోరేట్ హాస్పటిల్స్‌కి డబ్బు వచ్చే విధంగా చేస్తున్నారని అనడం చాలా దురదృష్టకరం. భవిష్యత్తులో వారు కూడా ఆలోచన చేసి ప్రజలకు ఉపయోగపడే స్కీమ్స్‌ను చెయ్యాలని, ప్రభుత్వాన్ని ఇవి చేసినందుకు సమర్థించాలని కోరుతున్నాను. సాఫ్ట్‌వేర్‌లో కూడా సుమారుగా ప్రతి ఏటా యాభై శాతం కంటే ఎక్కువ పెరుగుదలను మన రాష్ట్రప్రభుత్వం చేపట్టి అన్ని రకాలుగా ముందుకు తీసుకెళ్తున్నందుకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇంకా చాలా మంది పెద్దలు షుగర్ పేషెంట్స్ అని బాధపడుతున్నారు. అందువల్ల ఇంతటితో నేను ముగిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు నా ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet again at 10.00 AM tomorrow the 10th April, 2007.

(Then the House adjourned at 2.00 pm to meet again at 10.00 AM tomorrow the 10th April, 2007)